SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 18 | సంచిక: 359 | ఎడిటర్ : విక్రం కుమార్ | గురువారం 18 సెప్టెంబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |



- పాక్ అణు బెదిరింపులకు లొంగేది లేదు
- ఆపరేషన్ సిందూర్‌తో మన సత్తా చాటాం
- మధ్యప్రదేశ్ పర్యటనలో ప్రధాని మోడీ

## పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

వివరాలు 2వ పేజీలో

## ఓటర్ల జాబితా ప్రక్షాళలను స్వాగతిస్తున్నాం

చొరబాటుదారులను కాపాడే యత్నంలో రాహుల్

మండిపడ్డ కేంద్రహోం మంత్రి అమిత్ షా

02



## చరిత్రలో ఆపరేషన్ పోలో ప్రధాన ఘట్టం

నిజాం మెడలు వంచిన సర్దార్ పటేల్

భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోంది

విమోచన దినోత్సవంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 17:** నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం పాలనలో ర జాకార్లు అనేక దారుణాలు చేశారు. వారి ఆగడాలు త ట్టుకోలేక ప్రజలు తిరగబడ్డారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సమర్థత వల్ల హైదరాబాద్ సంస్థానం భారత్‌లో కలిసింది. ఆపరేషన్ పోలో దేశ చరిత్రలో గొప్ప ఘట్టం. పటేల్ ముందు నిజాం తన ఓటమిని ఒప్పుకొన్నారు. ఎన్ని ఆ టంకాలు ఎదురైనా ధర్మ మార్గంలోనే నడుస్తాం. జాతీయ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. పటేల్ కలలుగన్న దేశాన్ని నిర్మించేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకుంటు-న్నారు.

మిగతా 4 లో



# ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనది

- దాని స్ఫూర్తి ఆధారంగానే తెలంగాణ పోరాటం
- సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది
- బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి తావులేకుండా పాలన
- విద్యారంగంలో సమూల మార్పులు తీసుకుని వస్తున్నాం
- డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు
- తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి
- అమరుల స్థూపం వద్ద ఘనంగా నివాళి

**హైదరాబాద్,సెప్టెంబర్17 :** ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనది. సాయుధ పోరాటస్ఫూర్తితో నిన్నటి నియంత పాలనను పక్కనపెట్టాం అని అన్నారు. పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావులేదు. స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్‌మోడల్‌గా ఉన్నాం. ఉన్నత చదువుల ద్వారా మన యువత సత్తా చాటాలి. భవిష్యత్తులో పాఠశాలల రూపురేఖలు మారబోతున్నాయి. విద్యతో పాటు- క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. త్వరలో రాష్ట్ర విద్యా విధానం తెస్తున్నాం అని అన్నారు. సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది. చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి సత్తాచాటారు. డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు ఏర్పాటు చేస్తాం. రైతుల కోసం తెచ్చే పథకాలు సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయని అన్నారు.

మిగతా 2 లో



# మాతో ఎవరూ పోటీ పడలేరు

## ఆంధ్రప్రదేశ్‌లో బాధ్యతాయుతమైన ప్రభుత్వం

- వచ్చే నెలలోనే విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు
- 2026 ఆగస్టు నాటికి భోగాపురం విమానాశ్రయం సిద్ధం
- పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అందుబాటులో
- సీఐఐ సదస్సులో స్పష్టం చేసిన చంద్రబాబు నాయుడు
- మోదీ దేశానికి పెద్ద ఆస్తి అని వ్యాఖ్యానించిన ముఖ్యమంత్రి
- డబుల్ ఇంజన్ సర్కార్‌తో రెండంకెల వృద్ధి సాధిస్తామని ధీమా

**విశాఖపట్నం :** ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చే వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని, రాష్ట్రంలో బాధ్యతాయుతమైన ప్రభుత్వం అధికారంలో ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కేవలం 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' మాత్రమే కాదని, 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'లో తమతో ఎవరూ పోటీ పడలేరని ఆయన పారిశ్రామికవేత్తలకు భరోసా ఇచ్చారు. విశాఖపట్నంలో బుధవారం జరిగిన సీఐఐ-గ్లోబల్ కేపబిలిటీ సెంటర్

మిగతా 5 లో



## తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ

తెలంగాణ రాజ్యసాధన పార్టీగా నామకరణం

02

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ కొత్త రాజకీయ పార్టీని పెట్టారు. తన పార్టీకి తెలంగాణ రాజ్యసాధన పార్టీగానామకరణం చేశారు.

## తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ

అదే పోరాట స్ఫూర్తితో కాంగ్రెస్ నియంతృత్వంపై పోరు

తెలంగాణ భవన్‌లో జాతీయ జెండా ఎగరేసిన కెటిఆర్

03



## నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- రాంగ్‌రూట్‌లో వచ్చి కారును ఢీకొన్న టిప్పర్
- ప్రమాదంలో ఏడుగురు అక్కడికక్కడే మృతి
- ఘటనపై సీఎం, మంత్రులు దిగ్భ్రాంతి

05






# తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ

## తెలంగాణ రాజ్యసాధన పార్టీగా నామకరణం

**హైదరాబాద్, సెప్టెంబర్ 17:** తెలంగాణలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ కొత్త రాజకీయ పార్టీని పెట్టారు. తన పార్టీకి తెలంగాణ రాజ్యసాధన పార్టీగానామకరణం చేశారు. ఈ మేరకు బంజారాహిల్స్‌లోని తాజ్ కృష్ణా హోటల్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో కొత్త రాజకీయ పార్టీ పేరు, జెండాను ఆవిష్కరించారు. తీన్మార్ మల్లన్న పార్టీ జెండాను రెండు రంగులతో ప్రత్యేకంగా రూపొందించారు. కాంగ్రెస్ తరఫున ఎమ్మెల్సీ అయిన తీన్మార్ మల్లన్న ఆ తర్వాత పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినట్లు- పెద్దఎత్తున ఆరోపణలు వచ్చాయి. బీసీ కులగణన సర్వేపై అనుచిత వ్యాఖ్యలు, పార్టీ విధానాలు ఉల్లంఘించడం వంటి చర్యలకు పాల్పడినట్లు- కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్ అయ్యింది. దీంతో టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ- ఈ ఏడాది ఫిబ్రవరి 5న ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. అయితే మల్లన్న నుంచి ఎలాంటి వివరణ రాకపోవడంతో మే 1న కాంగ్రెస్ పార్టీ నుంచి ఆయన్ని సస్పెండ్ చేశారు. ఈ మేరకు బీసీ భావజాలాన్ని ప్రజల్లోకి మల్లన్న బలంగా తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా తెలంగాణ రాజ్యాధికార పార్టీని ప్రకటించారు. అయితే ఈ పార్టీ తెలంగాణ రాజకీయాల్లో ఎలాంటి పాత్ర పోషిస్తుందో వేచి చూడాల్సిందే.

# గడ్చిరోలిలో ఎన్‌కౌంటర్

## ఇద్దరు మహిళా మావోయిస్టుల మృతి



**ముంబై, సెప్టెంబర్ 17:** మహారాష్ట్రలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గడ్చిరోలి దండకారణ్యంలో భద్రత బలగాలు, నక్సల్స్ మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఇందులో ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. ఎటపల్లి తాలూకాలో మోదస్కే గ్రామాన్ని ఆనుకుని ఉన్న అడవిలో మావోయిస్టుల గట్టా లాస్ సభ్యులు ఉన్నారనిపోలీసులకు సమాచారం అందింది.. అప్రమత్తమైన భద్రతబలగాలు, పోలీసులు కూంబింగ్ నిర్వహించాయి. గడ్చిరోలి పోలీసుల ప్రత్యేక యాంటీ-నక్సల్ కమాండో స్క్వాడ్ సీ60 ఐదు యూనిట్లతో పాటు-, అహేరి నుంచి సీఆర్పీఎఫ్ బృందం వెంటనే సెర్చ్ ఆపరేషన్ చేపట్టింది. ఈక్రమంలో మావోయిస్టులు వారిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈఘట నలో ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. వారి వద్ద నుంచి ఆటోమేటిక్ ఏకే 47 రైఫిల్ సహా పెద్ద ఎత్తున ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈప్రాం తంలో నక్సల్ వ్యతిరేక కూంబింగ్ కార్యకలా పాలు ఇంకా కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు.

# ఆర్టీసీలో డ్రైవర్ పోస్టుల భర్తీ నోటిఫికేషన్

**హైదరాబాద్, సెప్టెంబర్ 17:** ఆర్టీసీలో డ్రైవర్లు, శ్రామిక్ పోస్టుల భర్తీకి తెలంగాణ పోలీసు నియామక మండలి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆర్టీసీలో 1000 డ్రైవర్, 743 శ్రామిక్ పోస్టులు భర్తీ చేయనున్నట్టు- నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. అక్టోబరు 8 నుంచి 28 వరకు దరఖాస్తు గడువు తేదీగా నిర్ణయించారు. డ్రైవర్ పోస్టులకు 22 నుంచి 35ఏళ్లు, శ్రామిక్ పోస్టులకు 18నుంచి 30ఏళ్ల వయసు వారు అర్హులని తెలిపింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరి వారికి 5 ఏళ్లు, ఎక్స్ సర్వీస్ మెన్ అయితే 3ఏళ్లు వయో పరిమితి సడలింపు ఉంటు-ందని బోర్డు తెలిపింది. స్కిల్ -టె-స్ట్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఆధారంగా ఎంపిక చేయనున్నట్లు- పేర్కొంది.

# నగరంలో మరోమారు భారీ వర్షం

## పలు చోట్ల నీళ్లు నిలిచి ట్రాఫిక్‌కు కష్టం



**హైదరాబాద్, సెప్టెంబర్ 17:** హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట్, సనత్‌నగర్, కృష్ణానగర్, మియాపూర్, చందనాగర్, మాదాపూర్, రాయదుర్గం, కేపీహెచ్‌బీ తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులు జలమయమయ్యాయి. యూసుఫ్‌గూడా కృష్ణానగర్ బి బ్లాక్‌లో వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో వాహనదారులు, వృద్ధులు, చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మాదాపూర్‌లో భారీ వర్షంతో ట్రాఫిక్ జామ్ అయింది. అమీర్‌పేట, బంజారాహిల్స్ తదితర ప్రాంతాల్లో వాహనాలు నెమ్మదిగా కదిలాయి. ఉద్యోగులు ఆఫీసుల నుంచి ఇళ్లకు వెళ్లే సమయంలో ఒక్కసారిగా వర్షం దంచికొట్టడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నగరంలోని జూబ్లీహిల్స్, ఫిల్మ్‌నగర్, యూసుఫ్‌గూడ, అమీర్‌పేట్, పంజాగుట్ట, మాదాపూర్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వరద నీరు రోడ్లపైకి చేరడంతో వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. మరోవైపు గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అవడంతో వాహనాలు బారులుతీరాయి. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడడంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో మరో మూడు, నాలుగు రోజులపాటు- వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే పలు జిల్లాల్లో బుధ, గురువారాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. అదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్ , జగిత్యాల, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. అలాగే మిగిలిన జిల్లాల్లోనూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్ గిరి, రంగారెడ్డి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

# ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనది

మొదటి పేజీ తరువాయి





ఏ రాష్ట్రం చేయని విధంగా వారికి మేలు చేస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల సంక్షేమం విషయంలో రాజీ పడలేదు. సాగు మోటార్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహించి వేగంగా ఫలితాలు వెల్లడించాం. సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం. గత ప్రభుత్వం తెచ్చిన 'ధరణి' వల్ల రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తమైంది. మా ప్రభుత్వం వచ్చాక భూభారతి చట్టం తెచ్చి సమర్థంగా అమలు చేస్తున్నాం. పేదల ఆత్మగౌరవాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నాం. పేదలకు సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే. కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు. దీనిపై న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాం. 904 టీఎంసీల సాధనకుట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపిస్తాం. కృష్ణా జలాల హక్కుల కోసం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తాం. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేసి ఫ్లోరైడ్ సమస్య పరిష్కరిస్తాం. ఎవరెన్ని అడ్డంకులు కల్పించినా వెనకడుగు వేసేది లేదన్నారు. హైదరాబాద్ అంటేనే ఒక బ్రాండ్. ఈ నగరాన్ని గేట్‌వే ఆఫ్ వరల్డ్‌గా తీర్చిదిద్దుతాం. 2047 నాటికి మన రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలి. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకొస్తున్నాం. కాలుష్యం లేని నగరంగా మారు-స్తున్నాం. మూసీ నది పక్కన జీవించే పేదలకు మంచి జీవన ప్రమాణాలు కల్పిస్తాం. ఈ పరిధిలో ఉన్నవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. పర్యాటకులను ఆకర్షించేలా మూసీ నదిని మారుస్తాం. ఈ ఏడాది డిసెంబర్ 9 లోగా అనేక అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం అని అన్నారు. త్వరలోనే మెట్రో విస్తరణ పనులు ప్రారంభిస్తాం. తెలంగాణ అంటేనే పోరాటాలు, త్యాగాలకు వేదిక. యువత పాలిట శాపంగా మారిన డ్రగ్స్ సమస్యను అరికడతాం. మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలనకు ప్రజలు సహకరించాలి. వీటిని అరికట్టడంలో మన పోలీసులు సత్తా చాటారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేస్తున్నాం. డిసెంబర్ 9న రాష్ట్ర ప్రజలకు దీన్ని అందిస్తాం. దేశానికి గొప్ప నగరం నిర్మించాలనే ఉద్దేశంతో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ తెస్తున్నాం. దీంతో రాష్ట్ర ఆదాయం బాగా పెరుగుతుంది. రీజినల్ రింగ్ రోడ్డు కూడా అభివృద్ధి సూచిక కానుంది. 12 రేడియల్ రోడ్లు వేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిది 1948, సెప్టెంబర్ 17... ఈ పోరాటంలో ప్రజలు విజయం సాధించి, స్వేచ్ఛాపతాకను ఎగుర వేసిన రోజు.. ఈ గడ్డపై రాచరికానికి గోరీ కట్టి... ప్రజా పాలనకు హారతి పట్టిన రోజు సెప్టెంబర్ 17.. అందుకే ఇది ప్రజా పాలన దినోత్సవం.. రాష్ట్ర ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వేచ్ఛ మన జీవన విధానం.. ఆ స్వేచ్ఛా సాధనకు ప్రాణ త్యాగాలకు సైతం వెనుకాడని జాతి మనది.. అణచివేత, పెత్తందారీతనం, నియంతృత్వం, బానిసత్వం సంకెళ్లను బద్ధలు కొట్టి స్వేచ్ఛకు ఊపిరి పోయడానికి ఊపిరి వదిలిన వందలాది మంది అమరులకు ఈ సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను.. సెప్టెంబర్ 17, 1948 తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయి.. అదే విధంగా డిసెంబర్ 7, 2023 స్వరాష్ట్ర ప్రజాస్వామ్య ప్రస్థానంలో మరోమైలు రాయి.. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో మొదలైన స్వరాష్ట్ర ప్రస్థానం తిరిగి మళ్లీ నియంతృత్వ నిర్బంధంలోకి జారి పోయిన తీరు గడచిన పదేళ్లలో మనం చూశాం.. నాటి సాయుధ పోరాట స్ఫూర్తితో నిన్నటి నియంతృత్వ పాలనను ఓడించి, ప్రజా పాలనను తెచ్చుకున్నాం అని అన్నారు. 77 ఏళ్ల తెలంగాణ ప్రస్థానాన్ని, పోరాట చరిత్రను, ఇక్కడ ఉద్భవించిన ఉద్యమాల సరళిని సంపూర్ణంగా ఆకళింపు చేసుకుని, ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని మేం ఈ రోజు పరిపాలన చేస్తున్నాం.. అహంకారపు ఆలోచనలు, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావు లేదు.. కష్టమైనా, నష్టమైనా ప్రజలతో పంచుకుంటున్నాం. ప్రజల ఆకాంక్షలు, వారి ఆలోచననే ప్రమాణికంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం.. తీసుకున్న నిర్ణయాలలో మంచి చెడులను విశ్లేషించే అవకాశం ఇస్తున్నాం.. తప్పులుంటే దిద్దుకుంటు-న్నాం. మంచి చేయడమే బాధ్యతగా భావిస్తున్నాం అని సిఎం రేవంత్ వివరించారు. అలాగే అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ-పడాలన్న తపనతో పని చేస్తున్నాం.. ప్రతి పేదవాడి మొఖంలో ఆనందమే లక్ష్యంగా సంక్షేమ చరిత్రను తిరగ రాస్తున్నాం.. ఏడు దశాబ్ధాలుగా తెలంగాణ ఆశిస్తోన్న స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వమే మా ప్రభుత్వ ప్రథామిక ఎజెండా.. అభివృద్ధిలోనే కాదు... స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం విషయంలో కూడా తెలంగాణ దేశానికి రోల్ మోడల్ గా ఉంటు-ంది.. విద్యనే మన విజయానికి వజ్రాయుధం అని మేం నమ్ముతున్నాం.. గొప్ప విజన్ తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల ఆలోచన చేశాం.. భవిష్యత్ లో తెలంగాణ విద్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు ఈ స్కూళ్లు కేంద్రాలుగా మారబోతున్నాయి.. విద్యపై మేం చేస్తున్న వ్యయం ఖర్చు కాదు.. భవిష్యత్ తెలంగాణకు పెట్టుబడిగా మేం భావిస్తున్నామని అన్నారు. విద్యతో పాటు- క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇన్నోవేషన్ కు పెద్దపీట వేస్తున్నాం.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ-, తెలంగాణ రైజింగ్ 2047 రాష్ట్రాన్ని సగర్వంగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అంతకుముందు అమరుల స్థూపం వద్ద నివాళి అర్పించారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.



# విద్యావిధానంలో సమూల మార్పులు

## పేదరిక నిర్మూల జరిగేలా ఉండాలి

## దేశానికి రోల్‌మోడల్‌గా తీర్చి దిద్దండి


## అధికారులకు సిఎం రేవంత్ సూచన

**హైదరాబాద్, సెప్టెంబర్ 17:** విద్యావిధానంలో సమూల మార్పులు, ప్రక్షాలళనకు నిర్ణయం తీసుకున్నామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యా విధానంలో మార్పులతో పాటు పేదరిక నిర్మూలన జరగాలన్నారు. తెలంగాణ దేశానికి రోల్ మోడల్ కావాలని అన్నారు. తెలంగాణ నూతన విద్యా విధానంపై సిఎం సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గం అని అంతర్జాతీయ స్థాయికి మన విద్యా విధానం సరితూగట్లేదని తెలియజేశారు. ఏటా లక్షా 10 వేల మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు వస్తున్నారని, ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లతో 15 శాతం మందికే ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. విద్యాశాఖ కు రూ. 21 వేల కోట్లు- కేటాయిస్తే.. 98 శాతం జీతాలకే పోతోందని, విద్యా విధానంలో మార్పులు తీసుకురావడమే తన ధ్యేయం అని పేర్కొన్నారు. 73 లక్షల మంది యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నదే తన లక్ష్యం అని దేశ విద్యా విధానాన్ని మార్చేలా తెలంగాణ విద్యా విధానం ఉండాలని అధికారులకు సూచించారు. పాఠశాల విద్యలో లోపాలు న్నాయని, విద్యా అంశంలో రాజకీయ ఇబ్బందులు ఎదుర్కోవడానికి సిద్ధం అని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. సమీక్షలో కె. కేశవరావు, ఆకునూరి మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంలపై అభ్యర్థుల ఫోటోలు

## కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17:** ఈవీఎం మిషిన్ పై గుర్తులే కాకుండా అభ్యరథుల ఫోటోలు కూడా ఉండేలా చర్యలు చేపడతామని ఇసి తెలిపింది. ఓటర్లు కన్ఫ్యూజ్ అవుతూ కొన్ని సార్లు ఒకరికి వేయాల్సిన ఓటు- మరొక అభ్యర్థికి వేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇకనుంచి ఆ కన్ఫ్యూజన్ కు తావు లేకుండా మరింత క్లారిటీగా ఈవీఎం మిషన్లను తయారు చేస్తున్నట్లు- కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఓటర్ ఫ్రెండ్లీగా ఉండేలా ఈవీఎంలను తయారు చేస్తున్నట్లు- ఈసీ బుధవారం ప్రకటించింది. బ్యాలెట్ పేపర్ మరింత పెద్దదిగా ప్రింట్ చేయడంతో పాటు- అభ్యర్థుల కలర్ ఫోటోను కూడా ముద్రించనున్నట్లు- పేర్కొంది. ఈ మార్పులను బీహార్ ఎన్నికల నుంచి ప్రారంభిస్తున్నట్లు- చెప్పింది. ఎన్నికల నియమావళి, 1961 లోని రూల్ 49ఇ నింబంధనలను మారుస్తూ.. అభ్యర్థుల ఫోటోలను పెద్దసైజులో.. కలర్ లో ప్రింట్ చేయనున్నట్లు- ప్రకటించింది. ఇంతకు మందు లేయౌట్ బ్లాక్ అండ్ వైట్ లో ఉండేది. ఫోటోలు చిన్నవిగా అస్పష్టంగా ఉండేవి. ఇప్పుడు ఓటర్లకు ఎలంటి కన్ఫ్యూజన్ లేకుండా ఉండేందుకు ఈ సదుపాయం కల్పిస్తున్నట్లు- పేర్కొంది. అదే విధంగా సీరియల్ నెంబర్ కూడా చాలా స్పష్టంగా ఇవ్వనున్నట్లు- పేర్కొంది. గతంలో ఉన్న




నిబంధనల ప్రకారం.. ఈవీఎం బ్యాలెట్ పేపర్లపై కేవలం క్యాండిడేట్స్ డీటైల్స్ ఉంటే సరిపోయేవి. అంటే అభ్యర్థి పేరు, పార్టీ గుర్తు , సీరియల్ నెంబర్, చిన్న ఫోటో (బ్లాక్ అండ్ వైట్ లో) ఉండేది. మార్చిన నిబంధనల ప్రకారం.. బ్యాలట్ కు సంబంధించి డిజైన్, లేయౌట్ పూర్తిగా ఓటర్ ఫ్రెండ్లీగా తయారు చేస్తున్నట్లు- కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. పోలింగ్ బూత్ లలో ఎలాంటి కన్ఫ్యూజన్ లేకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. ఇప్పటికే గత ఆరు నెలల్లో ఎన్నికలకు సంబంధించి 28 మార్పులు తీసుకొచ్చినట్లు- చెప్పిన ఈసీ.. ఎన్నికల సరళిని సులభతరం చేసేందుకు నిబంధనలు మార్చుతున్నట్లు- పేర్కొంది. అభ్యర్థుల పేర్లతో పాటు- నోటా కూడా ఒకే ఫాంట్ లో.. లార్జ్ సైజ్ లో ప్రింట్ అవుతుందని తెలిపింది.

# పటేల్ చొరవతో హైదరాబాద్‌కు విముక్తి

## పాక్ అణుబెదరింపులకు లొంగేది లేదు

## మధ్యప్రదేశ్ పర్యటనలో ప్రధాని మోడీ

**భోపాల్, సెప్టెంబర్ 17 :** నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో అనేక దారుణాలు జరిగాయని ప్రధాని నరేంద్ర మోదీ గుర్తుచేశారు. బుధవారం మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ రోజు సెప్టెంబర్ 17. ఇది మరో చరిత్రాత్మకమైన రోజు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో ధైర్య సాహసాలు చూపించి హైదరాబాద్‌ను దేశంలో విలీనం చేశారు. దీంతో నిజాం అకృత్యాల నుంచి సంస్థానానికి విముక్తి లభించింది. దానికి గుర్తుగా హైదరాబాద్ విమోచన దినం నిర్వహిస్తున్నాం అని మోదీ అన్నారు. దేశ ఐక్యత కోసం మన సైనికులు అనేక త్యాగాలు చేశారని కొనియాడారు. అణు ముప్పులకు నవ భారతం భయపడదని మోదీ అన్నారు. ఇది నవభారతం. ఎవరికీ భయపడదు. శత్రువుల భూభాగంలోకి వెళ్లి వారిని మన బలగాలు మట్టుపెట్టాయి. అణుబెదిరింపులకు తలొగ్గదని స్పష్టం చేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ అణు బెదిరింపులపై మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ తో భారత్ గట్టి బదులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని పలువురు ప్రాణాలు కోల్పోయినట్లు కథనాలు వచ్చాయి. తాజాగా ఈ విషయాన్ని జైషే కమాండర్ మసూద్ ఇలియాస్ కశ్మీరీ అంగీకరించిన సంగతి తెలిసిందే. భారత్ ఆర్మీ తమ రహస్య స్థావరాల్లోకి ప్రవేశించి ఎలా దాడులు చేసిందనే విషయాలను వెల్లడించాడు. పాకిస్థాన్ బుద్ధిని వారు బయటపెట్టారంటూ దీనిని ఉద్దేశించి మోదీ వ్యాఖ్యలు చేశారు. పుట్టిన రోజున మధ్యప్రదేశ్‌లో పర్యటిస్తోన్న ప్రధాని మోదీ.. స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్, రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాలను ప్రారంభించారు. మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, మెరుగైన వైద్య సేవల ద్వారా కుటుంబాలను, దేశాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ఈ పథకాలను తీసుకొచ్చారు.

# ఓటర్ల జాబితా ప్రక్షాళలను స్వాగతిస్తున్నాం

## చొరబాటుదారులను కాపాడే యత్నంలో రాహుల్

## మండిపడ్డ కేంద్రహోంమంత్రి అమిత్ షా

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17:** ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం 'ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియకు భాజపా మద్దతిస్తోందని కేంద్ర మంత్రి అమిత్ షా వెల్లడించారు. చొరబాటుదారుల ఓట్లతో గెలవాలని కాంగ్రెస్ చూస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా దిల్లీలోని త్యాగరాజ్ స్టేడియంలో స్థానిక ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. చొరబాటుదారులను కాపాడేందుకే రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఇటీవల 'ఓటర్ అధికార్ యాత్ర' నిర్వహించింది. వారి ఓట్లతో ఎన్నికల్లో గెలవాలని చూస్తోంది. దేశ ఓటర్లను విశ్వసించడం లేదు. హస్తం పార్టీ అసలు స్వరూపాన్ని గుర్తించే సమయం ఆసన్నమైంది. ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం ప్రత్యేక సమగ్ర సవరణకు భాజపా మద్దతిస్తోందని అమిత్ షా పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని అమిత్ షా తెలిపారు. గత 11 ఏళ్లలో 60 కోట్లమంది పేదలకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించినట్లు- చెప్పారు. సర్జికల్ స్ట్రయిక్స్ వైమానిక దాడుల ద్వారా ప్రధాని మోదీ దేశ సరిహద్దుల్లో భద్రతను కాపాడుతున్నారని ప్రశంసించారు. 'ఆపరేషన్ సిందూర్'తో పాకిస్థాన్‌కు గట్టి గుణపాఠం చెప్పారన్నారు.

# తెలంగాణ త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ

- అదే పోరాట స్ఫూర్తితో కాంగ్రెస్ నియంతృత్వంపై పోరు
- తెలంగాణ భవన్‌లో జాతీయ జెండా ఎగరేసిన కేటీఆర్



**హైదరాబాద్, సెప్టెంబర్ 17:** తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం అన్నారు. మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కొందరు విమోచనం అని, మరికొంత మంది విలీనం అని, ఇంకొంత మంది విద్రోహమని రకరకాలుగా అనవచ్చు గాక, కానీ తెలంగాణ సాయుధ పోరాటంలో ఆనాడు లక్షలాది మంది పాల్గొని వేలాది మంది అసువులు భాసారు. ఆనాటి రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి మనకు స్వేచ్ఛా వాయువులు వచ్చాయంటే ఆనాటి అమరవీరుల త్యాగాలు మనందరికి ఆదర్శం. వారందరికి బీఆర్ఎస్ తరపున, కేసీఆర్, ప్రతి గులాబీ సైనికుడి తరపున వారి అమరత్వానికి శిరసు వంచి వినమ్రంగా నివాళులర్పిస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. సాయుధ పోరాటం నుంచి మొదలుపెడితే తొలి దశ తెలంగాణ ఉద్యమమైనా, ఆ తర్వాత కేసీఆర్ నాయకత్వంలో జరిగిన మలిదశ పోరాటమైనా, ఇవాల్టికి కూడా ఈ నియంతృత్వ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటమైనా.. వీటన్నింటికి బీజం పడ్డది తెలంగాణ సాయుధ పోరాటంతోనే. ఒక షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, ఆరుట్ల కమలమ్మ, ఆరుట్ల రామచంద్రారెడ్డి, రావి నారాయణరెడ్డి లాంటి ఎంతో మంది పెద్దలు ఆనాడు పోరాట స్ఫూర్తితో బండెనక బండికట్టి అని అద్భుతమైన కవితలు రాశారు. ఆ పెద్దల స్ఫూర్తితో, మరి భవిష్యత్‌లో కూడా ప్రజాస్వామిక ఉద్యమాలు నిర్మిస్తూ తెలంగాణలో తిరిగి సంక్షేమ రాజ్యం రావాలని, రైతు రాజ్యం రావాలని, తెలంగాణ ప్రజలు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకునే, నియంతృత్వ పోకడలు లేని ప్రజాస్వామ్య వాతావరణం రావాలని ఆశయంతో కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా మా విద్యార్థి తమ్ముళ్లు, చెల్లెళ్లు పోరాడుతున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్-1 పోస్టుల భర్తీలో విఫలమైంది. ఈ క్రమంలో దిక్కుతోచక రౌండ్ టేబుల్ సమావేశం పెట్టు-కుంటే నియంతృత్వ పోకడలతో విద్యార్థులతో అరెస్టు చేస్తున్న దుర్మార్గమైన వ్యవస్థ మన కళ్ల ముందున్నది. రైతులు ఇవాళ అల్లాడిపోతుంటే వారిని పట్టించుకోకుండా ఒలింపిక్స్ గురించి మాట్లాడుకుంటున్న ఒక నీతిమాలిన ప్రభుత్వం మన రాష్ట్రంలో ఉన్నది. ఇలాంటి నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం. కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఒకరు విమోచనం, ఒకరు విలీనం, ఒకరు విద్రోహం అనొచ్చు.. కానీ రాచరిక వ్యవస్థలో నుంచి ప్రజాస్వామిక వ్యవస్థలోకి సమైక్యమైన రోజు కాబట్టి జాతీయ సమైక్యతా దినోత్సవంగా పాటిస్తున్నాం. గతంలో ప్రభుత్వంలో కూడా ఈ విధంగానే పిలిచాం. ఆ రోజు జెండా ఎగురవేశాం.. ఇవాళ కూడా జెండా ఎగురవేశాం. ఆనాటి పోరాట యోధుల త్యాగాల సాక్షిగా తెలంగాణ బిడ్డలు మరోసారి పోరాటం చేయవలసిన అవసరం ఉన్నది అని కేటీఆర్ గుర్తు చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు కెఇఆర్ సురేశ్ రెడ్డి, మధుసూధనాయారి, గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్ తదితర పలువురు నేతలు పాల్గొన్నారు.

## సరైన సమయంలో కెసిఆర్ జనంలోకి వస్తారు

**హైదరాబాద్, సెప్టెంబర్ 17:** జనంలోకి ఎప్పుడు రావాలో కేసీఆర్‌కు తెలుసని, సరైన సమయంలో ప్రజల్లోకి వస్తారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజలు కూడా కెసిఆర్ రాకకోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం ఏడు సర్వేలు చేయించాం. ఆ సర్వేలన్నింటిల్లోనూ భారత రాష్ట్ర సమితి గెలుస్తుందని తేలింది. కాంగ్రెస్ చేపట్టిన మూడు సర్వేల్లోనూ మేమే గెలుస్తామని వచ్చింది. ట్రిపుల్ ఆర్ విషయంలో భారీ కుంభకోణం జరుగుతోంది. సీఎం బంధువుల కోసం దక్షిణ భాగం అలైన్‌మెంట్ మారుస్తున్నారు. ఈ కుంభకోణంపై త్వరలో అన్ని వివరాలు బయటపెడతా అని కేటీఆర్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. గ్రూప్ 1 అభ్యర్థులు సమావేశం కూడా పెట్టుకోలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని మండిపడ్డారు. నాపై కోపంతో సిరిసిల్ల నేతన్నల పొట్ట కొట్టారు. చేనేత పరిశ్రమను అతలకుతలం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల పరిస్థితి కుడితిలో పడిన ఎలుకల్లా ఉంది. పాలన అద్భుతంగా ఉందనుకుంటే వెంటనే ఉప ఎన్నికలు పెట్టండి. ఉప ఎన్నికలు పెడితే పాలన ఎలా ఉందో తేలిపోతుంది. గ్రూప్ 1 నియామక ప్రక్రియపై హైకోర్టు అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పాలి. ఉద్యోగాల కోసం మంత్రి డబ్బులడిగారని అభ్యర్థులే చెబుతున్నారు. సమాధానం చెప్పాల్సింది పోయి మాపై ఉసిగొల్పితే ఎలా? అన్నారు. మంత్రులకు తెలియకుండా కాళేశ్వరం కేసును సీఎం సీబీఐకి ఇచ్చారు. కాంగ్రెస్, భాజపా మధ్య ఎంత మంచి అవగాహన ఉందో తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వంలో బంధుప్రీతి లేదని అంటున్నారు.. సుజన్ రెడ్డి, అమిత్ రెడ్డికి వందల కోట్ల కాంట్రాక్టులు ఎలా వచ్చాయని అన్నారు. కోర్టు తుది తీర్పువచ్చేదాక అజారుద్దీన్ ఎమ్మెల్సీ కాలేరు. అజారుద్దీన్ క్రికెట్‌లో బాగా కట్‌లు కొట్టేవారు. ఇప్పుడు అజారుద్దీన్‌కే పెద్ద కట్ కొట్టారు. ప్రస్తుతం ఆయన త్రిశంకు స్వర్గంలో మిగిలిపోయారు.

# ఆరోగ్యశ్రీని నిలిపి వేయడం తగదు

- తొమ్మిదిన్నరేళ్లలో చేయని సమ్మె ఇప్పుడే ఎందుకు
- పేదలకు వైద్యం ఆపడం సరికాదు
- ప్రైవేట్ ఆస్పత్రులకు మంత్రులు దామోదర, పొన్నం సూచన





**హైదరాబాద్, సెప్టెంబర్ 17:** రాష్ట్రంలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలను యథాతథంగా కొనసాగించాలని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్‌ను తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కోరారు. గత తొమ్మిదిన్నరేళ్లలో చేయని సమ్మె ఇప్పుడు ఎందుకు చేయాల్సి వస్తోందని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో నెలకు రూ.50కోట్లు కూడా రిలీజ్ అవ్వలేదు. మేం రూ.100 కోట్లు ఇచ్చేందుకు అంగీకారం తెలిపాం. ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో లేకపోవడంతో మేం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుంటున్నాం. ప్రజలకు ఆరోగ్య సేవలో ఎలాంటి అంతరాయం కలగదని దామోదర రాజనర్సింహ తెలిపారు. ఆరోగ్య శ్రీ సేవలు పునరుద్ధరించాలని ప్రైవేటు- హాస్పిటల్ యాజమాన్యాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య శ్రీ నిలిపి వేయడం వల్ల పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ఆరోగ్య శ్రీ ఉచిత పరిమితి రూ.5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచడంతో పాటు ప్రైవేటు ఆసుపత్రులకు రూ.1,779 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. 2014-23 నవంబర్ వరకు సగటున నెలకు రూ.57 కోట్ల చెల్లించగా 2023 డిసెంబర్ నుంచి 2024 డిసెంబర్ వరకు సగటు-న రూ.75 కోట్లు- చెల్లించినట్లు- చెప్పారు. మంత్రి దామోదర రాజనర్సింహ ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాలతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నారని, ఇప్పటికే రూ.100 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు. పెండింగ్ డబ్బులు విడతల వారిగా చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినందున.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోవాలని ప్రైవేటు- హాస్పిటల్ యాజమాన్యా లను కోరారు.

# యూరియా సరఫరాలో ముందుచూపు లేని కేంద్రం

**దేశీయంగా ఉత్పత్తి లేక విదేశాలపై..**

**తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల**



**హైదరాబాద్, సెప్టెంబర్ 17:** యూరియా సరఫరా విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సరైన ముందుచూపు లేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వం పై కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో యూరియా ఉత్పత్తి తక్కువగా ఉందని, దానివల్ల యూరియా కోసం చైనా, జపాన్, జర్మనీ వంటి ఇతర దేశాలపై ఆధారపడాల్సి వస్తోందని ఆయన అన్నారు. దేశంలో కేవలం 30 శాతం మాత్రమే యూరియా ఉత్పత్తి అవుతుందని, మిగిలిన 70 శాతం ఇతర దేశాల నుంచి దిగుమతి అవుతుందని ఆయన వెల్లడించారు. ఈ ఏడాది రామగుండం, నాగార్జున వంటి ఎరువుల కర్మాగారాలు పనిచేయకపోవ డం ఓతో ఉత్పత్తి మరింత తగ్గిందని తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. రష్యా నుంచి రావలసిన యూరియా రాలేదని, యూరప్ నుండి రావాల్సిన యూరియా ఎర్ర సముద్రం ద్వారా రావాలి కానీ, యుద్ధం కారణంగా ఎర్ర సముద్రం వద్ద నౌకలను నిలిపివేశారని కేంద్ర అధికారులు తమకు చెప్పారని ఆయన వివరించారు. దీనివల్ల నౌకలు చుట్టూ తిరిగి రావాల్సి వస్తోందని, అందువల్ల రెండు మూడు నెలల పాటు- యూరియా రాక ఆలస్యమవుతుం దని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, ఈ ఏడాది టెండర్లు కూడా చాలా ఆలస్యమయ్యాయని, చైనా నుంచి ఒక్క బస్తా యూరియా కూడా రాలేదని అన్నారు. తెలంగాణకు 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉండగా, కేవలం 7 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చిందని మంత్రి తెలిపారు. పెండింగ్‌లో ఉన్న యూరియా మొత్తాన్ని ఈ నెలలోనే ఇవ్వాలని కేంద్ర మంత్రులను కలిసి కోరామని ఆయన చెప్పారు. ఇందుకు స్పందించిన కేంద్ర ప్రభుత్వం వారం రోజుల్లో 40 వేల మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. అలాగే, రాబోయే రబీ కాలానికి అవసరమైన యూరియాను కూడా ముందుగానే ఇవ్వాలని కోరామన్నా రు. తెలంగాణలోని యూరియా కంపెనీలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరామని, తద్వారా రోజుకు 10 వేల మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు వచ్చే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. యూరియా కొరతను అధిగమించేందుకు నానో యూరియా లిక్విడ్ రూపంలో అందుబాటులోకి వచ్చిందని, ఇది సాధారణ యూరియా కంటే బాగా పనిచేస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. భవిష్యత్తులో రైతులు నానో యూరియాను ప్రత్యామ్నాయంగా అలవాటు- చేసుకోవాలని ఆయన సూచించారు.



# ఆపరేషన్ కగార్ నిలిపివేయండి

**నక్సలైట్లతో చర్చలు జరపాల్సిందే: బీవీ రాఘవులు**

**సంగారెడ్డి, సెప్టెంబర్ 17:** ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని మొదటి నుంచి సీపీఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు. నిన్న నక్సలైట్ల పేరుతో బయటికి వచ్చిన లేఖ నిజమా? కాదా అన్నది పక్కన పెడితే సమస్యకు పరిష్కారం చర్చల ద్వారానే అవుతుందని ఆయన పేర్కొన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా పోతిరెడ్డిపల్లిలో వీర తెలంగాణ రైతాంగ పోరాట బహిరంగ సభ ఏర్పాటు- చేశారు. బహిరంగ సభలో పాల్గొన్నారు సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెంటనే కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ఆపేసి నక్సలైట్లతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17న ఉత్సవాలు జరిపే అర్హత కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు లేదని ఆయన మండిపడ్డారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకమన్నారాయన. తెలంగాణ సాయుధ పోరాటంలో అసలు బీజేపీ పార్టీ లేనేలేదన్నారు. బీజేపీ విమోచనం పేరుతో మోసం చేస్తుందని.. బీజేపీ, నైజాం విధానాలు ఒక్కటే...ఇద్దరు బ్రిటిష్ వారికి ఎజెంట్లు-గా పని చేశారన్నారు. సాయుధ పోరాటంలో ఈూ, ఇఓ పార్టీల నుంచి ఒక్కరైనా ఉన్నారా...ఆనాడు నైజాం భూ స్వాములని ప్రోత్సహిస్తే ఇప్పుడు కార్పొరేట్ శక్తుల్ని బీజేపీ ప్రోత్సహిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి: కవిత



**హైదరాబాద్, సెప్టెంబర్ 17:** తెలంగాణ చరిత్రను బిజెపి వక్రీకరిస్తోందని తెలంగాణ జాగృతి నేత కవిత మండిపడ్డారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో విలీన దినోత్సవంలో భాగంగా జాతీయ జెండాను కవిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విలీన దినోత్సవమేనని స్పష్టం చేశారు. ఫెడరల్ స్ఫూర్తికి ఎప్పటికీ బిజెపి వ్యతిరేకం కాదని, మతవిద్వేషాలను బిజెపి రెచ్చగొడుతోందని విమర్శించారు. తెలంగాణ విలీనంలో కాంగ్రెస్ చేసిందేమీ లేదన్నారు. ప్రధాని నరేంద్ర మోడీపై ప్రేమ లేకపోతే దుష్ప్రచారం ఆపాలని బిజెపి నేతలకు చురకలంటించారు. కేంద్రానికి సీఎం రేవంత్ లేఖ రాయాలని సూచించారు. ఇతర రాష్ట్రాల్రో విమోచన దినోత్సవాలు బిజెపి వాళ్లు చేశారా? అని ప్రశ్నించారు. తెలంగాణలో రెచ్చగొట్టడానికి బిజెపి వాళ్లు విమోచన దినోత్సవం జరుపుతున్నారని దుయ్యబట్టారు.

# ఏసీబీకి చిక్కిన తహసిల్ ఉద్యోగులు

**లంచం తీసుకుంటుండగా పట్టివేత**



**ఖమ్మం, సెప్టెంబర్ 17: మరో** ముగ్గురు అవినీతి అధికారులు ఏసీబీకి పట్టుబడ్డారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలానికి చెందిన తహసీల్దార్‌తో పాటు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, డాటా ఎంట్రీ ఆపరేటర్ రూ.10 వేలు లంచం తీసుకుంటూ తహసీల్ కార్యాలయంలో రెడ్‌హ్యాండెడ్‌గా దొరికారు. కొనుగోలు చేసిన భూమి రిజిస్ట్రేషన్ కోసం తల్లాడ తహసీల్ కార్యాలయాన్ని సంప్రదించిన బాధితుడిని అక్కడి అధికారులు లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా బుధవారం తహసీల్ కార్యాలయంలో డాటా ఎంట్రీ ఆపరేషర్ శివాజీ రాథోడ్ రూ. 10 వేలు లంచం తీసుకుంటూ పట్టు-బడ్డాడు. ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న తహసీల్దార్ వంకాయల సురేష్‌కుమార్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ మాలోత్ భాస్కర్‌రావును ఏసీబీ అధికారులు అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. వీరిని వరంగల్ ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టామని ఏసీబీ అధికారులు వెల్లడించారు.

# నిరుద్యోగులకు అండగా ఉంటా

**వారి సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్తా • ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్, సెప్టెంబర్ 17:** నిరుద్యోగ యువత కష్టాల్లో ఉన్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. మేనిఫెస్టో ప్రకారం ఉద్యోగ అవకాశాలు భర్తీ చేయాలని అన్నారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా గన్ పార్క్ వద్ద ఉన్న అమరవీరుల స్తూపానికి రాజగోపాల్ రెడ్డి నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మాజీ సిఎం కెసిఆర్ గద్దె దించడంలో య-ువత పాత్ర కీలకమన్నారు. నిరుద్యోగులకు అండగా ఉంటామని అమరవీరుల సాక్షిగా చెప్తున్నానని, సిటీ సెంట్రల్ లైబ్రరీ, అశోక్ నగర్ వస్తానని తమ నిరసనలకు మద్దతిస్తానని తెలియజేశారు. నిరుద్యోగుల సమస్యలను సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని, తెలంగాణకు అన్యాయం జరగవద్దనే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

## సంపాదకీయం



# గవర్నర్ వ్యవస్థ రద్దు చేయడం మేలు!

ఇటీవల సుప్రీంకోర్టు పలు సందర్భాల్లో గవర్నర్ల తీరుపై అసహనం వ్యక్తం చేసింది. వారు రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారని పలు రాష్ట్రాల సిఎంలు కూడా అభ్యంతరాలు తెలిపారు. అలాంటి ఉదాహరణలు మన కళ్లముందు అనేకం ఉన్నాయి. ఇవన్నీకూడా కాంగ్రెస్ హయాంలోనే ఎక్కువగా జరిగాయి. కేరళలో నంబూద్రిపాద్ ప్రభుత్వం రద్దుతో మొదలైన రగడ వివిధ రూపాల్లో సాగుతోంది. మొన్నటికి మొన్న తమిళనాడు గవర్నర్ రవి వ్యవహారంతో పరాకాష్టకు చేరి సుప్రీం మందలించే వరకు వెళ్లింది. ఈ క్రమంలో దేశానికి భారంగా మారిన ఈ వ్యవస్థనురద్దు చేసుకోవడం మంచిదే. మారుతున్న కాలం, అవసరాలకు అనుగుణంగా రాజ్యాంగ సవరణలు చేసుకుంటున్న మనం ఇప్పుడు గవర్నర్ వ్యవస్థను రద్దు చేసుకోవడం ఉత్తమం. దీంతో ఖాజానాలపై భారం కూడా తగ్గుతుంది. అనేక రాష్ట్రాల్లో గవర్నర్లు కేంద్రంలోని అధికార పార్టీకి అనుకూలంగా రాజకీయాలు చేస్తున్న తీరు వ్యవస్థను నిర్వీర్య పరిచేలా ఉన్నాయి. బెంగాల్లో తీవ్ర వివాదానికి గురైన ధన్‌కడ్ ఉపరాష్ట్రపతి అయ్యారు. ఇప్పుడాయన రాజీనామా కూడా చేశారు. గతంలో తెలంగాణ గవర్నర్ తమిళ సై కూడా రాజకీయాలతో కాలక్షేపం చేస్తున్నారు. కేరళ గవర్నర్‌గా అరీఫ్ మహ్మద్ పరిస్థితి కూడా ఇంచుమించుగా ఇలాగే ఉండేది. కేరళలో నంబూద్రిపాద్ సిఎంగా ఉన్న సమయం నుంచి అనేక రాష్ట్రాల్లో గవర్నర్ల వ్యవస్థను కాంగ్రెస్ భ్రష్టుపట్టించింది. యూపిలో గతంలో జగదాంబికాపాల్‌ను సీట్లో కూర్చుండబెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమే. ఉమ్మడి ఎపిలో గవర్నర్ రామ్‌లాల్ ఆనాటి సిఎం ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించి ఛీత్కారానికి గురయ్యారు. ఉమ్మడి ఎపిలో నాదెండ్ల భాస్కర్ రావును సిఎం చేయడం కోసం గవర్నర్ రామ్‌లాల్ ఎలా వ్యవహరించారో చెప్పాలి. అన్యాయంగా ఎన్టీఆర్‌ను పదవీచ్యు తుడిని చేస్తే వందిమాగధుల్లా కమ్యూనిస్టులు వ్యవహ రించారు. బాబును భుజాని కెత్తుకున్నారు. ఆనాటి గవర్నర్ కృష్ణ కాంత్ తీరును ఎందుకు తప్పుపట్టలేక పోయారో చెప్పలేదు. కనీసం పశ్చాత్తాపం కూడా ప్రకటించలేదు. ఎందుకు ఎన్టీఆర్‌ను ఆనాడు పదవీచ్యుతిడిని చేశారో చెప్పాలి. అలాగే ఎన్టీఆర్‌ను బర్తరఫ్ చేసి చంద్రబాబును ఎందుకు సిఎం చేశారో, అందుకు కమ్యూనిస్టులు ఎందుకు వత్తాసు పలికారో చెప్పాలి. ఆనాడు విలువలు మరచిపోయిన నేతలు విలువల గురించి మాట్లాడుతు న్నారు. ప్రధానంగా బిజెపి కేంద్రంలో అధికారంలో ఉండడం, రాజకీయ నేపథ్యం కలిగిన వారు గవర్నర్లుగా ఉండడం వివాదా లకు కారణం అవుతోంది. గవర్నర్ వ్యవస్థను భ్రష్టు పట్టించిందే కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు దానిని బిజెపి కూడా కొనసాగిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా పలువురు నేతలు గవర్నర్ వ్యవస్థపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దానిని తొలగించాలన్న డిమాండ్ చేస్తున్నారు. సుప్రీం కోర్టు కూడా బిల్లుల ఆమోదంలో గవర్నర్ల పాత్రను తప్పుపట్టింది. వారు బిల్లులను తొక్కిపెట్టి ఇష్టానుసారంగా వ్యవహరించడం పై ఆగ్రహం వ్యక్తం చేసింది. మోడీ ప్రధానంగా గవర్నర్ వ్యవస్థపై దృష్టి సారించాలి. ఎందుకంటే ఇది దేశానికి ఆర్థిక భారంగా మారింది. ప్రజల సొమ్ముతో ఈ వ్యవస్థ వల్ల ఏటా వందల కోట్ల రూపాయలు వృధా అవుతు న్నాయి. జీతభత్యాలు, పర్యటనలు తదితర ఖర్చులు తడిసి మోపెడు అవుతున్నాయి. దీనికితోడు రాజకీయాలకు రాజ్‌భవన్‌లు వేదికగా మారుతున్నాయి. అలాగే రాజకీయ పునరావాస కేంద్రాలకు కారణమవుతున్నాయి. పదవులు దక్కని వారంతగా గవర్నర్లుగా మారుతు న్నారు. అందువల్ల తక్షణం దీనిని రద్దు చేస్తే దేశానికి, ఆర్థిక రంగానికి మేలు చేసిన వారు అవుతారు. ఏ విధంగా గవర్నర్ వ్యస్థను ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిర పరిచారో చూశాం. గవర్నర్ల వ్యవస్థ అనవసరమని అనుకుం టున్న తరుణంలో వారంతా రాజ్యాంగ విరుద్దంగా ప్రవర్తిస్తున్నారు. గవర్నర్ల వ్యవస్థను రద్దు చేయాల్సిన అవసరం ఉందని ఇటీవలి వరుస ఘటనలు రుజువు చేస్తున్నాయి. ఇన్నాళ్లూ కాంగ్రెస్ గవర్నర్ల వ్యవస్థను అపహాస్యం చేసింది. ఇష్టారాజ్యంగా వాడుకుం ది. రాజ్‌భవన్లను ఆయా రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాల యా ఓలుగా వాడుకుంది. అలాంటి కాంగ్రెస్ ఇవాళ విలువలు, రాజ్యాంగం గురించి మాట్లాడడం విడ్డూరం కాక మరోటి కాదు. వ్యవస్థలను నిర్వీర్యం చేసి, రాజ్యాంగాన్ని అపహస్యం చేసిన పార్టీగా కాంగ్రెస్ చరిత్రలో నిలిచిపోయింది. అది చేసిన పాపాలకు దానిని ఎన్నిసార్లు పాతరేసినా పరిహారం తీరదు. మోడీ నేతృత్వంలోని బిజెపి కూడా కాంగ్రెస్ బాటలోనే నడవదన్న సంకేతాలు ఇచ్చినా, రాష్ట్రాల్లో పట్టుకోసం గవర్నర్లను వాడుకుంటోంది. అలాంటప్పుడు ఓ పక్కా వ్యవస్థను నిర్మించుకోవాల్సి ఉంది. రాజ్యాంగంలో మార్పులు చేసుకుని సక్రమంగా నడుచుకుని కోర్టుల ప్రమేయం లేకుండా సాగాలి. అధికార సాధనే తప్ప, ప్రజల బాగోగులు ఏమాత్రం పట్టని నేతలు, పార్టీలు అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం పరిహా సమయ్యే తీరుకు అనేక ఉదాహరణలు ఉన్నాయి. కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య సంధానకర్తలుగా నిలిచి సమాఖ్య వ్యవస్థ బలప డేలా చూడాల్సిన గవర్నర్ల వ్యవస్థను స్వార్థ ప్రయోజనాల కోసం పాలక పార్టీలు బలి చేసిన తీరును దేశ ప్రజానీకం అసహ్యించు కుంటోంది. గతంలో మణిపూర్, గోవా, మేఘాలయల్లోఅత్యధిక సీట్లను పొందిన పార్టీలను కాదని అడ్డదోవన బిజెపి అధికారాన్ని చేజిక్కించుకుంది. ఇప్పుడదే విధానం అమలు చేయాలని అంటున్న వారు గతంలో ఎలా నడిచారన్నది చూసుకోవడం లేదు. నరేంద్రమోడీ బాధ్యతలు స్వీకరించిన తరువాత కొన్ని సందర్భాల్లో కాంగ్రెస్ గతంలో అనుసరించిన విధానాలనే పాటిస్తున్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారు గవర్నర్లుగా నియమితులై ఆ పార్టీకి అనుకూలంగా రాజకీయాలు నెరిపారు. అవన్నీ మరచిపోయి ఇప్పుడు విమర్శలు చేసే వారు గతాన్ని తవ్వితీయాలి. గతమంతా కరెక్టా కాదా అన్న వివేచన లేకుండా ఇప్పుడు జరిగిందే తప్పు అని అనడానికి లేదు. నిజానికి ఇదంతా వ్యవస్థీ కృతంగా ఉన్న లోపం. దీనిపై చర్చించాలి. రాజ్యాంగంలో మార్పులు చేసుకోవాలి. మొత్తంగా ఆరోవేలుగా ఉన్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం ఒక్కటే పరిష్కారం కాగలదు. అందుకు ఇదే తగిన సమయం. ప్రజలకు కూడా అక్కర్లేని గవర్నర్ వ్యవస్థ ఉన్నా ఒక్కటే..లేకున్నా ఒక్కటే అని గుర్తించాలి.

# చరిత్రలో ఆపరేషన్ పోలో ప్రధాన ఘట్టం

- నిజాం మెడలు వంచిన సర్దార్ పటేల్
- భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోంది
- ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు బుద్ధి చెప్పాం
- తెలంగాణ విమోచన దినోత్సవంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్





**హైదరాబాద్, సెప్టెంబర్ 17:** నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం పాలనలో ర జాకార్లు అనేక దారుణాలు చేశారు. వారి ఆగడాలు త ట్టుకోలేక ప్రజలు తిరగబడ్డారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సమర్థత వల్ల హైదరాబాద్ సంస్థానం భారత్‌లో కలిసింది. ఆపరేషన్ పోలో దేశ చరిత్రలో గొప్ప ఘట్టం. పటేల్ ముందు నిజాం తన ఓటమిని ఒప్పుకొన్నారు. ఎన్ని ఆ టంకాలు ఎదురైనా ధర్మ మార్గంలోనే నడుస్తాం. జాతీయ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. పటేల్ కలలుగన్న దేశాన్ని నిర్మించేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకుంటు-న్నారు. ఆర్టికల్ 370ని తొలగించి జమ్మూకశ్మీర్‌ను అభివృద్ధి చేస్తున్నాం. మనలో ఎన్ని విభేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాట. దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలమంతా ఏకతాటిపైకి వస్తాం. ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదు. ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో మన సైనికులు సత్తా చాటారు. ఉగ్రవాది మసూద్ అజార్ కుటుంబ సభ్యులను హతమార్చాం. పహల్గాంలో మతం పేరు అడిగి మరీ చంపిన వారికి బుద్ధి చెప్పాం. ఆపరేషన్ సిందూర్‌లో భారత శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసింది. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చాం. ఆపరేషన్ సింధూర్ ముగియలేదు. ఇప్పుడు చిన్న పాజ్ మాత్రమే. ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని రాజ్‌నాథ్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి రాజ్ నాథ్ సింగ్ నివాళులర్పించారు. పటేల్ కలలు కన్న దేశాన్ని నిర్మించేందుకు భారత్ ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని, ఆర్టికల్ 370 తొలగించి జమ్మూకశ్మీర్ ను అభివృద్ధి చేస్తున్నామని తెలియజేశారు. మనలో ఎన్ని భేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాటని, దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలంతా ఒక్కతాటికిపైకి వస్తామని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ తో భారత్ శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసిందని ప్రశంసించారు. ఉ గ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చామని గర్వాన్ని వ్యక్తం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నామని తెలుసుకోవాలని, ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదని, ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఖాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లు పల్లెలపై పడి దోచుకున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామాలపై పడి హత్యలు, అత్యాచారాలు చేశారన్నారు. కర్ణాటక, మహారాష్ట్రలో ముక్తి దివస్ చేసుకుంటే.. ఇక్కడెందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. పేర్లు మార్చి కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలు వేడుకలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. మజ్లిస్‌కు భయపడి చరిత్రను కనుమరుగు చేస్తున్నారని ఆరోపించారు. ప్రధాని మోదీ ఆదేశాలతో విమోచన దినోత్సవాన్ని కేంద్రం అధికారికంగా నిర్వహిస్తోందని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వారిని కేంద్రం గుర్తించి గౌరవిస్తుందని చెప్పారు. నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు ఎంతో మంది ప్రాణాలు అర్పించారన్నారు. ఆపరేషన్ పోలోతో సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్‌కు విముక్తి కల్పించారని వివరించారు. నిజాం నిరంకుశ పాలన తలచుకుంటే ప్రజల రక్తం మరుగుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఉర్దూను ప్రజలపై రుద్దేందుకు నిజాం ప్రయత్నించారన్నారు. బలవంతపు మతమార్పిడులు చేశారని.. మతం మారని వారికి ఎక్కువ పన్నులు వేసి ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. ఓటు- బ్యాంకు రాజకీయాలతో రాష్ట్ర పాలకులు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం లేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పాటు-లో రాజ్‌నాథ్ సింగ్ ప్రముఖ పాత్ర పోషించారని చెప్పారు. అంతకుముందు అసెంబ్లీ ముందున్న పటేల్ విగ్రహానికి కేంద్రమంత్రులు నివాళి అర్పించారు.

## పంట వ్యర్థాలను తగులబెడుతూ

# పర్యావరణ విధ్వంసమా

**కొందరినైనా జైలుకు తరలిస్తే బుద్ధి వచ్చేలా లేదు ● సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్17:** పంట వ్యర్థాల దహనంపై దాఖలైన పిటిషన్లపై తాజాగా విచారణ జరిపిన సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇందుకు పాల్పడుతున్న కొంతమందినైనా జైలుకు పంపితేనే మిగితా వారికి గట్టి సందేశం ఇచ్చినట్టవుతుందని వ్యాఖ్యానించింది. రైతులు మనకు అన్నం పెడుతున్నారని, అయితే దాని అర్థం పర్యావరణాన్ని పాడు చేస్తుంటే సైలెంట్‌గా చూస్తూ ఉండమని కాదని సీజేఐ బీఆర్ గవాయ్ అన్నారు. పంట వ్యర్థాలను తగులబెట్టకుండా రైతులకు సబ్సిడీలు, వివిధ పరికరాలు అందిస్తున్నట్టు కోర్టుకు అమికస్ క్యూరీ అపరాజిత సింగ్ తెలిపారు. అయితే ఉపగ్రహాలు ఆయా ప్రాంతాల్లో వెళ్తున్నప్పుడు కాకుండా మిగిలిన సమయాల్లో పంట వ్యర్థాలను కాల్చుకోవచ్చని అధికారులు తమకు చెప్పినట్టు రైతులు పదేపదే చెబుతున్నారని, దీనిపై ఎన్నిసార్లు ఉత్తర్వులు ఇచ్చినా ప్రయోజనం ఉండటం లేదని విన్నవించారు. కొందరినైనా జైలుకు పంపితేనే తక్కినవారికి సరైన సందేశం వెళ్తుందన్నారు. రైతులపై జరిమానా విధించే ఆలోచన ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. పర్యావరణాన్ని పరరిక్షించాలనే నిజమైన ఉద్దేశమే ఉంటే మీరెందుకు ఇలాంటి చర్యలకు దూరంగా ఉండాలని నిలదీశారు. కొన్ని రాష్ట్రాల్లోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డుల్లో ఖాళీలు ఉండటంపైనా సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. మూడు నెలల్లోగా అన్ని ఖాళీలను భర్తీ చేయాలని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ- మేనేజిమెంట్‌కు అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. ప్రతి ఏడాది శీతాకాలంలో ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో వాతావరణ కాలుష్యం తీవ్రస్థాయికి చేరుకుంటోంది. పొల్యూషన్‌కు పంట వ్యర్థాలను తగులబెట్టడం ప్రధాన కారణంగా గుర్తించారు.

# తిరిగి ప్రారంభమైన వైష్ణోదేవి యాత్ర

**శ్రీనగర్, సెప్టెంబర్ 17:** భారీ వర్షాలు, కొండ చరియలు విరిగిపోవడంతో నిలిచిపోయిన వైష్ణో దేవి యాత్రను పునరుద్ధరించారు. 22 రోజులుగా నిలిచిపోయిన ఈ యాత్ర బుధవారం తిరిగి ప్రారంభమైంది. బుధవారం నుంచి ఈ యాత్రను ప్రారంభిస్తున్నట్లు శ్రీ మాతా వైష్ణో దేవి బోర్డు మంగళవారం ట్విట్ చేసింది. ఈ యాత్ర తిరిగి ప్రారంభం కావడంతో.. బుధవారం తెల్లవారుజామున బన్‌గంగా దర్శన్ గేట్ వద్దకు వందలాది మంది భక్తులు చేరుకున్నారు. ఈ యాత్రను తిరిగి ప్రారంభించడంతో అమ్మవారి భక్తుల్లో ఆనందం వెల్లువిరిసింది. వైష్ణో దేవి అమ్మవారిని దర్శించుకునేందుకు ఉన్న రెండు మార్గాలను బుధవారం ఉ దయం 6 గంటలకు తెరిచారు. యాత్రలో పాల్గొనే భక్తుల రక్షణ కోసం అన్ని చర్యలు చేపట్టినట్లు వివరించింది. మరి ముఖ్యంగా సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు శరన్నవరాత్రులు.. ఈ సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో వస్తారని శ్రీ మాతా వైష్ణో దేవి బోర్డు అంచనా వేస్తోంది.

# 140 కోట్ల మందికి ప్రయోజనం కలిగేలా జీఎస్టీ

- జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతికి ఊరట
- ముఖ్యంగా వ్యవసాయరంగంపై భారీ ఓదార్పు
- ఉప్పులు, పప్పులు,సబ్బులవంటి నిత్యావసరాల ధరలు తగ్గుదల
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి



**విశాఖపట్నం,సెప్టెంబర్ 17:** దేశంలోని 140 కోట్ల మందికి వర్తించే విధంగా జీఎస్టీపై పెద్ద నిర్ణయం తీసుకున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు ఈనెల 22 నుంచి అమల్లోకి వస్తాయని చెప్పారు. విశాఖపట్నంలోని మధురవాడలో జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన సమావేశంలో నిర్మలా సీతారామన్ మాట్లాడారు. ప్రధానంగా వ్యవసాయరంగానికి ఎంతో మేలు చేకూర నుందని అన్నారు. రైతులకు మేలు చేసే విషయంలో నష్టమైనా ఫర్వాలేదని ప్రధాని మోడీ పట్టుబట్టారని అన్నారు. ఇప్పటికే అనేక రంగాల్లో జీఎస్టీ ప్రయోజనాలు చేకూరాయి. నాలుగు శ్లాబ్‌ల నుంచి రెండు శ్లాబ్‌లకు తగ్గించాం. 12 శాతంలో ఉండే వస్తువులు దాదాపు 99 శాతం 5 శాతం శ్లాబ్ పరిధిలోకి తీసుకొచ్చాం. 28 శాతం శ్లాబ్‌లో ఉండే సిమెంట్ సహా 90 శాతం వస్తువులు 18 శాతం శ్లాబ్ పరిధిలోకి తెచ్చాం. 2017కు ముందు 17 రకాల పన్నులు ఉ ండేవి.. వాటిపై 8 సెస్సులు కూడా ఉండేవి. ఉదాహరణకు 2017కు ముందు సబ్బు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉండేది. అన్నింటినీ కలిపి దేశవ్యాప్తంగా ఒకే పన్ను.. నాలుగు శ్లాబ్‌ల రూపంలో తీసుకొచ్చిందే జీఎస్టీ అని అన్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ద్వారా రూ.7.19లక్షల కోట్ల ఆదాయం వచ్చింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.22.08 లక్షల కోట్ల ఆదాయం లభించింది. ప్రజలపై భారం తగ్గించేందుకే జీఎస్టీ తీసుకొచ్చాం. పాలు, పెరుగు సహా పలు నిత్యావసరాలను 5 శాతం శ్లాబ్ నుంచి సున్నా శాతానికి తీసుకొచ్చాం. మధ్యతరగతికి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకున్నాం. కారు, ఫ్రిజ్, ఏసీని 28 శాతం నుంచి 18 శాతానికి తీసుకొచ్చాం. ఆత్మనిర్భర్ భారత్‌కు జీఎస్టీ నూతన సంస్కరణలు పెద్ద ఊతం. మహిళల ఆరోగ్యం కోసం శానిటరీ న్యాప్‌కిన్స్‌పై పన్నును సున్నా చేశాం. యూపీఏ ప్రభుత్వంలో 30 శాతం ఉన్న వస్తువులను ఇప్పుడు 5 శాతానికి తెచ్చాం. సరళతరమైన పన్ను విధానాన్ని తీసుకురాలేని వాళ్లు ఇప్పుడు విమర్శలు చేస్తారా? గతంలో 65 లక్షల మంది పన్ను చెల్లింపుదారులు ఉండేవాళ్లు. ఈ 8 ఏళ్లలో ఆ సంఖ్య 1.51 కోట్లకు చేరిందని నిర్మలా సీతారామన్ వివరించారు. మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మార్పులు చేశామని, పురుగులమందులు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను దృష్టిలో పెట్టు-కున్నామని అన్నారు. సులభమైన పన్ను విధానం తేలేని వారు ఇప్పుడు మమ్మల్ని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. యూపిఎ హయాంలో 30 శాతం పన్ను ఉన్న వాటిని 5 శాతానికి తెచ్చామని, మహిళల శానిటరీ న్యాప్ కిన్స్ పై పూర్తిగా పన్ను తొలగించామని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. నవరాత్రులు ప్రారంభం నుంచే కొత్త జీఎస్టీ విధానం పని చేస్తుంది అని తెలియజేసింది. విస్తృతమైన ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు అమలు చేయడం జరుగుతుంది అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించింది. గబ్బర్ సింగ్ ట్యాక్స్ అని అక్షేపించినా వినియోగదారులకు అంతిమంగా మేలు జరుగుతుంది.. వన్ నేషన్- వన్ ట్యాక్స్ విధానానికి జీఎస్టీ కౌన్సిల్ ఫెడరల్ వ్యవస్థగా మారింది.. న్యూజెన్ ట్యాక్స్ వల్ల రెండ లక్షల కోట్ల వరకు ప్రజల చేతుల్లో నగదు ఉంటుంది.. పప్పులు, ఉప్పులు సహా అన్నీ 5 శాతం పరిధిలోకి వచ్చేశాయ్ అని వెల్లడించింది. స్థూలంగా మధ్య తరగతికి మేలు చేసే విధంగా రూపొందించాం.. పేద, మధ్య తరగతి, రైతులు, దేశానికి ఉపయోగమైన సెక్టార్స్ ను పిల్లర్స్ గా పెట్టు-కుని జీఎస్టీ రూపకల్పన జరిగింది అని కేంద్ర ఆర్థిక మంత్రి సీతారామన్ పేర్కొనింది. ఇక, 144 వందే భారత్ రైళ్లు, 60 శాతం కంటే ఎక్కువ హైవేలు, విమానాశ్రయాలు రెట్టింపుతో పాటు- సంక్షేమ పథకాలు, రక్షణ వ్యవస్థ బలోపేతం ఇవన్నీ జీఎస్టీ సొమ్ముతోనే చేశామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. మన డబ్బుని సరిగ్గా వినియోగించే ప్రభుత్వం మనకి కావాలి.. డీబీటీల ద్వారా రూ.3 లక్షల కోట్లు- బోగస్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా ఆదా చేశాం.. జీఎస్టీ 2.0 తీసుకొస్తే ఎనిమిదేళ్లు ప్రజల నుంచి భారీగా పన్నులు వసూలు చేసినట్లు- ఒప్పుకుంటున్నారా అని ప్రతిపక్షాలు మాట్లాడుతుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. పదేళ్లు జీఎస్టీని తీసుకురాకుండా కాలయాపన చేసిన యూపీఏ ప్రభుత్వానికి జీఎస్టీపై మాట్లాడే అర్హత లేదు అన్నారు. వాళ్ల గురించి మాట్లాడాలంటే బూతులొస్తున్నాయి.. రాజకీయంగా బదులిచ్చేందుకు సమయం ఉంది.. ఫ్రిడ్జ్, వాషింగ్ మెషీన్లపై యూపీఏ ప్రభుత్వంలో 30 శాతం ఉంటే ఇప్పుడు 18 శాతానికి తగ్గిందని నిర్మలా సీతారామన్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

18-09-25 Samayam_Layout 1 9/18/2025 5:13 AM Page 5



# మాతో ఎవరూ పోటీ పడలేరు




మొదటి పేజీ తరువాయి

బిజినెస్ సమ్మిట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐఐ నివేదికను ఆవిష్కరించిన అనంతరం సీఎం కీలక ప్రకటనలు చేశారు. రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి ఊతమిచ్చేలా, విశాఖ కేంద్రంగా కీలక పరిణామాలు జరగనున్నాయని చంద్రబాబు వెల్లడించారు. ప్రపంచ ప్రఖ్యాత టెక్ సంస్థ గూగుల్‌కు చెందిన డేటా సెంటర్‌ను వచ్చే నెలలోనే విశాఖలో ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా, ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని 2026 ఆగస్టు నాటికి పూర్తిచేసి అందుబాటులోకి తీసుకువస్తామని సీఎం స్పష్టం చేశారు. అమరావతిలోనూ అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయాన్ని నిర్మించాలని నిర్ణయించినట్టు తెలిపారు.

ఏపీలో ఉన్న సుదీర్ఘ తీరప్రాంతంతో పాటు పోర్టు ఆధారిత పరిశ్రమల ద్వారా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తామని ముఖ్యమంత్రి పారిశ్రామిక వేత్తలను ఉద్దేశించి అన్నారు. దీని కోసం ఏపీలో లాజిస్టిక్స్ రంగంపై దృష్టి పెట్టామని పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారులు, రైల్వేలను సమన్వయం చేస్తూ రవాణా వ్యయాన్ని తగ్గిస్తామని వెల్లడించారు. ఈ ప్రాజెక్టులను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. విశాఖ, విజయవాడ, తిరుపతి, రాజమండ్రి, కడపతో పాటు ఓర్వకల్లు, పుట్టపర్తి లాంటి చోట్ల విమానాశ్రయాలు రాష్ట్రాన్ని ఇతర ప్రాంతాలతో అనుసంధానిస్తున్నాయని స్పష్టం చేశారు. త్వరలో అమరావతిలోనూ అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయం నిర్మించాలని నిర్ణయించినట్టు తెలిపారు. హైదరాబాద్-అమరావతి-చెన్నైలను అనుసంధా నిస్తూ బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు కూడా వస్తుందన్నారు. అమరావతి నగరాన్ని గ్రీన్ ఫీల్డ్ నగరంగా నిర్మిస్తున్నా మని.., విజయవాడ-గుంటూరులను అనుసంధానిస్తున్నట్టు తెలిపారు. టెక్నాలజీ పరంగా దేశంలోనే తొలి క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సంజీవని ప్రాజెక్టు ద్వారా బిల్ గేట్స్ ఫౌండేషన్ తో కలిసి డిజిటల్ హెల్త్ రికార్డులను తయారు చేస్తున్నట్టు వివరించారు. అలాగే డేటా లేక్ ద్వారా ప్రభుత్వ శాఖల సమాచారాన్ని అనుసంధానం చేస్తున్నామని స్పష్టం చేశారు. వాట్సప్ గవర్నెన్సు ద్వారా పౌర సేవలను అందిస్తున్నామని వివరించారు. సేవల నాణ్యత కోసం ప్రైవేటు కంపెనీల తరహాలోనే ఈ సేవలకు రేటింగ్ కూడా కోరుతున్నామని అన్నారు. అలాగే జీఎస్టీ స్లాబ్ లను తగ్గిస్తూ కేంద్రం తీసుకువచ్చిన సంస్కరణలు ఓ గేమ్ చేంజర్ గా మారనున్నాయని వివరించారు.

**ప్రధాని మోదీ దేశానికి పెద్ద ఆస్తి**

కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న డబుల్ ఇంజన్ సర్కార్‌తో రెండంకెల వృద్ధిని సాధించి తీరుతామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. సరైన సమయంలో సరైన చోట సరైన నేతగా ప్రధాని నరేంద్ర మోదీ ఉన్నారని, ఆయన దేశానికి అతిపెద్ద ఆస్తి అని కొనియాడారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ బలమైన ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోందని, 2028 నాటికే ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని అన్నారు. దీనికి అనుగుణంగానే, 2047 నాటికి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఒక స్పష్టమైన విజన్‌ను రూపొందించామని వివరించారు. 'ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త' నినాదంతో ప్రతి కుటుంబంలో ఒకరిని వ్యాపారవేత్తగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.

**గత ఐదేళ్లలో రాష్ట్రం నష్టపోయింది**

2019-24 మధ్య కాలంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు, పాలనాపరమైన లోపాల వల్ల ఆంధ్రప్రదేశ్ ఎన్నో సువర్ణావకాశాలను కోల్పోయిందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. విభజన తర్వాత ఎదురైన సవాళ్లను తాము గతంలో అధిగమించామని, అయితే గత ఐదేళ్లలో రాష్ట్ర ప్రగతి వెనక్కి వెళ్లిందని అన్నారు. ప్రస్తుతం ఏపీలో పారిశ్రామికవేత్తలకు భరోసా ఇచ్చే ప్రభుత్వం ఉందని, పెట్టుబడులకు ఎలాంటి ఢోకా లేదని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులు పుష్కలంగా ఉన్నాయని ఆయన గుర్తుచేశారు. లాజిస్టిక్స్ రంగాన్ని బలోపేతం చేసి, రవాణా ఖర్చులను తగ్గించడం ద్వారా పరిశ్రమలకు మరింత అనుకూల వాతావరణం కల్పిస్తామని వెల్లడించారు.

# మహిళల భద్రతలో విశాఖ అగ్రస్థానం

**పివి ఆర్థిక సంస్కరణలతో ముందడుగు**
**ఐటి రంగంలో భారత్ బలంగా ఉంది**
**వికసిత్ భారత్ లక్ష్యంతో మోడీ కృషి**
**సిఎం చంద్రబాబు నాయుడు**



**విశాఖపట్నం :** మహిళల భద్రతలో విశాఖ అగ్రస్థానంలో ఉన్నట్లు ఇటీవల సర్వేలో తేలిందని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. వివిధ వ్యాపార ఆలోచనలతో యువత ముందుకొచ్చిందని అన్నారు. విశాఖలో అద్భుత వాతావరణం ఉందని, సముద్రం, అందమైన కొండలు ఉన్నాయని, అరకు కాఫీ కూడా చాలా ప్రసిద్ధి చెందిందని కొనియాడారు. 1991 లో పివి నరసింహారావు ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చారని, రెండో తరం సంస్కరణలను తాను తీసుకువచ్చానని చెప్పారు. ఎపికి చెందిన ఆర్థిక మంత్రి దేశ పురోగతిలో తన వంతు పాత్ర పోషిస్తున్నారని అన్నారు. సరైన సమయంలో సరైన నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ అని ప్రధాని మోడీ 75 వ జన్మదిన శుభాకాంక్షలు చంద్రబాబు తెలియజేశారు. ప్రధాని మోడీ దేశానికి అతి పెద్ద ఆస్తి అని ప్రశంసించారు. గత నాయుకులు టెలికామ్ రంగంలో సంస్కరణలు చేపట్టలేదని, వాజ్ పేయీ హయాంలో టెలికామ్ రంగంలో సంస్కరణలు మొదలయ్యాయని పేర్కొన్నారు. మౌలిక సౌకర్యాల రంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారని, ఐటి రంగంలో భారత్ చాలా బలంగా ఉందని అన్నారు. గణితం, ఆంగ్లంలో ముందుండడం కలిసి వస్తోందని చంద్రబాబు స్పష్టం చేశారు. 2047 నాటికి వికసిత్ భారత్ సాధించడానికి, పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కంకణం కట్టుకుని పనిచేస్తున్నారని చంద్రబాబు నాయుడు అన్నారు. స్వస్థ్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. ఆబిడ్డల ఆరోగ్యం ఏ విధంగా కాపాడాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు- తెలిపారు. ప్రధాని మోదీ 11 ఏళ్ల పాలనలో భారత్ ను 11వ ఆర్థిక వ్యవస్థ నుంచి నాలుగో ఆర్థిక వ్యవస్థకు తీసుకువచ్చారని... 2047 నాటికి నెంబర్ వన్ గా తయారవుతామని స్పష్టం చేశారు. ప్రతి ఇంటికీ ఫైనాన్స్ మినిస్టర్ మహిళలే అని అన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య సమస్యతో కుటుంబం మొత్తం మీద భారం పడుతుందని.. అందుకోసం ప్రతి కుటుంబానికీ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకు వస్తున్నామన్నారు. ఆడబిడ్డలు ఆరోగ్యం కోసం ఈ మెడికల్ క్యాంప్ ప్రారంభించామన్నారు. హెల్తీ వెల్తీ హ్యాపీ సొసైటీ- కోసం పని చేస్తున్నామన్నారు. విశాఖ ప్రజలు మంచి మనషులని చంద్రబాబు కితాబునిచ్చారు. వైజాగ్ సేఫెస్ట్ సిటీ- ఇన్ ఇండియా అని.. దేశంలో మంచి సిటీగా మారుతుందని పేర్కొన్నారు. మహిళలు ప్రతి రోజు ఒక అర గంట .. మన కోసం కేటాయిస్తే ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఆయిల్, షుగర్, ఉప్పు తగ్గిస్తే ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. ఆరోగ్యం కోసం రూ.20వేల కోట్ల ఖర్చు పెడుతున్నామని.. అందరికీ ఇన్సూరెన్స్ ఇచ్చే కార్యక్రమం చేపడుతున్నామని చెప్పుకొచ్చారు. బిల్‌గేట్ ఫౌండేషన్, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సహకారంతో సంజీవని కార్యక్రమాన్ని ప్రవేశపెడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రాబాబు నాయుడు వెల్లడించారు.

## అసైన్డ్ భూములు ఇచ్చిన రైతులకు ఊరట

**పట్టా పేరుతో ప్లాట్లు కేటాయిస్తూ జివో జారీ**

**అమరావతి :** ఏపీ రాజధాని నగర నిర్మాణం కోసం అసైన్డ్ భూములు ఇచ్చిన రైతులకు ఊరట కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ల్యాండ్ పూలింగ్‌లో అసైన్డ్ భూములు అప్పగించిన రైతులకు ఇచ్చే రిటర్నబుల్ ప్లాట్లను అసైన్డ్ కాకుండా పట్టా పేరుతో జారీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. రిటర్నబుల్ ప్లాట్లలో అసైన్డ్ అని ఉండటంతో అవి అమ్ముడు పోవడం లేదని రైతులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఇటీవల జరిగిన మంత్రివర్గం సమావేశంలో ఈ అంశంపై చర్చించిన సీఎం చంద్ర బాబు.. రైతులందరికీ పట్టా పేరిట ప్లాట్లు- ఇవ్వాలని నిర్ణయించారు. దీంతో అవసరమైన మార్పులు చేస్తూ పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ జీవో జారీ చేశారు.

## భార్యపై భర్త దాడి: మహిళా కమిషన్ సీరియస్

**అమరావతి :** ప్రకాశం జిల్లాలో భార్యపై భర్త పైశాచిక దాడిని రాష్ట్ర మహిళా కమిషన్ ఖండించింది. తర్లుపాడు మండలం కలుజువ్వలపాడు ఎస్టీ కాలనీలో జరిగిన ఘటనను తీవ్రంగా పరిగణించింది. ఇలాంటి దురాగతాలను సమూ లంగా నిర్మూలించాలని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. ఈ ఘటనను సుమోటోగా తీసుకోవాలని అధికారులను ఆమె ఆదేశించారు. మహిళలపై దౌర్జన్యాలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలన్నారు.

## నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**నెల్లూరు :** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సంగం మండలం పెరమన వద్ద జాతీయ రహదారిపై కారును టిప్పర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో చిన్నారి సహా ఏడుగురు మృతిచెందారు. రాంగ్ రూట్‌లో టిప్పర్ వేగంగా వచ్చి కారును ఢీకొట్టి కొద్దిదూరం లాక్కెళ్లింది. టిప్పర్ కిందకు కారు వెళ్లడంతో అందులోని మృతదేహాలు నుజ్జునుజ్జయ్యాయి. కారు నెల్లూరు నుంచి కడప వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు, స్థానికులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతుల వివరాలను పోలీసులు సేకరిస్తున్నా రు. నెల్లూరు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మృతుల కుటుంబాలకు సాన-ుభూతి తెలిపారు. సంగం మండలం పెరమన వద్ద ముంబై జాతీయ రహదారిపై ఈఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా దూసుకొచ్చిన ఇసుక టిప్పర్ రాంగ్ రూట్‌లో వెళ్లి కారును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు అక్కడికక్కడే మృత్యువాతపడ్డారు. కారును ఢీకొట్టి ఆపై కొంత దూరం వరకు టిప్పర్ లాక్కెళ్లింది. దీంతో కారు పూర్తిగా నుజ్జునుజ్జు అయ్యింది. మృతుల్లో నలుగురు పురుషులు, ఇద్దరు మహిళలు, ఒక పాప ఉన్నట్లు- తెలుస్తోంది.సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కారు తాళ్లూరు రాధా పేరుపై రిజిస్ట్రేషన్ అయినట్లు- పోలీసులు గుర్తించారు. మృతులు నెల్లూరు జిల్లా కేంద్రంలోని మ-ఁత్తుకూరు గేటు- సమీపంలో గుర్రంవారివీధికి చెందినవారిగా తెలుస్తోంది. మృతుల్లో శేషం శేర(42), శేషం బాలవెంగ(40), తాళ్లూరి రాధా(38), తాళ్లూరి శ్రీనివాసులు (42), తెల్లగుండ్ల లక్ష్మి(40), తెల్లగుండ్ల శ్రీనివాసులు ఉన్నారు. కాగా.. డ్రైవర్ పేరు తెలియాల్సి ఉంది. ఆత్మకూరులో ఒకరిని పరామర్శించేందుకు ప్రభుత్వ వైద్యశాల వద్దకు వెళుతూ ఉండగా ఈ ప్రమాదం జరిగినట్టు- సమాచారం. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.రోడ్డు ప్రమాదంపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆరా తీశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. క్షతగాత్రులకు అత్యవసర వైద్యం అందించాలంటూ మంత్రి ఆదేశాలు జారీ చేశారు. భద్రత చర్యలు చేపట్టాలని రవాణా అధికారులకు మంత్రి సూచనలు చేశారు. నిర్లక్ష్యంగా ఉంటే సహించమని హెచ్చరిస్తూ.. సహాయక చర్యలు తీసుకోవాలని ఫోన్లో అధికారులకు మంత్రి రాంప్రసాద్ ఆదేశించారు. జాతీయ రహదారిపై టిప్పర్ లారీ ఢీకొని పలువురు మరణించిన వార్త తీవ్రంగా కలచివేసిందని మంత్రి మండిపల్లి ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరు రోడ్డు ప్రమాద ఘటనపై రాష్ట్ర రోడ్లు- భవనాలు, పెట్టు-బడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. టిప్పర్ - కారు ఢీకొని పలువురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. మృతుల కుటు-ంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటు-ందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి భరోసా ఇచ్చారు.

## నేటినుంచి అసెంబ్లీ సమావేశాలు

**అమరావతి :** రాష్ట్ర నుంచి అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 9:00 గంటలకు శాసనసభ, 10:00 గంటలకు శాసన మండలి సమావేశాలు మొదలవుతాయి. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి చీఫ్ సెక్రటరీ , డీజీపీతో పాటు- ఇతర కీలక అధికారులు హాజరయ్యారు. అసెంబ్లీ సమావేశాలకు పటిష్ట భద్రతపై చర్చించారు. ఉభయ సభలు ప్రశ్నోత్తరాలతో ప్రారంభం కానున్నాయి. ప్రజలకు సంబంధించిన కీలక అంశాలపై సభ్యులు ప్రశ్నలు వేస్తారు. ప్రశ్నోత్తరాల అనంతరం శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ సమావేశమవుతుంది. సీఎస్, డీజీపీ, ఉన్నతాధికారులతో సమీక్ష ముగిసిన అనంతరం సభ్యులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు- చేయాలని అయ్యన్నపాత్రుడు ఆదేశించారు. ఇదిలావుంటే ఎమ్మెల్యేలంతా అసెంబ్లీకి రావాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కోరారు. తమ తమ ప్రాంత సమస్యల పరిష్కారానికి ఇదో సదావకాశంగా ఎమ్మెల్యేలు తీసుకోవాలని సూచించారు. అయ్యన్న పాత్రుడుగా నాకు గౌరవం ఇమ్మనట్లేదు, కానీ సభాపతి స్థానానికి గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత వైసీపీ ఎమ్మెల్యేలకు ఉందని గుర్తుచేశారు. సభకు వస్తే ప్రజా సమస్యలు చర్చించేందుకు అందరికీ అవకాశం కల్పిస్తానన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకుండా తిరగటం మంచిది కాదని హెచ్చరించారు. ఉదయం బీఏసీ సమావేశంలో సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై నిర్ణయిస్తామని పేర్కొన్నారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో సభ్యులకు సమాధానాలు సకాలంలో చేరాలని అధికారుల్ని ఆదేశించి నట్లు అయ్యన్నపాత్రుడు చెప్పారు. అసెంబ్లీ సమావేశాల్లో సభ్యులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు- చేయాలని సూచించారు. ప్రశ్నోత్తరాల్లో సభ్యులకు సమాధానాలు సకాలంలో చేరాలని ఆదేశించారు. వైకాపా ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకుండా తిరగటం మంచిది కాదని స్పీకర్ అన్నారు.

## 10 లక్షల కోట్ల పెట్టుబడులు

**చంద్రబాబు కృషి వల్లనే పెట్టుబడుల రాక.. యూకేలో లోకేశ్**




**లండన్ :** స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను చేతల్లో చూపిస్తున్నా మని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. యూకేలో బిజినెస్ ఫోరమ్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం చంద్రబాబు వల్లే 15 నెలల్లో ఏపీకి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. క్వాంటమ్ వ్యాలీ, డేటా సిటీలతో ఏపీ రూపురేఖలు మారిపోతాయన్నారు. పరిశ్రమల స్థాపనకు ప్రతిబంధకంగా ఉన్న నిబంధనలను సవరిస్తున్నట్లు- వివరించారు. భారతదేశంలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను ఆర్సెలార్ మిత్తల్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు- చేయబోతోంది. నవంబర్‌లో దీని నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. దేశంలో అతిపెద్ద డేటా సెంటర్ త్వరలో విశాఖపట్నానికి రాబోతోంది. టీసీఎస్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలను రాష్ట్రానికి రప్పించేందుకు మేం ఎకరా 99 పైసలకే భూములు ఇచ్చాం. మా వద్ద కొత్తతరం యువ నాయకత్వం ఉంది. మొత్తం శాసనసభలో 50 శాతం తొలిసారి గెలిచినవారున్నారు. మంత్రివర్గంలోని 25 మందిలో 17 మంది కొత్తవారే. వారందరికీ స్టార్టప్ మైండ్‌సెట్ ఉంది. ఆంధ్రప్రదేశ్ ఒక స్టార్టప్ స్టేట్. మేమంతా రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలన్న తపన, పట్టుదలతో పనిచేస్తున్నాం అన్నారు. దక్షిణాసియాలో తొలి 158 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతికి రాబోతోంది. ప్రధాని మోదీ క్వాంటమ్ మిషన్‌ను ముందుండి నడిపించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. దీని ద్వారా అమరావతిలో అద్భుతమైన ఎకో సిస్టమ్ ఏర్పాటు- కాబోతోంది. విశాఖలో డేటా సిటీ- నిర్మాణం వల్ల అక్కడ కేబుల్స్ ల్యాండ్ అవుతాయి. ముంబయి కన్నా రెట్టింపు సామర్థ్యంతో 1.5 గిగావాట్ల డేటా సెంటర్స్ విశాఖకు రాబోతున్నాయి. రాబోయే మూడేళ్లలో అవి పూర్తవుతాయి. ఇది ఆరంభం మాత్రమే.. ఇంకా ఎన్నో ప్రతిష్ఠాత్మక సంస్థలతో చర్చలు జరుపుతున్నామని లోకేశ్ వివరించారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు

**చర్చించిన మంత్రివర్గ ఉపసంఘం**



**అమరావతి :** బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడమే తమ లక్ష్యమని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంపై చర్చ జరిగిందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత వెల్లడించారు. సచివాలయంలో జరిగిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో మంత్రులు సవిత, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, కొండపల్లి శ్రీనివాస్, వంగలపూడి అనిత పాల్గొన్నారు. ఈ సమావేశ వివరాలను మంత్రులు కొల్లు రవీంద్ర, సవిత వెల్లడించారు. బీసీల రక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించామని, బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడమే తమ లక్ష్యమని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అమలుపై చర్చించామని సవిత పేర్కొన్నారు. బీసీలపై దాడుల నివారించడంపై, వారి రక్షణ కోసం చట్టబద్ధంగా చేయాల్సిన అంశాలపై చర్చించామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో బీసీ నేతలు, ప్రజలను వేధించడమే లక్ష్యంగా అక్రమంగా కేసులు పెట్టారని, బీసీలను గత ప్రభుత్వం దారుణంగా హింసించిందని మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు బీసీలకు రక్షణ కల్పిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారని, వారి మాన ప్రాణాలను, ఆస్తులు కాపాడేందుకు బీసీ రక్షణ చట్టం తెస్తున్నామని కొల్లు రవీంద్ర పేర్కొన్నారు (స॥సుశషు షూశషు॥ ఆ). బీసీల రిజర్వేషన్లను చంద్రబాబు 34 శాతానికి పెంచారని, వైసీపీ ప్రబుత్వం ఆ రిజర్వేషన్‌ను 24 శాతానికి తగ్గించిందని అన్నారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల పునరుద్ధరణకు ఏం చేయాలనే దానిపై చర్చించామని, దీనిపై న్యాయ పరిశీలన చేసి పకడ్బందీ చట్టం తెస్తామని హామీ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే లోపు రిజర్వేషన్లను పెంచే పక్రియను పూర్తి చేయడానికి ప్రయత్నిస్తున్నామన్నారు.

## మిథున్ రెడ్డిని కస్టడీకి అప్పగించండి

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో ఏ4, ఎంపీ మిథున్ రెడ్డిని తమ కస్టడీకి అప్పగించాలంటూ బుధవారం కోర్టులో ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో విచారించేందుకు ఎంపీ మిథున్ రెడ్డిని తమకు ఐదు రోజుల పాటు అప్పగించాలంటూ సిట్ పిటిషన్ దాఖలు చేసింది.

18-09-25 Samayam_Layout 1 9/18/2025 5:13 AM Page 6



# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం సంబరాలు

- త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి
- ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు



**నిజామాబాద్, సెప్టెంబర్ 17 : (సమయం న్యూస్)** నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన ఆయన, జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు. ప్రజాపాలన దినోత్సవం వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, ఆర్.భూపతి రెడ్డి, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నుడా ఛైర్మన్ కేశ వేణు, కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీసీసీబీ ఛైర్మన్ రమేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా శాసన సభ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరణ

- తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్..



**హైదరాబాద్ సెప్టెంబర్17( సమయం న్యూస్) :** ముందుగా రాజ్యాంగ నిర్మాత డా. బీ.ఆర్. అంబేద్కర్, జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళు లర్పించిన సభాపతి ప్రసాద్ కుమార్, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్సీలు..

## సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లో ప్రజాపాలనదినోత్సవ వేడుకలు.





**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 17 సమయం న్యూస్. :** దేశభక్తి వేడుకలో సైబరాబాద్, సైబరాబాద్ కమిషనర్, అవినాష్ మొహంతి, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లో బుధవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు, ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాముఖ్యతను సూచించారు,ఈ కార్యక్రమానికి డాక్టర్ గజారావు భూపల్, ఐపిఎస్, జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్), సైబరాబాద్, డిసిపిఎస్, ఎడిసిపిఎస్, ఎసిపిఎస్, ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మంత్రి సిబ్బంది, గొప్ప ఉత్సాహంతో పాల్గొన్నారు .

# ఊరు ఊరికో జమ్మి చెట్టు.. గుడి గుడికో జమ్మి చెట్టు




**హైదరాబాద్ సెప్టెంబర్17( సమయం న్యూస్).:** తెలంగాణ రాష్ట్ర వృక్షం జమ్మిని ప్రతీ ఊరిలో, ప్రతీ గుడిలో నెలకొల్పాలనే ఉద్దేశ్యంతో గత నాలుగు సంవత్సరాలు గ్రామాల్లో, దేవాలయాల్లో వేలాది జమ్మి మొక్కలు నాటి 5 వ వసంతంలోకి అడుగుపెట్టింది. తెలంగాణ రాష్ట్ర వృక్షం జమ్మిని ప్రతీ ఊరిలో, ప్రతీ గుడిలో నెలకొల్పాలనే ఉద్దేశ్యంతో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దసరా పండుగ సందర్భంగా ఈ కార్యక్రమం లాంఛనంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సభ్యుల ఆధ్వర్యంలోశామీర్పేట్ లోని శ్రీ శంకర గురుకుల వేద పాఠశాల మరియు కీసర లోని శ్రీ గాయత్రి వేద పాఠశాల పిల్లలతో ప్రారంభం అవ్వడం జరిగింది. దీనికి సంబంధించిన పోస్టర్‌ను గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సభ్యులు మరియు వేద పాఠశాల పిల్లల చేతుల మీదుగా ఆవిష్కరించారు...వేదకాలం నుంచి అత్యంత ప్రతిష్ట కలిగిన చెట్టుగా, భక్తి పూర్వకంగా అందరూ పూజించుకునే జమ్మి చెట్లును తెలంగాణ రాష్ట్ర వృక్షంగా ప్రభుత్వం గుర్తించింది. అయితే అనేక కారణాలతో అంతరించిపోతున్న జమ్మి చెట్లను దాని విశిష్టత రీత్యా ప్రతీ ఊరిలో, ప్రతీ గుడిలో ఉండేలా.. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ తరపున ఊరు ఊరుకో జమ్మి చెట్టు - గుడిగుడికో జమ్మి చెట్టు నినాదాన్ని సంతోష్ కుమార్ తీసుకున్నారు.ఈ ఏడాది 10 వేలకు పైగా జమ్మి మొక్కలు సిద్ధం చేశారు.తెలంగాణలో దసరా నాడు జమ్మి చెట్టును పూజించడం ఆచారం. జమ్మి ఆకులను బంధుమిత్రులకు ఇచ్చిపుచ్చుకుని అందరికీ మంచి జరగాలని కోరుకోవటం కూడా ఆనవాయితీ. ఈ ప్రాధాన్యతల దృష్ట్యా రానున్న దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఊరుఊరుకో జమ్మిచెట్టు- గుడిగుడికో జమ్మి చెట్టు కార్యక్రమం మొదలవుతుందని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ టీమ్‌ప్రకటించారు. ఇప్పటికే పది వేలకు పైగా జమ్మి మొక్కలను సిద్దం చేస్తున్నామని, అన్ని గ్రామాలు, గుడులకు వీటిని పంపిణీ చేస్తామన్నారు.

వేద పండితులు మరియు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కాగానే రాష్ట్ర వృక్షంగా జమ్మి చెట్టును ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. వేదకాలం నుంచీ



నిత్య జీవితంలో భాగమైన జమ్మిని ఊరిలో గుడిలో బడిలో భాగస్వామ్యం చేయాలన్న గొప్ప ఆలోచన చేసిన ఎంపీ సంతోష్ కుమార్ కు అభినందనలు తెలిపారు. తమవంతుగా ప్రతీ ప్రాంతంలో జమ్మి మొక్క నాటేలా, రక్షించి పెంచేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సందర్భంగా శ్రీ శంకర్ వేద పాఠశాల గురువు నారాయణ శర్మ మాట్లాడుతూ గ్రీన్ ఇండియా చాలెంజ్ ఆధ్వర్యంలో ప్రతి ఊరిలో, ప్రతి గుడిలో సంతోష్ కూమార్ ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాణాగా జమ్మి చెట్టు నాటడం, గొప్ప విషయం అని అన్నారు. ఒక్కోక్క గ్రహానికి విశేషంగా ఒక్కో సమిద చెట్టుని ఋషులు మనకు అందజేసారని శమీ చెట్టు నవగ్రహాలలో శని దేవుడికి చాలా విషేషమైన చెట్టు అని అన్నారు. ఏడున్నర సంవత్సరాల శనిదోషం పోవాలంటే జెమ్మి చెట్టు నాటడం శనిదేవుని గుడిలో నువ్వులు నూనెలో ధీపం పెట్టడం ద్వారా పోతుందని అన్నారు .ఇది అరుదైన చెట్టు. ఈ చెట్టు సిటీలో ఎక్కడ కనబడదు బి ఆడవిలో మత్రమే కనబడుతుంది. జమ్మి చెట్టు నాటడం ద్వారా దోష నివారణ జరుగుతుంది. సంతోష్ కుమాంవేలాదిగా మొక్కలు నాడడం గొప్ప మిషయము తెలంగాణ ప్రజలందరికి క్షేమ లాభాలు జరగాలని కోరుకున్నారు...

మాజీ ఎంపీ సంతోష్ కుమార్ పిలుపు మేరకు వేద పాఠశాలల్లో జమ్మి చెట్టు నాటడం సంతోషంగా ఉంది.ఇంత మంచి కార్యక్రమం చేపట్టిన మాజీ సంతోష్ కుమార్ కి కీసర మాజీ సర్పంచ్ మాధురీ వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో గ్రీన్ ఇండియా చాలెంజ్ ప్రతినిధులు పాల్గొన్నారు...

# నిరుద్యోగులకు ప్రభుత్వానికి వారధిగా ఉంటా

- నిరుద్యోగులు అధైర్య పడకండి నిరసనలు ధర్నాలు మానుకోండి
- మీ సమస్యలు వినడానికి అవసరమైతే అశోక్ నగర్ చౌరస్తా కి,
- సెంట్రల్ లైబ్రరీకి దిల్సుఖ్నగర్ కి నేనే వస్తా
- గన్ పార్కు వద్ద నిరుద్యోగులతో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు

**హైదరాబాద్ సెప్టెంబర్ 17( సమయం న్యూస్).:** నిరుద్యోగుల ఆహ్వానం మేరకు హైదరాబాదులోని గన్ పార్క్ లో నిరుద్యోగులతో కలిసి అమరవీరుల స్థూపానికి నివాళు లర్పించిన మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు

రాజ్ గోపాల్ రెడ్డి గారి కామెంట్స్...తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరుద్యోగులు పోషించిన పాత్ర



వెలకట్టలేనిది పదేళ్లలో నిరుద్యోగుల కలలు కల్లలుగానే మిగిలిపోయాయి పదేళ్ల పాలనలో ఒక గ్రూప్ వన్ కూడా వేయలేకపోయారు టిఆర్ఎస్ పాలన కుటుంబ పాలనగా కొనసాగి అవినీతిమయంగా మారి దోచుకుని అప్పులపాలు చేశారు తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన ఏ ఒక్కరికి న్యాయం జరగలేదు తెలంగాణ యు-ువత కేసీఆర్ని ఫామ్ హౌస్ కు పంపించడానికి పోషించిన పాత్ర అమోఘమైనది ప్రజా ప్రభుత్వం వచ్చాక 50 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం నిరుద్యోగులకు అండగా ఉంటా అధైర్య పడకండి చిన్నాభిన్నమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దే ప్రయత్నం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం ఇది ప్రజల ప్రభుత్వం సెప్టెంబర్ 17ను కూడా ప్రజా పాలన దినోత్సవం గా జరుపుకుంటున్నాం

సోనియాగాంధీ కలలు కన్న తెలంగాణ రాష్ట్రం పదేండ్ల కాలంలో సహకారం కాలేదు

రాబోయే రోజుల్లో మీ అందరికీ ఉద్యోగాలు వస్తాయి

ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం అనేది సాధ్యమయ్యే పని కాదు అయినా ప్రభుత్వ ఉద్యోగాల తో పాటు చదువుకున్న యువత తమ కాళ్ళ మీద నిలబడేలా ఉపాధి మార్గాలు చూపిస్తాం మీకు న్యాయం జరిగే వరకూ మీ సమస్యలను ముఖ్యమంత్రి గారి దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా ప్రభుత్వానికి నిరుద్యోగులకు మధ్య వారధిగా పని చేస్తా నిరుద్యోగులకు ధైర్యం చెప్పడానికి ఇక్కడికి వచ్చా... నిరుద్యోగులు అధైర్య పడకండి మీ సమస్యలు వినడానికి అవసరమైతే సెంట్రల్ లైబ్రరీ కి, అశోక్ నగర్ చౌరస్తా కి, దిల్సుఖ్నగర్ కి వస్తా... నిరసనలు నిర్బంధాలు ధర్నాలు అవసరం లేదు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం మీ సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా..

# రాజీవ్ గృహకల్ప లబ్ధిదారులకు తప్పుడు వాగ్దానాలు ఇచ్చే నాయకులపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు.

- అక్రమ నిర్మాణాలను కూల్చివేయడానికి హైకోర్టులో కేసు వేయాలి.

**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 17 సమయం న్యూస్ :**

ప్రభుత్వ రాజీవ్ గృహకల్ప లబ్ధిదారులకు తప్పుడు వాగ్దానాలు ఇచ్చి అక్రమ నిర్మాణాలు చేపట్టడం జరిగితే, ఆ వ్యక్తిపై కింది చర్యలు తీసుకోవచ్చు:

అక్రమ నిర్మాణాల సీజ్, కూల్చివేత – జీహెచ్ఎంసీ వంటి సంబంధిత మున్సిపల్ శాఖలు అనుమతి లేకుండా ఉండే లేదా అనుమతికి భిన్నంగా నిర్మించబడిన భవనాలను సీజ్ చేయవచ్చు. వీటిని కూల్చివేత చర్యలు కూడా తీసుకోవచ్చు. ఈ చర్యల కోసం షోకాజ్ నోటీసులు ఇవ్వడం కూడా జరగవచ్చు.న్యాయాలను ఉల్లంఘించడం పై విదేశ్య చర్యలు – అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి (మోసపూరిత వాగ్దానంతో) అనుమతి పొందినట్లయితే, అది తనిఖీలు, నేర శిక్ష చర్యలకు దారితీస్తుంది. ఇది మున్సిపల్ లేదా రాష్ట్ర పాలనా చట్టాల క్రింద జరగాల్సిన ప్రక్రియ.ఫిర్యాదు చేయడం – అక్రమ నిర్మాణాలపై ఎవరు అయినా స్థానిక అధికారులకు, జీహెచ్ఎంసీ, రాష్ట్ర హైకోర్టు హక్కుల కమిషన్ వంటి విభాగాలకు ఫిర్యాదు చేయవచ్చు.ప్రశ్నించిన వ్యక్తిపై దర్యాప్తు, పేర్కొన్న నష్టం పరిహారం – ప్రభుత్వ భూలో అక్రమంగా నిర్మాణాలు చేయించుకుని ప్రజలకు నష్టం కలిగిస్తే, బాధితులు సంబంధిత అధికారులకు కాలక్షేపం లేకుండా ఫిర్యాదు చేసి, న్యాయపరమైన ఉపాయాలు కన్విన్ చేయొచ్చు.ఈ చర్యలు రాజీవ్ గృహకల్పల నుండి లబ్ధి పొందిన వ్యక్తుల హక్కులను రక్షించేందుకు, ప్రభుత్వ పథకాలకు వ్యతిరేకంగా జరిగిన అక్రమాలు పట్ల






కఠినంగా ఉండేందుకు ముఖ్యమైనవి.అందుకుగాను, తప్పుడు వాగ్దానాలు ఇచ్చిన, అక్రమ నిర్మాణాలు చేపట్టిన వ్యక్తిపై సంబంధిత మున్సిపల్ శాఖకు ఫిర్యాదు చేసి, వారు దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవటం సముచితం. అవసరమైతే, న్యాయ మార్గంలో కూడ ఫిర్యాదులు చేయవచ్చు.ఇలా చర్యలు తీసుకుంటే భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలు తగ్గ బాధితులకు న్యాయం కనబడచ్చు.ఈ వివరాలు సమకాలీన ప్రభుత్వ, మున్సిపల్, హైకోర్టు ఉత్తర్వుల ఆధారంగా చెప్పబడుతున్నాయి.

# యూరియా లొల్లి రాష్ట్ర ప్రభుత్వం మీదకి తెచ్చిన కేంద్ర ప్రభుత్వం

- అసలే అప్పులు...
- ఆపై రైతులతో ఆందోళనలు చేయిస్తున్న కేంద్రం.
- ఇదేం తీరు నాయనా...?



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 17 సమయం న్యూస్. :** తెలంగాణ జిల్లాలలో యూరియా కోసం అన్నదాతలు రాత్రింబవాళ్లు పడిగాపులు కాస్తున్న విషయం విధితమే, కానీ కేంద్ర ప్రభుత్వం చేసే పనిని రాష్ట్ర ప్రభుత్వంపై వేయడంతో నేను భారంగా మారింది, గత తెలంగాణ ప్రభుత్వం కోట్లాది రూపాయల అప్పులు రాష్ట్ర ప్రభుత్వంపై పడవేసి జారుకున్న విషయం తెలిసిందే. అన్నీ తెలిసిన కూడా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పైకి రైతులను ఉష గోల్పడంతో రైతన్నలకు తెలియక రాష్ట్ర ప్రభుత్వం యూరియా ఆపివేసిందని భావిస్తున్నారు, ఇలాంటి దుష్ప్రభావాలు కేంద్ర ప్రభుత్వం విడనాడి అన్నం పెట్టే అన్నదాతలకు సకాలంలో యూరియా పంపిణీ చేయాలని అన్నదాతలు విజ్ఞప్తి చేస్తున్నారు,

**మంత్రి కిషన్ రెడ్డి పట్టించుకున్న పాపాన పోలేదు...**

యూరియా కోసం రైతులు అల్లాడుతున్న మంత్రి కిషన్ రెడ్డి ముక్కు మీద వేలేసుకుంటున్నారు. కేంద్ర మంత్రిగా ఉండి కనీసం తెలంగాణ ప్రజల సమస్యలను నీటి వరకు తీర్చాడు అన్న దాఖలాలే కనిపించడం లేదు. ఇలాంటి సందర్భాలలో రైతులను ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం తప్పించుకొని తిరుగుతున్న బిజెపి ఎంపీలు చూసి చూడనట్లు వ్యవహరించడం సమంజసం కాదని సర్వత్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం





తో పాటు బిజెపి ఎంపీలు స్పందించి రైతులకు యూరియా సరఫరా చేయాలని తెలంగాణ ప్రజలు కోరుతున్నారు

# ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 17 :** బుధవారం రోజు భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా గజ్వేల్ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్బిజెపి ప్రధాన కార్యదర్శులు బారు అరవింద్ ఇప్ప స్వామి అధ్వర్యంలో మండల పరిధిలోని ప్రముఖ క్షేత్రం దిలాల్పూర్ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేరుమీద అర్చన చేయించడం జరిగింది తదనంతరం అహ్మీపూర్ గ్రామంలోని పిహెచ్సి సెంటర్లో పేషంట్లకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా 75 సం లు పూర్తి చేసుకున్న సందర్భంగా అర్చన చేపియడం జరిగింది గజ్వేల్ లోని కోలాభిరామ్ గార్డెన్లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది అని 100సం లో పాటు ఆయురారోగ్యాల తో ఉండాలి అని ప్రపంచ దేశాలు




భారతదేశం వైపు చూసెలా చేసిన కలియూగ కరుణజన్ముడు అని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ బిజెపి సీనియర్ నాయకులు నందన్ గౌడ్ పట్టణ అధ్యక్షులు మనోహర్ యాదవ్ పట్టణ ప్రధాన కార్యదర్శులు నాయిని సందీప్ మదుగురి నరసింహ మండల ముఖ్య నాయకులు మండల బిజెపి సీనియర్ నాయకులు మండల పది అధికారులు బుతు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న నేరాలపై "షీ" టీమ్ పోలీసుల అవగాహన కార్యక్రమం

- వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణరెడ్డి (IPS)
- మరియు పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశానుసారం






వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం దోమ మండల పోలీస్ స్టేషన్ పరిధి లోని దోమ జెడ్. పి. హెచ్. ఎస్. పాఠశాల లో పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ నర్సిములు,దోమ ఎస్సై వసంత్ కుమార్ జాదవ్, విద్యార్థినీ,లకు అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.మహిళ పై జరుగుతున్న నేరాలు.నిర్భయ చట్టం, POCSO Act గురించి. 100డయాల్, "షీ" టీమ్ నం -181. సీసీ కేమెరాలు.బాల్య వివాహాలు.బాల కార్మిక వ్యవస్థ.కమ్యూనిటీ పోలిసింగ్.మానవ అక్రమ రవాణా.మద్యపాన నిషేధం.బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాలు.గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం. Cyber crimes No:1930 పై అవగాహన.వివిధ అంశాలపై విద్యార్థిని లకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్. పి .హెచ్. ఎస్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు అంజయ్య, అధ్యాపక బృందం, విద్యార్థినిలు,మరియు "షీ" టీమ్ సభ్యులు బి.సావిత్రి పాల్గొన్నారు.

## "మాతృ వందన కార్యక్రమానికి విశేష స్పందన"

- డాక్టర్ ప్రణయ్ రాజ్. వైద్యాధికారి. అహ్మదీ పూర్.




**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 17 :** సిద్దిపేట గజ్వేల్ మండలం.అహ్మదీ పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో "స్వస్థ నారి స్వశక్తి పరివార్"కేంద్ర ప్రభుత్వము తలపెట్టిన ప్రధానమంత్రి మాతృ వందన పథకం క్రింద ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబ కార్యక్రమం లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అహ్మదిపూర్ గ్రామంలో మహిళల కోసం ప్రత్యేకమైన వైద్య శిబిరం ఏర్పాటు చేయబడింది. ప్రధానంగా డాక్టర్ సుమన్. జనరల్ మెడిసిన్. స్పెషలిస్ట్ ద్వారా వైద్య సేవలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలకు బిపి, షుగర్ , నోటి, రొమ్ము, గర్భాశయం ముఖద్వారా క్యాన్సర్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు పరీక్షలు, రక్షహీనత పరీక్షలు, టెలి మానస్ సేవలు, సీకల్ సెల్ ఎనీమియా వంటి పరీక్షలను నిర్వహించడం జరిగింది ఇందులో సుమారు 108 మంది గర్భిణీ స్త్రీలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రణయ్ రాజ్. జనరల్ మెడిసిన్ స్పెషలిస్టు డాక్టర్ సుమన్ . ఎం. పి. హెచ్ .ఈ. ఓ. సత్యనారాయణ రెడ్డి పీ. హెచ్.ఎన్ . రోజులిన్ హెల్త్ సూపర్వైజర్ శోభారాణి,ఫార్మసి ఆఫీసర్ రుతు ప్రమీల, నర్సింగ్ ఆఫీసర్ మాధవిస్థానిక ఏఎన్ఎం ప్రభావతి. మరియు ఆశా కార్యకర్తలు అరుణ ,స్వప్న, స్వరూప ,రాణి, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## రాహుల్ ప్రియాంక గాంధీ సేన రాష్ట్ర జిల్లాస్థాయి పలు పదవుల భర్తీ




**హైదరాబాద్ , సెప్టెంబర్ 17 : ( సమయం న్యూస్ )** కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు ఎంపీ రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా ఆవిర్భవించిన రాహుల్ ప్రియాంక గాంధీ సేన రాష్ట్ర జిల్లా స్థాయి పలు పదవులను భర్తీ చేశారు. ఫిరోజ్ అమీనా ఖాన్ , షేక్ ఇబ్రహీం పటేల్ లను రాహుల్ ప్రియాంక గాంధీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా షేక్. గౌస్ పాషా, చాంద్ పాషా, నామ్ సింగ్ లను జాయింట్ సెక్రటరీలుగా , ఎల్బీనగర్ డివిజన్ అధ్యక్షురాలిగా జెబి. లక్ష్మీ , ఎన్ఆర్ఐ కన్వీనర్ గా మొహమ్మద్ రియాజ్ లను నియమించారు. మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా మాదాసు రమేష్ , మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా రజాక్ లతోపాటు మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం అధ్యక్షుడిగా జాటోతు వీరయ్యను ఎంపిక చేశారు. బేగంపేట బి పాటి గట్ట కాలనీ లోని రాహుల్ ప్రియాంక గాంధీ సేన ప్రధాన కార్యాలయంలో వీరందరికీ నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాహుల్ ప్రియాంక గాంధీ సేన రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మహమ్మద్ ఫయాజ్ , గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు ఎండి. జావిద్ , ఉస్మానియా ప్రొఫెసర్ ఎండీ. అన్సారి తదితరులు పాల్గొన్నారు.

## నేరేడ్మెట్లో ప్రజాపాలన దినోత్సవం



**నేరేడ్మేట్, సెప్టెంబర్ 17:** నేరేడ్మెట్ చౌరస్తాలో బుధవారం ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది. ఈ మేరకు మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఎస్. ఆర్. ప్రసాద్, ఇంద్ర చంద్రశేఖర్, గోకుల్ చిత్ర పాల్గొన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు పి. చంద్రశేఖర్, డివిజనల్ అధ్యక్షుడు చిర్రా రాజలింగం, మహిళా అధ్యక్షురాలు ప్రభ, జనరల్ సెక్రటరీ సుధారాణి, కుట్టి శ్రీనివాస్ యాదవ్, నారాయణరెడ్డి, మహేష్, శంకర్, చెన్నారెడ్డి, రాజు, అజయ్, భాష, పాస్టర్ రాజు, సోషల్ మీడియా ఇన్చార్జ్ కృష్ణ, సప్తగిరి కాలనీ ప్రతినిధులు కృష్ణ, మైధిలి, మల్లిక, కోటేశ్వరి, విజయలక్ష్మి, ప్రీతి, కవిత, లక్ష్మి, జై జై నగర్ బాల, రాజేష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**-తహసిల్దార్ విజయ్ కుమార్..**



**పూడూర్ మండలం, సెప్టెంబర్,17-09(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా పూడూర్ మండల కేంద్రంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా పూడూర్ మండల కేంద్రంలో ఈరోజు జరిగిన వేడుకలలో తమ సిబ్బంది తో కలిసి తహసిల్దార్ కార్యాలయం లోని ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించిన తహసిల్దార్ బి. విజయ్ కుమార్.

## ప్రపంచ సృష్టి కర్త విశ్వకర్మ

- కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు NC. సంతోష్



**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 17:** R&R జర్నలిస్ట్ కాలనీ లో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామీ దేవాలయ కమిటీ అధ్యక్షులు కొక్కొండ శ్రీనివాసచారీ, ఉపాధ్యక్షులు గడియారం స్వామీ చారీ , ప్రధాన కార్యదర్శి అరునోజీ. లక్ష్మి నర్సింహా చారీ , కోశాధికారి గడియారం నాగరాజు చారీ, ప్రచార కార్యదర్శి అరునోజీ. శ్రీనివాస చారీ మరియు కమిటీ సభ్యులు ధర్మయ్య, వెంకటేష్ చారీ, విట్టలా చారీ మరియు ఇతరుల ఆధ్వర్యంలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు ఏర్పాటు చేసారు, కార్యక్రమంలో పాల్గొన్న NC సంతోష్ మాట్లాడుతూ కమిటీ సభ్యులకు విశ్వకర్మ అంశతో ప్రపంచ అభివృద్ధిలో భాగస్వామి అయినా ప్రతి ఒక్కరికి పెరు పేరున హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో ఉత్తనూర్ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ సమైక్య దినోత్సవ కార్యక్రమం



**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 17 :** జాతీయ సమైక్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు గజ్వేల్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరారాచరిక పోకడల నుండి ప్రజాస్వామ్య పాలన వైపు కదిలి సువిశాలమైన భారతదేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజు అని,ఆపరేషన్ పోలో పేరిట పోలీస్ యాక్షన్ చేపట్టి సర్దార్ వల్లభాయ్ పటేల్ ధైర్యసహసాలతో భారత సైన్యం సైన్యం చేతిలో నిజాం నవాబ్ మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ 1948 సెప్టెంబర్ 17న లొంగిపోవడంతో తెలంగాణకు స్వతంత్రం వచ్చిందని అన్నారు.రాచరికపు నీడను అడ్డుపెట్టుకొని భూస్వాములు, పెత్తందారులు చేసిన అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజలంతా పోరాటం చేశారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా 1942 లో సాయుధ రైతాంగ పోరాటం మొదలైంది. తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తికి రైతాంగ సాయుధ పోరాటం ఒక ఉదాహరణ. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అడ్డ ఉద్యమాల గడ్డగా నిలిచింది కెసిఆర్ గారి పాలనలో ప్రజలకు సుపరిపాలన అందిస్తే ఇప్పుడున్న రేవంత్ రెడ్డి పాలన ప్రజా వ్యతిరేకత పాలను అందిస్తున్నారు. త్వరలోనే కాంగ్రెస్ పాలనకు ప్రజలు చరమగీతం పాడుతారు అని అన్నారు. తెలంగాణ లో ప్రజా పాలన కాదు రాజరిక పాలన నడుస్తుంది అని అన్నారు. నిజం నిరంకుశత్వానికి చరమగీతం పాడి తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ స్వతంత్రాలను సాధించిన అమరవీరులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ nc రాజమౌళి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి తాజా మాజీ కౌన్సిలర్ వంటరు గోపాల్ రెడ్డి బాలమణి శ్రీనివాస్ రెడ్డి ఉప్పల మెట్టయ్య మరికంటి కనకయ్య మల్లేశం తాజా మాజీ జెడ్పిటిసి పంగమల్లేశం బిఆర్ఎస్ నాయకులు రాచకొండ శ్రీనివాస్ వెంకటేశం కుమ్మరపోచయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మియాపూర్ లో గోశాలను కూల్చిన హైడ్రా మండిపడుతున్న హిందూధార్మిక సంస్థలు





**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 17 సమయం న్యూస్ :** మియాపూర్ డైనమిక్ కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న గోశాలను బుధవారం హైడ్రా సిబ్బంది కూల్చివేశారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కాలనీలోని ఎమినిటీస్ స్థలంలో ఏర్పాటు చేసిన ఓ గోశాలను నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారని హైడ్రా అధికారులు కూల్చివేసినట్లు కాలనీవాసులు తెలిపారు. హైడ్రా వ్యవహారాన్ని పలు హిందూ ధార్మిక సంస్థలు తీవ్రంగా ఖండించాయి. ఓవైసీ సోదరులు చెరువు నడిబొడ్డున కళాశాల నిర్మించుకొని దందా చేస్తుంటే బీరాలు పలికిన హైడ్రా కమిషనర్ గోమాతలు ఆశ్రయం పొందుతున్న కేంద్రాలను కూల్చివేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ప్రత్యామ్నాయ మార్గాలు చూపకుండా నిర్మాణాలు కూల్చివేయడం అమానుషమన్నారు. దేవాలయాన్ని ఆనుకొని ఏర్పాటైన గోశాలను ఎలా కూలుస్తారని, రోడ్డున పడ్డ గోమాతల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. మరో వర్గం వారి వ్యాపార కేంద్రాలను వదిలేసిన హైడ్రా హిందువుల ఆధ్యాత్మిక కేంద్రాలను టార్గెట్ చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. గోశాలల విషయంలో హైడ్రా పునరాలోచించుకోవాలని హితవు పలికారు.

# వర్గల్ మండల ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన వంటేరు ప్రతాపరెడ్డి



**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 17 :** వర్గల్ మండల తాజా మాజీ ఎంపీపీ రమేష్ గౌడ్ తండ్రి నర్సాగౌడ్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి వర్గల్ మండలంలోని మజీద్ పల్లి గ్రామంలో నర్సాగౌడ్ భౌతికకాయానికి పూలమాలవేసి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని కోరుకున్నారు అనంతరం మాజీ ఎంపీపీ రమేష్ గౌడ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ ధైర్యంగా ఉండాలని చెప్పి మనోధైర్యాన్ని కల్పించారు వారి వెంట వర్గల్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, జిల్లా యువజన అధ్యక్షుడు దేవగనిక నాగరాజు, స్థానిక సర్పంచ్ శివరాములు, మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు పూదరి యాదగిరి గౌడ్, నర్సింలు, నాయకులు గ్రామస్తులు తదితరులున్నారు

# ఎర్రజెండా పోరాటం ఫలితంగానే హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనం

- తెలంగాణ సాయుధ పోరాటం
- దోపిడీ వ్యతిరేక వర్గ పోరాటం
- సిపిఐ ఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య



**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 17 :** భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య అన్నారు. సిపిఎం పార్టీ గజ్వేల్ మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభను నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని నైజాం సర్కార్ కు వ్యతిరేకంగా 1946 నుండి 1951 వరకు సాయుధ రైతాంగ పోరాటం తెలంగాణ ప్రాంతంలో నిర్వహించడం జరిగిందని అన్నారు నీ బాంచన్ దోర కాళ్ళు మొక్కుతా అన్న సాధారణ ప్రజలు తుపాకులు ఎక్కిపెట్టి, గుత్పలు, గొడ్డడ్లు, కొడవళ్లు, కారంపొడితో స్త్రీ పురుషులు భేదం లేకుండా ఉద్యమాలు నిర్వహించారని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం 3000 గ్రామాల్లో పది లక్షల ఎకరాల భూములను పంచి, గ్రామ స్వరాజ్యాలు ఏర్పాటు చేశయని, 4000 మంది సాయుధ పోరాటంలో అమరులయ్యారని అన్నారు. జనగామ తాలుకలో విష్ణురు రామచంద్రారెడ్డి 1,50,000 ఎకరాల భూములు, సూర్యాపేటలో జెన్నా ప్రతాపరెడ్డి లక్ష ఎకరాల భూములు కలిగి ఉన్నాడని అన్నారు ఖమ్మం తాలూకాలో 1 లక్ష ఎకరాల దొర కలిగి ఉన్నాడని, వారి భూమిలో ప్రజలందరూ వెట్టిచాకిరి చేస్తూ ఇతర వృత్తి వాళ్ళు ఉత్తి పనులు ఉచితంగా చేస్తూ, మహిళని సైతం దొర బిడ్డలతో పాటు అత్తవారింట్లకు పంపే వారిని అన్నారు వివిధ రూపాల్లో వేధింపులకు గురి చేశారని అన్నారు తెలంగాణలో నైజాం మీరు ఉస్మాన్ అలీ ఖాన్ మద్దతుగా గ్రామాలలో పటేల్ పట్వారిలు అండగా ఉంటూ ప్రజల నుండి పన్నులు వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడడం జరిగిందని అన్నారు. ప్రభువు ముస్లిం అయినా షేక్ బందగి, మద్దుమ్ మొయినుద్దీన్, సోయబుల్లాఖాన్ లాంటి ముస్లిం ఉద్యమకారులు, గ్రామాల్లో పేడించిన విష్ణు రామచంద్రారెడ్డి కి జెన్న ప్రతాపరెడ్డికి వ్యతిరేకంగా వ్యతిరేకంగా భీమ్ రెడ్డి నరసింహారెడ్డి మల్లు స్వరాజ్యం, పుచ్చలపల్లి సుందరయ్య, రావి నారాయణరెడ్డి బద్దం ఎల్లారెడ్డి ఆరుట్ల కమలాదేవి ఆరుట్ల రామచంద్రారెడ్డి అనేకమంది వీరులు తమ జీవితాలను త్యాగం చేస్తూ ప్రజల కోసం అంకితం చేశారని అన్నారు, కడివెండిలో దొడ్డి కొమరయ్యను ఊరిగింపు చేస్తుండగా కాల్చి చంపడం జరిగిందని, చాకలి ఐలమ్మ తన వరి ధాన్యాన్ని ఇంటికి చేర్చడం కోసం సంఘం నాయకత్వంలో ఉద్యమం నిర్వహించి కాపాడుతుందని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం ఆంధ్ర మహాసభ పేరుతో గ్రామ గ్రామాన సభలు నిర్వహిస్తూ ప్రజలు చైతన్యం చేసిందని అన్నారు. దానికి నాయకత్వం వహించింది ఎర్రజెండా కమ్యూనిస్టులు మాత్రమేనని అన్నారు. సాయుధ పోరాటానికి సంబంధం లేని వ్యక్తులు, తెలంగాణ పోరాటానికి, స్వాతంత్ర పోరాటానికి సంబంధం లేని వ్యక్తులు వాస్తవాలు తప్పుగా చిత్రీకరిస్తూ ప్రజల్ని మోసం చేస్తున్నారని అన్నారు. సాయుధ పోరాటం కులమత పోరాటం కాదని వర్గ పోరాటం మాత్రమేనని అన్నారు. ఎర్రజెండా పోరాట ఫలితంగా భారతదేశంలో తెలంగాణ ప్రాంతం విలీనమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు సందీటి రంగారెడ్డి బండ్ల స్వామి రాజు ప్రవీణ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు

# చరిత్రలో సెప్టెంబర్ 17వ తేదీ ప్రసిద్ధమైనది.

- బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్.



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 17 సమయం న్యూస్ .:** చేతివృత్తులవారు విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని బుధవారం హైదరాబాద్ సంస్థానం నిజం క్రూరపాలన, రజాకార్ల అరాచకాల నుండి విముక్తి పొందింది ,తన జీవితాన్ని దేశ సేవకు, ప్రజాసేవకు అంకితం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం కావడం మనందరి అదృష్టంగా భావించాలి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ,నియోజకవర్గ ఇన్చార్జి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే - రవికుమార్ యాదవ్తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవ సందర్భంగా రాష్ట్ర పార్టీ సూచన మేరకు నియోజవర్గంలో కొండాపూర్ డివిజన్ అంజయ్య నగర్, బంజారా బస్తీలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ గారిని స్మరించుకుంటూ జెండావిష్కరించి సికింద్రాబాద్ పెరేడ్ మైదానంలో ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభకు బయలుదేరడం జరిగిందిఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ,నిజం కబంధహస్తాల నుండి హైదరాబాద్ సంస్థానం విముక్తి పొందిన రోజును తెలంగాణ విమోచన దినోత్సవం గా జరుపుకుంటాము 1947 ఆగస్టు 15 నాడు భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ అప్పటి హైదరాబాద్ సంస్థానం రాజు అయిన మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ తాను స్వతంత్రుడిగా ప్రకటించుకుని భారతదేశంలో కలవకుండా పరిపాలన కొనసాగించాడు. సంస్థానం లోని ప్రజలు భారతదేశంలో కలవాలని కోరుకున్నారు. దొరల పెట్టి చాకిరిలో గ్రామీణ ప్రాణజానిక మగ్గిపోతుంటే నిజాం అండతో రజాకర్లు చెలరేగిపోయారు. ప్రజల మాన ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. ప్రజలను దోచుకుని హత్యాకాండలు కొనసాగించారు. రజాకర్ల నాయకుడు కాశీం రాజ్వి సంస్థానంలోని ప్రజలను దోచుకొని అడ్డు వచ్చిన వారిని అంతముందించాడు. హైదరాబాద్ సంస్థానంలో జరుగుతున్న అరాచకాలకు ముగింపు పలకాలని అప్పటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో పేరిట సెప్టెంబర్ 13 న భారత సైన్యం హైదరాబాద్ సంస్థానాన్ని చుట్టుముట్టింది. సెప్టెంబర్ 17 నాడు నిజాం నవాబు లొంగుబాటు ప్రకటన తర్వాత హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కాబడింది. అందుకే సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్ కురుమ ,రాధాకృష్ణ యాదవ్, అరవింద్, ఆంజనేయులు సాగర్, మహేష్ యాదవ్,పద్మ, సరోజ రెడ్డి మేరీ, రవి నాయక్, సంజీవ్, సురేష్ యాదవ్, ఆత్మరావ్, పవన్, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**పటాన్ చెరు, గుమ్మడిదల, సెప్టెంబర్ 17,(సమయం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల



మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీ, దోమడుగులో విశ్వకర్మ జయంతి వేడుకలు,యజ్ఞ హోమాలను విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి హాజరై, విశ్వకర్మ సమాజ అభివృద్ధికి చేయూతనిచ్చేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు. గోవర్ధన్ రెడ్డి అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆధ్యాత్మిక ప్రవచనకర్త బ్రహ్మం, అభి శెట్టి రాజశేఖర్, వెంకటేష్, కే రవీంద్ర చారి, ఆంజనేయులు చారి, లక్ష్మణ్ చారి, దామోదర్ చారి సత్యనారాయణ చారి, బ్రహ్మాచారి, శంకర్ చారి,భాస్కర్ చారి, పద్మాచారి, బాల చారి, రామచందర్ చారి, వెంకటేష్ చారి, నగేష్ చారి,మల్లేష్ చారి,రమేష్ చారి, యాదాకిషన్, గ్రామ పెద్దలు, విశ్వకర్మ సంఘ సభ్యులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు .


# బిజెపి నాయకుల ఆధ్వర్యంలో కేజీబీవీలో ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు.



**రాయపోల్, సెప్టెంబర్17:** ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు కేజీబీవీ పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు మంకిడి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా కేకు కట్ చేసి స్వీట్లు,పండ్లూ పంపిణి చేశారు. విద్యార్థులు ప్రధాని మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వామి విద్యార్థులకు మోడీ జీవిత విశేషాలు వివరించి,మోడీ దేశ అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని గుర్తుచేశారు. విద్యార్థులు ప్రధాని ఆరోగ్యంగా ఉండి దేశానికి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు వెంకట్ గౌడ్, నాయకులు భాస్కర్ రెడ్డి,స్వామి,రాజిరెడ్డి,గణేష్,నవీన్, సమరెందర్ రెడ్డి ఉపాధ్యాయిరాలులు తదితరులు ఉన్నారు.

# తీన్మార్ మల్లన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీకి మద్దతు

**● బీసీ ఐక్యవేదిక రాష్ట్రఅధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్**



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 17 సమయం న్యూస్ .:** తీన్మార్ మల్లన్న పార్టీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆవిర్భావ సమావేశానికి బీసీ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బుధవారం బంజారాహిల్స్ తాజ్ కృష్ణ హెూటల్ బ్యాంకేట్హాల్లో తీన్మార్ మల్లన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీకి మద్దతు పలికారు, ఆవిర్భావ సభలో పాల్గొని తెలంగాణ బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్రర్ యాదవ్ బృందం సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది. మొదటగా మేధావుల ఆశీర్వాదం తీసుకున్న తీన్మార్ మల్లన్న ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్స్ మేధావ బృందం బిజెపి పార్టీలో ఉన్న మేధావులు అనేకమంది ఉద్యమకారులు తమ తమ ప్రసంగంలో బీసీలకు జరుగుతున్న అన్యాయానికి ఏకరు పెట్టడం జరిగింది. స్వాతంత్రం వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత కూడా బీసీలకు బానిసలుగానే జెండాలు మోసేవారిగానే జై కొట్టే కార్యకర్తలు గాని ఉంచడం జరుగుతుందని అనేక మంది మేధావులు పేర్కొనడం జరిగింది. గ్రామస్థాయి నుండి సర్పంచ్ ఎమ్మెల్యే ఎంపీ స్థాయి వరకు కూడా అగ్రవర్ణాలే అధికారం అడ్డం పెట్టుకొని బీసీలకు ఏక మొత్తంగా అన్యాయం చేస్తూనే ఉన్నారు భూములు వాళ్ల దగ్గరే డబ్బులు వాళ్ళ దగ్గరే అన్ని విధాల విద్య ఉద్యోగం ఎక్కడ చూసినా వైద్యంలో కూడా పేదలు అన్యాలకు గురి కావడం జరుగుతుంది. లక్షల్లో కార్పొరేట్ ఆసుపత్రి ఖర్చులు భరించలేని స్థితిలో పిట్టల లాగా రాలిపోతున్నారు. అదేవిధంగా బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని బహుజన సమాజం ఎదిరించాలని వాళ్లకు ఉన్న రిజర్వేషన్ ప్రకారం మనం వాళ్ళకు ఇస్తూనే ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలను కలుపుకొని అధికారమే ముఖ్యంగా పోరాటం చేద్దామని తెలంగాణ రాష్ట్రాన్ని హస్తగతం చేసుకొని అధికారం గెలిచి నిలిచి మనమే ముందుందామని మేధావులందరి పేర్కొనడం జరిగింది. బీసీలకు 56 శాతం ఉన్నను అన్ని అన్యాయం జరుగుతుందని సహించలేని తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ పెట్టడం సమంజసమే అని తీన్మార్ మల్లన్న పెట్టే రాజ్యాధికారం పార్టీకి అందరూ మద్దతు పలకడం చప్పట్ల ద్వారా జై కొట్టడం విశేషం. తీన్మార్ మల్లన్న పార్టీ ఆవిర్భావ సభలో పాల్గొని జెండా ఆవిష్కరణ లోగోను ఆవిష్కరించడమే కాకుండా ఉద్యమ నాయకుడు బిసి అధ్యుడు నారగోని గౌడ్ ద్వారా ఈ పార్టీ యొక్క సిద్ధాంతాన్ని సభను ఉద్దేశించి చెప్పడం జరిగింది తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ మొదటగా తన తండ్రి పాదాలకు నమస్కరిస్తూ అదేవిధంగా వేదికనలంకరించిన మేధావులు పెద్దలు అందరికీ పాదాభివందనం చేస్తూ పార్టీని ఆవిర్భవించినట్టు ప్రకటించడం జరిగింది. మేధావులు పెద్దలు పత్రికా విలేకరులు దాదాపుగా హైదరాబాద్ చుట్టూ ఉన్న అన్ని జిల్లాల నుండి కార్యకర్తలు అభిమానులు బీసీ నాయకులు సంఘాలు కుల సంఘాలు అందరూ పాల్గొనడం జరిగింది. 33 జిల్లాలు ప్రతి జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న తీన్మార్ మల్లన్న జేఏసీ యొక్క కన్వీనర్లు కార్యవర్గాలు పాల్గొని ఆవిర్భావ సభను విజయవంతం చేయడం జరిగింది. తీన్మార్ మల్లన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆవిర్భవించిన తర్వాత సు-దీర్ఘంగా ప్రసంగించడం జరిగింది. బీసీల కోసం నేను న్నానని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల అందరిని కలుపుకొని తెలంగాణ పేద ప్రజలకు అందరికీ న్యాయం జరిగే విధంగా కృషిచేసి పోరాటం చేస్తానని ప్రమాణం చేయడం జరిగింది. తీన్మార్ మల్లన్న కార్యవర్గాన్ని ప్రకటిస్తూ తీన్మార్ మల్లన్న అధ్యక్షుడిగాను ఉపాధ్యక్షులను వట్టి జానయ్య ప్రధాన కార్యదర్శి ప్రకటించడం జరిగింది. తెలంగాణ రాజ్యాధికార పార్టీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో ఆవిర్భావం ప్రకటన జరిగిన కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బేరీ రామచంద్ర యాదవ్, వికారాబాద్6 అధ్యక్షులు శంకర్ యాదవ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నర్సింగరావు జేఏసీ చైర్మన్ అడ్వకేట్ రమేష్ యాదవ్ ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ బీసీ ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి రామకృష్ణ గౌడ్, వికారాబాద్ నియోజకవర్గం కన్వీనర్ రమేష్ యాదవ్, మండల అధ్యక్షులు యాదగిరి యాదవ్, తాండూర్ సాయిలు యాదవ్, కంకల్ రమేష్ , శ్రీనివాస్, అశోక్, మల్లేష్, కృష్ణ రాజు, తీన్మార్ మల్లన్న టీం సుదర్శన్ , విజయ్, లలితా రాణి, విజయలక్ష్మి, అనేకమంది అభిమానులు కార్యకర్తలు పెద్దలు పాల్గొని తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆవిర్భావం సభను విజయవంతం చేశారు

# ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా ఎన్నికల అధికారి

**హైదరాబాద్, సెప్టెంబర్ 17,( సమయం న్యూస్).:** హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమీషనర్ ఆర్ వి కర్ణన్ బుధవారం ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చుడి బజార్ లో ఉన్న ప్రధాన ఈవీఎం గోదామును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి గోదాం లోపల ఉన్న వస్తువుల నిల్వ ఉన్న భద్రతా , స్థితిగతులు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు

సీసీ కెమెరాల పనితీరు, గోదాం భద్రతను కూడా జిల్లా ఎన్నికల అధికారి తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నిక సంఘం మార్గదర్శకాల మేరకు గోదాం వద్ద భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సిబ్బందికి సూచించారు.



# స్వస్థ నారీ' మెగా వైద్య శిబిరం ప్రారంభం

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 17 : ( సమయం న్యూస్ )** ములకలపల్లి మండలం మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో "స్వస్థ నారీ - సశక్త పరివార్ అభియాన్" లో భాగంగా ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ , చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆరోగ్య కేంద్రంలోని రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం గిరిజన మహిళలతో కోయ భాషలో మాట్లాడుతూ, ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను వినియోగించుకొని మహిళలు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. తరువాత మంత్రి ములకలపల్లి మండలం మోకమామిడి ఏకలవ్య పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తరగతి గదులు, సంగీత గది పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. రాష్ట్రవ్యాప్తంగా 23 ఏకలవ్య పాఠశాలలు ఉండగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజన విద్యాభివృద్ధి కోసం 8 పాఠశాలలు ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. విద్యార్థులకు హెల్త్ కార్డులు అందజేసి ఆరోగ్య వివరాలు నమోదు చేసే విధానాన్ని అమలు చేయడం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆలోచనలో భాగమని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, క్రీడా సామాగ్రి అందించి వారిని అన్ని రంగాల్లో ముందుకు నడిపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. జిల్లా ఖ్యాతి పెంచే విధంగా దేశంలోనే మొట్టమొదటి డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపించామని, దీని ద్వారా విద్యార్థులకు భవిష్యత్తులో ప్రపంచ స్థాయి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి పేర్కొన్నారు. అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ "నేను సైతం చేయుట" కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు రూ. 1.75 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, వాటిలో పాఠశాల భవనాలు, వసతి గృహాలు, ఆవరణ గోడలు, తాగునీటి సదుపాయాలు, రహదారుల మెరుగుదల వంటి పనులు ఉన్నాయని వివరించారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకోసం తరగతి గదులు, లైబ్రరీలు, కంప్యూటర్ ల్యాబ్‌లు, క్రీడా సామాగ్రి వంటి సౌకర్యాలను విస్తృతంగా కల్పిస్తున్నామన్నారు. భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, పూర్వంలో విద్యార్థులకు సదుపాయాలు లేకపోయినా ఇప్పుడు ప్రభుత్వం విద్య ప్రమాణాలను పెంచే విధంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని, విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల త్యాగాలను దృష్టిలో ఉంచుకొని కష్టపడి చదివి ఉన్నత స్థానాలను సాధించాలని సూచించారు. మన జిల్లా భూగర్భ సంపదల కోసం ప్రసిద్ధి చెందిందని, జియోలాజికల్ మ్యూజియం ద్వారా భవిష్యత్తు తరాలకు ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదిగి జిల్లా ఖ్యాతి పెంచాలని పిలుపునిచ్చారు. పాఠశాలలు కేవలం చదువుకే పరిమితం కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి కూడా ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. గ్రామీణ , గిరిజన ప్రాంతాల విద్యార్థులు పట్టుదలతో ముందుకు వస్తే రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. అనంతరం మంత్రి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. తదుపరి దమ్మపేట మండలం గండుగులపల్లి ఏకలవ్య పాఠశాలలో రూ. 8.60 కోట్ల వ్యయంతో వసతి గృహాలు, తరగతి గదులు, ప్రహరీ గోడ నిర్మాణాలకు శంకుస్థాపన చేసి, కొత్తగా నిర్మించిన బాలుర వసతి గృహాన్ని ప్రారంభించారు. అద్వంత ఎంటర్‌ప్రైజెస్ సహకారంతో రూ. 46 లక్షలతో నిర్మించిన కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. విద్యార్థులకు ఆట మైదానం, క్రీడా సామాగ్రి త్వరగా అందించాలని, నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజు, ఐటీడీఏ పీవో రాహుల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా వందలాది మంది రక్తదానం

**ఖమ్మం, సెప్టెంబర్17 : ( సమయం న్యూస్ )** ప్రధాని నరేంద్ర మోదీ 75వ పుట్టినరోజు



వేడుకలను పురస్కరించుకుని ఖమ్మం జిల్లాలో మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా జరిగిన రక్తదాన శిబిరాల్లో వందలాదిమంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. బుధవారం నగరంలోని టీఎన్‌జీవోస్ ఫంక్షన్ హాల్‌లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ రక్తదాన శిబిరానికి దాదాపు 225 మంది నుంచి వైద్య సిబ్బంది రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వరరావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరికోటేశ్వరరావు, బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు లు ప్రసంగించారు. రక్తదానం చేసిన వారంతా ప్రాణదాతలుగా నిలుస్తారని కొనియాడారు. తొలిత పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు రక్తదానం చేయగా, తరువాత నాయకులు కార్యకర్తల నుంచి నోవా కేర్ బ్లడ్ సెంటర్ సిబ్బంది రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గంట్యాల విద్యాసాగర్, మందడపు సుబ్బారావు , దుద్దుకూరి వెంకటేశ్వర్లు , గోంగూర వెంకటేశ్వర్లు , శీలం పాపారావు, గుత్తా వెంకటేశ్వర్లు, నకరికంటి వీరభద్రం, సుదర్శన్ మిశ్రా, జ్వాలా నరసింహారావు, పమ్మి అనిత, అల్లిక అంజయ్య, మంద సరస్వతి, యార్లగడ్డ రాఘవరావు , దుద్దుకూరి కార్తీక్ , నల్లమస శ్రీనివాస్, వీరవిల్లి రాజేష్ , రజనీ రెడ్డి, శ్రీరామనేని మనీ, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, దార్ల మల్లీశ్వరి , గడిల నరేష్, ధనియాకుల వెంకటనారాయణ గుప్తా, వంశీ వాకదాని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# PHC దౌల్తాబాద్ లో ఉచిత మెగా హెల్త్ క్యాంపులో 143 మందిని స్క్రీనింగ్ చేయడం జరిగింది

**- డాక్టర్ అమూల్య ప్రియదర్శిని**

**దౌల్తాబాద్ మండలం, సెప్టెంబర్,17-09(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా కొడంగల్






నియోజకవర్గం PHC దౌల్తాబాద్ లో జరిగిన మెగా హెల్త్ క్యాంప్ లో 143 మందిని స్క్రీనింగ్ చేయడం జరిగిందని వైద్యాధికారిని డాక్టర్ అమూల్య ప్రియదర్శిని స్పష్టం చేశారు. ఇట్టి క్యాంప్ లో అవసరము ఉన్నవాళ్ళకు ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇట్టి క్యాంప్ లో తాండూర్ నుండి వచ్చిన స్పెషలిస్ట్ డాక్టర్ నివేదిత, డాక్టర్ సౌమ్య, సూపర్ వేజర్ రఫీ, అనురాధ, అనిత, ANM పాల్గొన్నారు.

# క్లస్టర్ వారీగా 139మంది జీపీవో లు విధుల్లోకి హాజరు

**- పూర్తి పార దర్శకంగా కౌన్సిలింగ్ ద్వారా కేటాయింపు**

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**





**వికారాబాద్, సెప్టెంబర్,17-09(సమయం న్యూస్) :** గ్రామ పరిపాలన అధికారుల కేటాయింపు పూర్తి పారదర్శకంగా.. కౌన్సిలింగ్ ద్వారా జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారుబుధవారం వికారాబాద్ కలెక్టరేట్ సమావేశం హాలు నందు గ్రామ పాలన అధికారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. జిల్లా లో భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామ పరిపాలన అధికారుల నియామకానికి శ్రీకారం చుట్టిందని, వారికీ రాత పరీక్ష నిర్వహించి అర్హులైన వారికీ ఈ నెల 5 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందచేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో... జిల్లా కు సంబందించిన 139 మందికి క్లస్టర్ వారీగా మండలాలకు కేటాయించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కౌన్సిలింగ్ ద్వారా నియమించిన వారందరికి ఉత్తర్వులు జారీ చేస్తామని, రేపటి నుండి విధుల్లోకి చేరాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డి ఆర్ ఓ మంగీ లాల్, ఎ ఓ ఫర్వీన్ కాతున్, తదితరులు ఉన్నారు.

# ఓవర్ హెడ్ ట్యాంక్ ఓవర్ ఫ్లో. వ్యక్తికి జరిమానా



**హైదరాబాద్ సెప్టెంబర్17(సమయం న్యూస్). :** ఓవర్ హెడ్ ట్యాంకు ఓవర్ ఫ్లో విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇంటి యజమానికి అధికారులు జరిమానా విధించారు. ఈ ఘటన బంజారాహిల్స్ లో జరిగింది. జలమండలి ఓ అండ్ ఎం డివిజన్:6, తట్టిఖాన పరిధి బంజారాహిల్స్ లో ఎ.రాజ్ కుమార్ (CAN:620611107) ఇంటి నంబర్: 8-2-682/A/1 రోడ్ నెంబర్ 12 అనే వ్యక్తి బోర్ వెల్ నీటిని ఓవర్ హెడ్ పంపు చేసే క్రమంలో, ట్యాంక్ నిండి నీరు ఓవర్ ఫ్లో అయి వీధిలోకి వచ్చినా నిర్లక్ష్యంగా వ్యవహరించాడు. అక్కడే విధుల్లో ఉన్న మేనేజర్.. నీటి వృధా గమనించి, ఎండీ అశోక్ రెడ్డి ఆదేశంతో నీటిని వృధా చేసినందుకు అతనికి నోటీసు అందించి, ఆ వ్యక్తికి రూ.5000 జరిమానా విధించారు.

# విద్యార్థులు కళల్లోనూ రాణించాలి

- జిల్లా స్థాయి "కళోత్సవ్" పోటీల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీం నగర్ ,సెప్టెంబర్ 17( సమయం న్యూస్).:**విద్యార్థులు చదువుతోపాటు వివిధ కళలు, క్రీడల్లోనూ రాణించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి "కళోత్సవ్" పోటీలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లోని విద్యార్థులకు ఈ కళా పోటీలను సంగీతం, నృత్యం, కథ, దృశ్య కళలు వంటి 12 కేటగిరీలలో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లాలో మండల స్థాయి పోటీల్లో గెలుపొందిన వారికి జిల్లా స్థాయి పోటీలను బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా వివిధ కళలు, ఆటల్లోనూ రాణించాలని అన్నారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకునేందుకు ఇలాంటి పోటీలు ఉత్తమ వేదికగా నిలుస్తాయని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ఇలాంటి పోటీలకు ప్రోత్సహించాలని అన్నారు. జిల్లా స్థాయి-ంలో రాణించిన విద్యార్థులు రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లోనూ విజయం సాధించాలని ఆకాంక్షించారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు విభిన్న రంగాల్లో రాణించేందుకు జిల్లా యంత్రాంగం ఎంతో కృషి చేస్తున్నదని అన్నారు. అన్ని అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచారాలు ప్రతిబింబించేందుకు ఇలాంటి కార్యక్రమాలు వేదికగా ఉంటాయని అన్నారు. మరో తరానికి ఇలాంటి ఆచార సాంప్రదాయాలను వివరించేందుకు మంచి అవకాశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, ఆంజనేయులు, జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి, జ్యూరీ మెంబర్లు పాల్గొన్నారు. అనంతరం కళోత్సవంలో భాగంగా జిల్లా సైన్స్ మ్యూజియంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన కథలు చెప్పడం, దృశ్య కళల పోటీలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పాల్గొన్నారు.

# భారీ వర్షాలు వరదల వల్ల నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం అందిస్తాం.

- రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య





**నిర్మల్ సెప్టెంబర్ 17 ( సమయం న్యూస్).:**భారీ వర్షాలు, వరదల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తామని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య హామీ ఇచ్చారు. సోన్ మండలం కడ్తాల్ గ్రామంలో తెగిపోయిన చెరువుగట్టును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి పరిశీలించి, రైతుల సమస్యలు తెలుసుకున్నారు. పంట నష్టం నివేదికను వెంటనే సిద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. చెరువుగట్టు మరమ్మత్తులు, రహదారి పునరుద్ధరణ పనులు తక్షణమే చేపడతామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే అగ్రశ్రేణి నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది

- తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ సందేశంలో
- జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
- వేడుకల్లో పాల్గొన్న కమిషనర్ ఆర్ వి కర్ణన్, అధికారులు, ఉద్యోగులు



**హైదరాబాద్, సెప్టెంబర్ 17,( సమయం న్యూస్).:** ప్రపంచంలోనే అగ్రశ్రేణి నగరంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందనీ జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు.బుధవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ఘనంగా జరిగింది.మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆమె వేడుకలకు హాజరైన అధికారులు, ఉద్యోగులను ఉద్దేశించి తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ సందేశాన్ని ఇచ్చారు.అమరుల త్యాగాల ఫలితంగానే

తెలంగాణ ప్రాంతం రాజరిక, నిరంకుశ పాలన నుండి విముక్తి పొంది ప్రజా పాలనకు అడుగులు పడ్డాయన్నారు.అందువల్లే ఈ రోజు ప్రజా ప్రభుత్వం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకుంటు ందని చెప్పారు.ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందని మేయర్ అన్నారు. ఒక్క హైదరాబాద్ నగరంలోనే 50 వేలకు పైగా రేషన్ కార్డులను పేద కుటుంబాలకు పంపిణీ ఇటీవలే చేసిందని చెప్పారు.తెలంగాణ రాష్ట్రానికి గుండెకాయలాంటి హైదరాబాద్ మహానగర బ్రాండ్ ఇమేజ్‌ను మరింత ఉన్నతంగా నిలపడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు.మెట్రో విస్తరణ, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మూసీ ప్రక్షాళన,హెచ్-సిటీ వంటి ప్రాజెక్టులతో హైదరాబాద్ ప్రపంచంలోనే మేటి నగరంగా మారనుందని మేయర్ తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్, అదనపు కమిషనర్ లు కే వేణు గోపాల్, గీతా రాధిక, సిసిపి శ్రీనివాస్ , చీఫ్ ఇంజనీర్ లు సహదేవ్ రత్నాకర్, నిత్యానంద్, విజిలెన్స్ ఎఎస్పీ సుదర్శన్ , డీఎస్పీ నరసింహ రెడ్డి, ప్రజా సంబంధాల అధికారి మామిండ్ల దశరథం, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మేయర్ కృషితో...నెరవేరనున్న దశాబ్దాల బస్తీ ప్రజల కల

- బస్తీ వాసులు హర్షాతిరేకాలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 17,( సమయం న్యూస్).:** బంజారాహిల్స్ డివిజన్ లోని శ్రీ రామ్ నగర్ కాలనీ బస్తీలో 7 వేలకు పైగా ప్రజలు నివసిస్తుంటారు. ఇప్పటివరకూ ఇక్కడ స్కూలు లేదు. బస్తీ ప్రజలు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి దృష్టికి గతంలో తీసుకువచ్చారు. ఈ విషయంపై విద్యా శాఖ అధికారుల దృష్టికి మేయర్ తీసుకెళ్లగా స్థలం లేకపోవడంతో పాఠశాల ను ఏర్పాటు చేయలేకపోతున్నామని అధికారులు తెలిపారు.పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గం అన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలను గుర్తుచేసుకుని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పాఠశాల నిర్మాణానికి అనువైన ప్రభుత్వ స్థలాన్ని గుర్తించేందుకు అధికారులతో పలు దఫాలుగా చర్చించారు.ఈ క్రమంలోనే 4 కోట్ల విలువైన ప్రభుత్వ స్థలం 240 గజాలను కాలనీలో బడి భవన నిర్మాణానికి వీలుగా ఈ మధ్యనే గుర్తించారు. బడి భవన నిర్మాణ పనులు ప్రారంభించేందుకు వీలుగా శ్రీరాం నగర్ కాలనీ వాసుల సమక్షంలో షేక్ పేట రెవెన్యూ అధికారులుమేయర్ గద్వాల్ విజయలక్ష్మి చేతుల మీదుగా విద్యాశాఖకు భూమి అప్పగిస్తూ సంబంధిత పత్రాలను బుధవారం అందజేశారు. మరోవైపు ప్రాథమిక పాఠశాల మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు కూడా సమర్పించారు. త్వరలోనే కలెక్టర్ నిధులతో విద్యాశాఖకు అప్పగించిన స్థలంలో బడి భవనం నిర్మించనున్నారు.

**బస్తీ ప్రజల హర్షం..**శ్రీరామ్ నగర్ కాలనీ లో బడి కోసం దశాబ్దాలుగా అనేక మంది ప్రజా ప్రతినిధులు, అధికారులను కలిశాం.బడి ఏర్పాటు కాలేదు. ఫలితంగా మా పిల్లలు చదువు కోసం దూర ప్రాంతాలకు వెళ్ళాల్సి వచ్చేది. ప్రైవేట్ చదువులు భారం అయ్యాయి.కొందరూ చదువుకు దూరమయ్యారు. మేయర్ దృష్టికి తీసుకు రాగానే వెంటనే స్పందించారు. బడి నిర్మాణానికి స్థల గుర్తింపుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. త్వరలోనే మా కల సాకారం కానుంది. స్పందించిన మేయర్ కు మాకు కాలనీ ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటాం.

- శ్రీరామ్ నగర్ కాలనీ ప్రజలు

# మోదీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరాలు




**కరీంనగర్, సెప్టెంబర్ 17 ( సమయం న్యూస్):** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ బ్లడ్‌బ్యాంక్, బీజేపీ నాయకులు సంయుక్తంగా బుధవారం పలుచోట్ల రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాల్లో బీజేపీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, రక్తదానం చేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో దాదాపు 80 మంది, చొప్పదండి మండల కేంద్రంలో దాదాపు 30 మంది, గన్నేరువరం కేంద్రంలో దాదాపు 30 మంది రక్తదాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేసి, తమ ప్రియ నాయకుడిపై ఉన్న అభిమానాన్ని చాటారు. ఈ రక్తదాన శిబిరాల ద్వారా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కు రక్త సరఫరా సుస్థిరంగా ఉండటం వల్ల అనేక రోగులకు అవసరమైన సమయంలో తక్షణ సహాయం అందించడం సులువు అయ్యిందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి గుర్తు చేశారు. రక్తదాన శిబిరాన్ని సమర్థవంతంగా నిర్వహించిన ఆర్గనైజర్లు, స్వచ్ఛంద రక్తదాతలకు ఆసుపత్రి తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# పాకిస్తాన్ ఆసియా కప్ నుంచి వైదొలిగిందా?



ఆసియా కప్ 2025లో భారత్-పాకిస్తాన్ మ్యాచ్ తర్వాత జరిగిన 'నో హ్యాండ్‌షేక్' వివాదం చివరికి పాకిస్తాన్ టోర్నీ నుంచి వెళ్లిపోయేలా చేస్తోంది. పాకిస్తాన్ క్రికెట్ బోర్డ్ మ్యాచ్ రెఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తోంది. ఇంకా ఏ నిర్ణయం తీసుకోకపోవడంతో ఆసియాకప్ లో భాగంగా యూఏఈతో జరగాల్సిన మ్యాచ్ కు ఆటగాళ్లు హాజరు కాలేదు. హెూటళ్లకే పరిమితమయ్యారు. అయితే బహిష్కరించినట్లుగా అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. సియా కప్ 2025 సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు UAEలో T20 ఫార్మాట్‌లో జరుగుతోంది. ఈ టోర్నీలో భారత్, పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, UAE, ఒమన్, హాంకాం జట్లు పాల్గొంటున్నాయి. గ్రూప్ Aలో భారత్, పాకిస్తాన్, UAE, ఒమన్ ఉన్నాయి. సెప్టెంబర్ 14న దుబాయ్‌లో జరిగిన భారత్-పాక్ మ్యాచ్‌లో భారత్ విజయం సాధించింది. మ్యాచ్ తర్వాత, భారత్ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తోపాటు టీమ్ మొత్తం పాక్ ప్లేయర్లతో హ్యాండ్‌షేక్ చేయకపోవడం వివాదాస్పదమైంది. ఇది ICC కోడ్ ఆఫ్ కండక్ట్‌ను ఉల్లంఘించినట్లు PCB ఆరోపించింది. మ్యాచ్ రెఫరీ ఆండీ పైక్రాఫ్ట్ నే కరచాలనం చేయవద్దన్నారని PCB ఆగ్రహం వ్యక్తం చేసింది. PCB ICCకు ఫార్మల్ కంప్లైంట్ చేసి, పైక్రాఫ్ట్‌ను మొత్తం టోర్నీ నుంచి తొలగించాలని డిమాండ్ చేసింది. ఇక్కడే విషయం మరింత తీవ్రమైంది . PCB డిమాండ్‌ను ఆమోదించకపోతే UAEతో గ్రూప్ A మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేస్తామని స్పష్టం చేసింది. దానికి తగ్గట్లుగానే పాకిస్తాన్ ఆటగాళ్లు స్టేడియానికి రాలేదు. మ్యాచ్ జరగకపోతే UAE సూపర్ 4కు అర్హత సాధిస్తుంది. పాక్ ఎలిమినేట్ అవుతుంది. పాక్ మ్యాచ్ ఆడకపోవడం వల్ల భారీగా ఆర్థిక నష్టానికి గురి కానుంది. ఒక వేళ ఈ గ్రూప్ మ్యాచ్ ఆడితే.. పాకిస్తాన్ యూఏఈ కన్నా బలంగా ఉంది కానుక విజయం సాదించే అవకాశం ఉంది. ఆ తర్వాత మరోసారి పాకిస్తాన్ .. భారత్ తో తలపడాల్సిన పరిస్థితి వస్తుంది. దాన్ని ఎవాయిడ్ చేయడానికైనా బహిష్కరించాల్సిందేనని పాక్ నిర్ణయించుకున్నట్లుగా కనిపిస్తోంది.

## పాకిస్థాన్ బెదిరింపులకు తలొగ్గిన ఐసీసీ


ఆసియా కప్ మ్యాచ్‌లో భారత ఆటగాళ్లతో షేక్ హ్యాండ్ వివాదంపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) చేసిన బెదిరింపులకు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) లొంగిపోయినట్లు తెలుస్తోంది. దీనిపై టీమిండియా ఫ్యాన్స్ తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు. భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌కు రిఫరీగా వ్యవహరించిన ఆండీ పైక్రాఫ్ట్‌ను తొలగించాలన్న పాకిస్థాన్ డిమాండ్‌ను ఐసీసీ అంగీకరించింది. పాక్ మ్యాచులకు ఆండీ పైక్రాఫ్ట్‌ను ఐసీసీ దూరం పెట్టినట్లు తెలుస్తోంది. యూఏఈతో మ్యాచ్ కు రిఫరీగా రిచర్డ్‌సన్‌ను నియమించినట్లు సమాచారం. ఆసియా కప్‌లో భారత్, పాకిస్థాన్ మధ్య జరిగిన మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు కరచాలనం చేయడానికి నిరాకరించారని పాకిస్థాన్ ఆరోపించింది. దీనికి మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ అనుమతి ఇచ్చారని పాకిస్థాన్ పేర్కొంది. దీంతో పీసీబీ ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించి, పైక్రాఫ్ట్‌ను మిగతా మ్యాచ్‌లకు రిఫరీగా నియమిస్తే తాము టోర్నమెంట్ నుంచి తప్పుకుంటామని హెచ్చరించింది. ఈ బెదిరింపులకు మొదట ఐసీసీ అంగీకరించనప్పటికీ.. పీసీబీ తన నిర్ణయంపై గట్టిగా నిలబడింది. ముఖ్యంగా యూఏఈతో జరగబోయే కీలక మ్యాచ్‌ను బహిష్కరిస్తామని పాకిస్థాన్ బెదిరించింది. దీనితో పాటు, పాక్ ఆటగాళ్లు ప్రాక్టీస్ కోసం కూడా రావడం లేదని వార్తలు వచ్చాయి. ఒకవేళ పాకిస్థాన్ తప్పుకుంటే టోర్నమెంట్ నిర్వహణకు పెద్ద నష్టం, ఆర్థికంగా కూడా తీవ్ర నష్టం వాటిల్లుతుందని భావించి, ఐసీసీ వెనక్కి తగ్గింది.ప్రస్తుతం పాకిస్థాన్ ఆడే మ్యాచ్‌లకు ఆండీ పైక్రాఫ్ట్ రిఫరీగా ఉండబోరని ఐసీసీ ప్రకటించింది. ఆయన స్థానంలో రిచీ రిచర్డ్‌సన్‌ను నియమించినట్లు సమాచారం. దీంతో పీసీబీ డిమాండ్లను ఐసీసీ అంగీకరించినట్లైంది. ఈ ప్రకటన తర్వాతే పాకిస్థాన్ ఆటగాళ్లు యూఏఈతో జరగబోయే మ్యాచ్ కోసం మైదానంలో ప్రాక్టీస్ చేయడం మొదలుపెట్టారు.ఐసీసీ ఛైర్మన్ జై షా పాకిస్థాన్ బెదిరింపులకు లొంగిపోవడం భారత అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది. భారత క్రికెట్ బోర్డు కార్యదర్శి కూడా అయిన జై షా, ఇలాంటి వివాదాల పట్ల కఠినంగా వ్యవహరించకుండా, పీసీబీకి లొంగిపోవడంపై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల పాకిస్థాన్ అనవసరమైన ఆరోపణలు, బెదిరింపులతో తమకు అనుకూలమైన నిర్ణయాలను రాబట్టుకుంటుందని వారు విమర్శిస్తున్నారు.

## రబాడాపై 3 నెలలు సస్పెన్షన్ చేసిన ఐసీసీ

అంతర్జాతీయ క్రికెట్‌లో మరోసారి డోపింగ్ వివాదం కలకలం సృష్టించింది. నెదర్లాండ్స్ ఫాస్ట్ బౌలర్ వివియన్ కింగ్మాపై అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) మూడు నెలల నిషేధం విధించింది. డోపింగ్ టెస్ట్‌లో నిషేధిత పదార్థం వాడినట్లు తేలడంతో ఐసీసీ ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. ఈ సంవత్సరం మే 12న యూఏఈతో జరిగిన ఐసీసీ మెన్స్ క్రికెట్ వరల్డ్ కప్ లీగ్ 2 వన్డే మ్యాచ్ అనంతరం నిర్వహించిన డోపింగ్ టెస్ట్‌లో కింగ్మా శాంపిల్‌లో బెంజోయ్లెకాగ్నిన్ అనే నిషేధిత పదార్థం ఉన్నట్లు గుర్తించారు. ఇది కొకైన్‌కు సంబంధించిన ఒక మెటాబోలైట్, ఐసీసీ యాంటీ-డోపింగ్ కోడ్ ప్రకారం దీనిని డోపింగ్ పదార్థంగా పరిగణిస్తారు. కింగ్మా తన తప్పును అంగీకరించినప్పటికీ, ఈ పదార్థాన్ని మ్యాచ్ సమయంలో కాకుండా వ్యక్తిగత సందర్భంలో ఉపయోగించినట్లు వివరించాడు. ఐసీసీ ఈ వివరణను పరిగణనలోకి తీసుకుని, అతనిపై ఆగస్టు 15, 2025 నుంచి మూడు నెలల నిషేధాన్ని ప్రకటించింది. అయితే, ఐసీసీ ఆమోదించిన చికిత్సా కార్యక్రమంలో పాల్గొని, విజయవంతంగా పూర్తి చేస్తే అతని నిషేధ కాలాన్ని ఒక నెలకు తగ్గించే అవకాశం కూడా ఉంది. ఐసీసీ నిబంధనల ప్రకారం, మే 12 తర్వాత కింగ్మా ఆడిన మ్యాచ్‌లలో అతని వ్యక్తిగత రికార్డులన్నీ రద్దు అవుతాయి. యూఏఈతో జరిగిన వన్డే, నేపాల్, స్కాట్లాండ్‌తో జరిగిన రెండు వన్డేలు, ఒక టీ20 మ్యాచ్‌లో అతను సాధించిన పరుగులు, వికెట్లు, క్యాచ్‌లు రికార్డుల నుంచి తొలగించనున్నారు.



## దుబాయిలో అమ్మాయి రూమ్‌కి వెళ్లిన హార్దిక్ పాండ్యా




టీమ్‌ఇండియా స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి మరోసారి వార్తల్లో నిలిచాడు. హార్దిక్ కొత్త ప్రేమను కనుగొన్నట్లు మీడియాలో చర్చ జరుగుతోంది. అందుకు సంబంధించిన కొన్ని చిత్రాలు వైరల్ అయ్యాయి. అందులో అతను ఒక మోడల్‌తో ఉ న్నాడని నమ్ముతారు. అతని ఎఫైర్ కారణంగా అతను చాలాసార్లు వార్తల్లో నిలిచాడు. ఇప్పుడు ఒక చిత్రాన్ని చూసిన తర్వాత, హార్దిక్ మోడల్ మహికా శర్మతో డేటింగ్ చేస్తున్నాడా అనే రూమర్లు వస్తున్నాయి.నిజానికి, హార్దిక్ గురించి ఈ పుకార్లు రెడ్డిట్ థ్రెడ్ తర్వాత ప్రారంభమయ్యాయి. అందులో ఒక వీడియోలో మహికా సెల్ఫీ నేపథ్యంలో ఒక వ్యక్తి, మసక ప్రతిబింబం కనిపించింది. ఇద్దరి మధ్య సంబంధం గురించి చాలా చర్చలు జరుగుతున్నాయి. హార్దిక్ ప్రస్తుతం ఆసియా కప్ 2025 కోసం టీమ్ ఇండియాతో దుబాయ్‌లో ఉన్నాడు. ఇద్దరూ ఇంకా తమ సంబంధాన్ని ధృవీకరిస్తూ లేదా తిరస్కరించి ఎటువంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. కానీ మహికా శర్మ ఎవరో మీకు తెలుసా? మోడలింగ్, నటనలో తన కెరీర్‌ను ప్రారంభించడానికి ముందు మహికా శర్మ ఎకనామిక్స్, బిజినెస్‌లో డిగ్రీ పూర్తి చేసింది. ఆమె తనిష్క్, వివో, యునిక్లో వంటి బ్రాండ్‌ల కోసం అనేక మ్యూజిక్ వీడియోలు, స్వతంత్ర చిత్రాలు, ప్రకటన ప్రచారాలలో కనిపించింది. ఆమె మనీష్ మల్హోత్రా, అనితా డోంగ్రే, తరుణ్ తహిలియాని వంటి అగ్రశ్రేణి భారతీయ డిజైనర్ల కోసం కూడా ర్యాంప్‌లో నడిచింది. 2024లో మహికాకు ఇండియన్ ఫ్యాషన్ అవార్డ్స్‌లో "మోడల్ ఆఫ్ ది ఇయర్ (న్యూ ఏజ్)" అవార్డు లభించింది. హార్దిక్ పాండ్యా గతంలో నటాషా స్టాంకోవిచ్‌ను వివాహం చేసుకున్నాడు. ఈ ఇద్దరూ మే 2020లో వివాహం చేసుకున్నారు. ఫిబ్రవరి 2023లో హిందూ, క్రైస్తవ ఆచారాల ప్రకారం తిరిగి వివాహం చేసుకున్నారు. జూలై 2024లో, వారు విడిపోతున్నట్లు ధృవీకరిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ తర్వాత హార్దిక్ పేరు జాస్మిన్ వాలియాతో లవ్ రూమర్లు వచ్చాయి. కానీ ఇప్పుడు ఇద్దరూ విడిపోయినట్లు తెలుస్తోంది. విడాకులు తీసుకుంటున్నట్లు ప్రకటించిన హార్దిక్-నటాషా.. "4 సంవత్సరాలు కలిసి ఉన్న తర్వాత, హార్దిక్, నేను పరస్పర అంగీకారంతో విడిపోవాలని నిర్ణయించుకున్నాము. మేము మా వంతు ప్రయత్నం చేసాము. ఇది మా ఇద్దరికీ ఉత్తమమైన నిర్ణయం అని మేము నమ్ముతున్నాము. ఇది మాకు కష్టమైన నిర్ణయం, ఎందుకంటే మేము కలిసి చాలా ఆనందాన్ని, గౌరవాన్ని పంచుకున్నాము. ఒక కుటుంబాన్ని సృష్టించాము. అగస్త్యకు తల్లిదండ్రులుగా ఉండటం మాకు చాలా అదృష్టం. అతను మా ఇద్దరి జీవితాలకు కేంద్రంగా ఉంటాడు. అతని ఆనందానికి అవసరమైన ప్రతిదాన్ని మేము అతనికి ఇస్తాము" అని అన్నారు.




## ఒమన్‌తో మ్యాచ్‌కు టీమిండియాలో మార్పులు

డిఫెండింగ్ చాంపియన్ భారత్.. ఆసియాకప్ సూపర్-4లో ప్రవేశించిన ఏకైక జట్టుగా ఇప్పటివరకు నిలిచింది. ఇప్పటివరకు టోర్నీలో ఆడిన పాకిస్థాన్, యూఏఈపై ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. యూఏఈపై తొమ్మిది వికెట్లతో, పాక్ పై ఏడు వికెట్లతో గెలిచి, టోర్నీలో తమ డామినెన్స్ ను చాటింది. ఈక్రమంలో టోర్నీ లీగ్ దశలో ఆఖరి మ్యాచ్ ను ఒమన్ తో ఈనెల 19న ఆడనుంది. ఈ క్రమంలో జట్టు ప్లేయింగ్ లెవన్ లో మార్పులు ఉండబోతున్నట్లుగా తెలుస్తోంది. అటు బ్యాటింగ్ తో పాటు ఇటు బౌలింగ్ లోనూ కొన్ని మార్పులు చేసే అవకాశమున్నట్లు తెలుస్తోంది. వర్క్ లోడ్ మేనేజ్మెంట్ లో భాగంగా ముఖ్యమైన మ్యాచ్ ల్లో మాత్రమే భారత స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా ఆడుతున్నాడు. ఈ నేపథ్యంలో ఒమన్ తో జరిగే మ్యాచ్ అంత అప్రధాన్యమైనది కావడంతో ఈ మ్యాచ్ లో తనుకు రెస్ట్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అలా జరిగిన పక్షంలో అతని స్థానంలో ఫస్ట్ చాయిస్ పేసర్ గా అర్షదీప్ సింగ్ ఉంటాడనేది నిపుణులు అంచనా. ఇక ఈ మ్యాచ్ లో అర్షదీప్ ఆడితే, అరుదైన రికార్డును తను అందుకునే అవకాశం ఉంది. ఇప్పటివరకు ఈ ఫార్మాట్ లో 99 వికెట్లు తీసిన అర్షదీప్ మరో వికెట్ తీస్తే అంతర్జాతీయం వంద టీ20 వికెట్లు తీసిన ఏకైక భారత బౌలర్ గా రికార్డులకెక్కుతాడు. ఈ నేపథ్యంలో తను ఒమన్ పై ఈ ఘనత సాధించాలని భారత అభిమానులు కోరుకుంటున్నారు. ఇక రెండు మ్యాచ్ ల్లోనూ భారత్ అద్భుత విజయాలు సాధించి, టైటిల్ ఫేవరెట్ పేరుకు న్యాయం చేసిందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక ఈ రెండు మ్యాచ్ ల్లో బ్యాటర్లు అద్భుతంగా రాణించారు. అయితే సంజూ శాంసన్ స్థానంలో ఓపెనర్ గా ప్రమోషన్ పొందిన శుభమాన్ గిల్ ఆకట్టుకోలేక పోయాడు. రెండు ఇన్నింగ్స్ ల్లోనూ తను త్వరగా ఔటయ్యాడు. ఈ క్రమంలో ఈ మ్యాచ్ లో అతనికి రెస్ట్ ఇచ్చే అవకాశముంది. దీంతో ఓపెనర్ గా సంజూ బరిలోకి దిగే అవకాశముంది. అలాగే మరో బ్యాటర్ గా ఫినిషర్ రింకూ సింగ్ కు తుది జట్టులో ఆడే అవకాశముంది. అలాగే హార్దిక్ పాండ్యాకు కూడా రెస్ట్ ఇచ్చి, హర్షిత్ రాణాను ఆడించే అవకాశాలను తోసిపుచ్చలేం. ఇక సూపర్-4 షెడ్యూల్లో భాగంగా ఈనెల 21, 24, 26లలో లీగ్ మ్యాచ్ లు ఆడనుంది. ఇందులో కనీసం రెండు గెలిచినట్లయితే, ఫైనల్ కు చేరే అవకాశముంది. ఫైనల్ ఈనెల 28న జరుగుతుంది. ఇదే జరిగితే వారం వ్యవధిలో నాలుగు మ్యాచ్ లు ఆడాల్సి ఉండటంతో, ముందు జాగ్రత్తగా ఒమన్ తో మ్యాచ్ కు కొన్ని మార్పులు చేసే అవకాశముంది. ఇక ఆసియాకప్ ను రికార్డు స్థాయిలో ఎనిమిది సార్లు గెలిచిన భారత్.. తొమ్మిదోసారి కూడా కప్పును సొంతం చేసుకోవాలని పట్టుదలగా ఉంది.




## ఫైనల్‌కు నీరజ్ చోప్రా.. పాక్ ఆటగాడితో ఢీ!

వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత బల్లెం వీరుడు, గోల్డెన్ బాయ్ నీరజ్ చోప్రా ఫైనల్ చేరాడు. బుధవారం టోక్యో నేషనల్ స్టేడియం వేదికగా జరిగిన క్వాలిఫికేషన్ రౌండ్‌లో గ్రూప్-ఏలో బరిలోకి దిగిన నీరజ్ చోప్రా తొలి ప్రయత్నంలోనే ఈటెను 84.85 మీటర్ల దూరం విసిరి ఫైనల్‌కు అర్హత సాధించాడు. యూజిన్ వేదికగా జరిగిన 2022 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో సిల్వర్ గెలిచిన నీరజ్ చోప్రా.. 2023లో బుడపెస్ట్‌లో స్వర్ణం సాధించి సరికొత్త చరిత్రను సృష్టించాడు. పారిస్ ఒలింపిక్స్‌లో సిల్వర్ మెడల్ గెలిచాడు. ఈ సారి డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన నీరజ్ చోప్రాకు జర్మనీ, చెక్ రిపబ్లిక్ ఆటగాళ్లతో పాటు దాయాదీ పాకిస్థాన్ ప్లేయర్ అర్షద్ నదీమ్ నుంచి తీవ్ర పోటీ ఎదురు కానుంది. భారత్‌కే చెందిన సచిన్ యాదవ్‌తో కలిసి నీరజ్ చోప్రా గ్రూప్-ఏలో ఉండగా.. పాకిస్థాన్ ప్లేయర్ గ్రూప్-బీలో పోటీపడుతున్నాడు. క్వాలిఫికేషన్ రౌండ్‌లో ఈటెను 84.50 మీటర్ల దూరం విసరాల్సి ఉంటుంది. రెండు గ్రూప్స్ నుంచి టాప్-12 మెంబర్స్ ఫైనల్‌కు అర్హత సాధిస్తారు.ఈ టోర్నీలో నీరజ్ చోప్రా బంగారు పతకం సాధిస్తే.. అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో వరుసగా రెండు స్వర్ణాలు గెలిచిన మూడో జావెలిన్ త్రోయర్‌గా నిలిస్తాడు. గతంలో చెక్ లెజెండ్ జాన్ జీలెంజీ(1993, 1995), జర్మనీ ప్లేయర్ జోహన్నెస్ వెట్టెర్(2019, 2022) ఈ ఫీట్ సాధించారు. ప్రస్తుతం జాన్ జీలెంజీ నీరజ్ చోప్రాకు కోచ్‌గా వ్యవహరిస్తుండటం విశేషం.

# మా వందే

## మోడీ జీవితంపై బయోపిక్

### నటుడు ఉన్ని ముకుందన్ పోస్ట్




మలయాళం సినీ నటుడు ఉన్ని ముకుందన్.. ప్రధాని మోదీ పాత్రను పోషించనున్నారు. మోదీపై తీస్తున్న బయోపిక్‌లో అతను మోడీ రోల్ ప్లే చేయనున్నారు. అన్ని భారతీయ భాషల్లో ఈ చిత్రాన్ని రిలీజ్ చేయనున్నారు. ఈ ఫిల్మ్‌కు మా వందే అని టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ పేజీల్లో పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ప్రఖ్యాత ఫిల్మ్‌మేకర్ క్రాంతి కుమార్ సీహెచ్ ఈ సినిమాను డైరెక్ట్ చేయనున్నారు. ప్రధాని మోదీ పాత్రలో నటించనున్నానని, ఈ విషయాన్ని పంచుకునేందుకు సంతోషిస్తున్నానని, మా వందే -టైటిల్‌తో ఆ ఫిల్మ్ రిలీజ్ కానున్నదని నటుడు ఉన్ని ముకుందన్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. బుధవారం ప్రధాని మోదీ 75వ జన్మదినోత్సవం సంధ్భంగా ఈ ప్రాజెక్టును ప్రకటించారు. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పదని ఆ ఫిల్మ్‌కు ట్యాగ్‌లైన్ ఇచ్చారు. అహ్మద్‌బాద్‌లోనే పెరిగానని, తన చిన్నతనంలో మోదీని సీఎంగా చూశానని, ఆ తర్వాత 2023 ఏప్రిల్‌లో ఆయన్ను వ్యక్తిగతంగా కలుసుకున్నానని, ఆ సమయంలో మోదీపై తనకు ప్రత్యేక అభిమానం కలిగినట్లు- ముకుందన్ తెలిపారు. ఓ నటుడిగా ప్రధాని మోదీ పాత్రను పోషించడం పట్ల సంతోషంగా ఫీలవుతున్నానని, ఇది చాలా ఇన్‌స్పైరింగ్‌గా ఉందన్నారు. ప్రధాని మోదీ రాజకీయ జీవితం అసాధారణంగా సాగిందని, అయితే తాము తీయబోయే సినిమాలో మోదీని మరో కోణంలో చూపిస్తామని, తన మాతృమూర్తితో ఉన్న అనుబంధాన్ని ఆ ఫిల్మ్‌లో ఎక్కువగా ఫోకస్ చేయనున్నట్లు- నటుడు ఉన్ని ముకుందన్ తెలిపారు. ఎవరి ముందు తలవంచవద్దు అని గుజరాతీలో మోదీ చెప్పేవారని ఆయన గుర్తు చేశారు. ప్రధాన భాషల్లో మా వందే సినిమాను తీస్తామని, ఆ తర్వాత దాన్ని ప్రపంచవ్యాప్తంగా రిలీజ్‌చేయనున్నట్లు- ఆయన చెప్పారు. మోదీ బర్త్‌డే సందర్భంగా ఆయనకు విషెస్ తెలిపారు.




## వందకోట్ల క్లబ్‌లో చేరిన మిరాయ్ మూవీ

### శ్రియా వల్లనే కలసి వచ్చిందన్న తేజసజ్జా

యంగ్ హీరో తేజ సజ్జా నటి శ్రియా శరణ్‌పై ప్రశంసలు కురిపించారు. తనది ఈ సినిమాలో అమ్మ పాత్ర కాదు.. ఈ కథకు అమ్మ పాత్ర అని అన్నారు. ఆమె వల్లే ఈ సినిమాకు లక్ కలిసొచ్చిందన్నారు. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో ఆయన హీరోగా నటించిన చిత్రం 'మిరాయ్'. రితికా నాయక్ కథానాయిక. మంచు మనోజ్ కీలక పాత్ర పోషించారు. ఇటీ-వల విడులైన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. ఈ సందర్భంగా విజయవాడ పున్నమి ఘాట్‌లో నిర్వహించిన విజయోత్సవాల్లో తేజ సజ్జా మాట్లాడారు.తేజ సజ్జా, మనోజ్ ప్రధాన పాత్రల్లో నటించిన 'మిరాయ్' విజయాన్ని అందుకుంది. ఈ సినిమా సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రాగా.. తొలిరోజు రూ.20 కోట్ల వసూళ్లు రాబట్టింది. ఐదు రోజుల్లోనే రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. తమ సినిమా రూ.100 కోట్లు- సాధించడంపై తేజ సజ్జా, మంచు మనోజ్ ఆనందం వ్యక్తం చేస్తూ పోస్టులు పెట్టారు. ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. తాజాగా ఈ సినిమా సక్సెస్ మీట్‌ను విజయవాడలో ఘనంగా నిర్వహించారు. ప్రేక్షకులంతా కుటుంబంతో కలిసి సినిమా చూడాలన్న ఉద్దేశంతోనే దీని టికెట్ ధరలు కూడా పెంచలేదని నిర్మాత తెలిపారు. ఈ విజయం తర్వాత తనలో మరింత బాధ్యత పెరిగినట్లు- తేజ చెప్పారు. ఈ సినిమా దర్శకుడు కార్తిక్ ఘట్టమనేని ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. దీని సీక్వెల్‌లో నిధి అగర్వాల్ స్పెషల్ సాంగ్ ఉంటు-ందని తెలిపారు. నిధితో ఓ ప్రత్యేక పాట చిత్రీకరించామని.. మొదటి పార్ట్‌లో వాడలేకపోయామన్నారు.. సెకండ్ పార్ట్ కోసం కొన్ని ఐడియాలు సిద్ధంగా ఉన్నట్లు- చెప్పారు.

## టాలెంట్ ఉంటే అవకాశం అదే వస్తుంది

### ఎవరైనా హీరోలు కావచ్చన్న మంచు మనోజ్

ఇండస్ట్రీలో రాణించాలనే తపన ఉంటే ఎవరైనా హీరోలు కావొచ్చని నటుడు మంచు మనోజ్ అభిప్రాయపడ్డారు. ఇటీవల ఆయన కీలక పాత్రలో నటించిన మిరాయ్ చిత్రం భారీ విజయాన్ని సాధించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నిర్వహించిన సక్సెస్ మీట్‌లో ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సినిమా చూసిన తర్వాత మా అమ్మ నన్ను హత్తుకొని భావోద్వేగానికి గురైంది. నేను పోషించిన మహావీర్ లామా పాత్రపై ఆమెకు ఎంతో గర్వంగా అనిపించింది. అలాగే మా అక్క కూడా నాకు ప్రశంసలు అందించింది. కుటుంబసభ్యులతో కలిసి ఈ సినిమా చూడటం నాకు ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం అని మనోజ్ తెలిపారు. అభిమానుల మద్దతు గురించి మాట్లాడుతూ, నేను విజయం సాధించాలని నా అభిమానులు కోరుతున్నారు. వారి రుణం ఎప్పటికీ తీర్చుకోలేను. ఇప్పుడు నాకు ఇంత పెద్ద కుటుంబం ఉందని గర్వంగా చెప్పగలను అన్నారు. నిర్మాత విశ్వప్రసాద్ గురించి ప్రస్తావిస్తూ, ఇండస్ట్రీలో ఇలాంటి నిర్మాతలు చాలా అరుదు. రాజీపడకుండా సినిమాలు చేస్తున్నారు అని ప్రశంసించారు. మోహన్ బాబు కొడుకు, చిరంజీవి కొడుకు మాత్రమే కాదు, ఎవరైనా హీరో కావచ్చు. మౌళీ, నీ సినిమాలో ఎప్పుడైనా విలన్ పాత్ర ఉంటే నేను చేస్తాను. ఆ తర్వాత మా మిరాయ్ సంచలనం సృష్టిస్తోంది. అలాగే కిష్కింధ పూరి కూడా విజయాన్ని అందుకుంది. ఒకేసారి రెండు సినిమాలు హిట్ అవ్వగలవని నిరూపించాం అన్నారు. అలాగే రానున్న ఓజీ గురించి మాట్లాడుతూ, ఈ నెల తెలుగు సినిమా ఇండస్ట్రీకి మర్చిపోలేనిది. పవన్ కళ్యాణ్ గారి ఓజీ కొత్త రికార్డులు సృష్టిస్తుంది అని మనోజ్ ధైర్యంగా చెప్పుకొచ్చారు.

## లిటిల్ హార్ట్‌కు మహేశ్ బాబు ఫిదా

### సింజిత్...ఫోన్ ఆఫ్ చేయొద్దంటూ..పోస్ట్



చిన్న సినిమాగా విడుదలై సూపర్ హిట్ విజయాన్ని అందుకుంది లిటిల్ హార్ట్స్ ఇప్పటికే ఈ సినిమాపై ప్రశంసలు కురిపిస్తూ సినీ ప్రము-ఖులు పోస్టులు పెట్టారు. తాజాగా టాలీవుడ్ అగ్ర కథానాయకుడు మహేశ్ బాబు ఈ నవ్వుల రైడ్‌కు ఫిదా అయ్యారు. చిత్రబృందాన్ని అభినందిస్తూ.. ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. సంగీత దర్శకుడు సింజిత్‌ను ఉద్దేశిస్తూ ఫన్నీ కామెంట్ చేశారు. లిటిల్ హార్ట్స్.. ఆద్యంతం సరదాగా సాగే వినోదభరితమైన సినిమా. నటీనటు-లందరూ కొత్తవారే అయినా చాలా బాగా నటించారు. అద్భుతమైన నవ్వుల రైడ్ ఈ చిత్రం. సింజిత్ నువ్వు ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఎక్కడికీ వెళ్లొద్దు బ్రదర్.. ఎందుకంటే నువ్వు కొన్నిరోజుల్లో చాలా బిజీగా మారిపోతావ్ అని అన్నారు. దీంతో పాటు చిత్రబృందానికి ఆయన అభినందనలు తెలిపారు. ప్రస్తుతం మహేశ్ పోస్ట్ వైరల్ అవుతోంది. మహేశ్ ప్రత్యేకించి సంగీత దర్శకుడిని అలా అనడానికి కారణముంది. ఇటీవల సింజిత్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తాను మహేశ్‌కు వీరాభిమానినని చెప్పారు. మహేశ్ 'లిటిల్ హార్ట్స్' గురించి పోస్ట్ పెడితే తన ఆనందానికి హద్దులు ఉ ండవన్నారు. ఆ ఆనందంలో ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకుని వారం రోజులు ఎటైనా వెళ్లిపోతానన్నారు. అందుకే మహేశ్ తన పోస్ట్‌లో ప్రత్యేకంగా సింజిత్‌ను ఉ ద్దేశించి మాట్లాడినట్లు- తెలుస్తోంది.

## బర్ఫీ మూవీ సెట్‌లో దర్శకుడి తీరు బాధించింది

### ఆనాటి అనుభవం పంచుకున్న నటి ఇలియానా





టాలీవుడ్‌లో ఒక్కప్పుడు టాప్ హీరోయిన్లలో ఒకరిగా నిలిచిన గోవా బ్యూటీ- ఇలియానా, తెలుగు సినిమాలకు దూరంగా ఉండి చాలా కాలం అవుతుంది. అనంతరం కోలీవుడ్, బాలీవుడ్‌లలో కొన్ని చిత్రాలు చేసిన ఆమె, తన విదేశీ ప్రియుడిని వివాహం చేసుకుని ఇద్దరు పిల్లల తల్లిగా కొత్త జీవితం ప్రారంభించింది. ఇటీవల జరిగిన ఇంటర్వ్యూలో ఆమె వ్యక్తిగతం, వృత్తిగతం ఇలా అనేక విషయాలను పంచుకుంది. అందులో ముఖ్యమైన అంశం ఆమె తొలి హిందీ చిత్రం బర్ఫీ సమయంలో ఎదుర్కొన్న చేదు అనుభవం. ఇలియానా మాట్లాడుతూ.. ' 'బర్ఫీ' మూవీ సెట్ లో దర్శకుడు అనురాగ్ బసుతో నాకు ఒకసారి ఘర్షణ ఎదురైంది. ఆ రోజు చాలా హ్యాపీగా సెట్‌కి వెళ్లాను. కానీ అప్పటికే బసు సర్ మానసికంగా బాగోలేరు, ఏదో టెన్షన్‌లో ఉన్నారు. నేను వెళ్ళగానే నాపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. దాంతో నేను షాక్ అయ్యాను. నిజంగా చాలా బాధపడ్డాను. ఆ సమయంలో 'దాదా.. వినండి.. నేను ఈ పాత్రకు సరైన దానిని కాదని మీరు అనుకుంటే.. నా వర్క్ విషయంలో మీరు సంతోషంగా లేకుంటే నేను వెళ్ళిపోతాను. నేను మీ పై దావా వేయబోవడం లేదు. నేను వెళ్తున్నానని చెప్పాను. ఒక దశలో ఏడుస్తూ నిర్మాతకు కాల్ చేయాలనిపించిన సందర్భం కూడా ఉన్నాయి. కానీ తర్వాత పరిస్థితులను అర్థం చేసుకుని, అనురాగ్ బసుతో ఎలాగోలా అడ్జస్ట్ అయి సినిమా పూర్తి చేశా. చివరికి బర్ఫీ చిత్రానికి జాతీయ అవార్డు రావడం నాకు ఎంతో గర్వంగా అనిపించింది' అని ఇలియానా పేర్కొంది. క్రియేటివ్ రంగంలో ఎవరికైనా ఏమి నచ్చుతుందో, ఏమి నచ్చదో చెప్పలేం. కానీ ఆ అనుభవం నాకు బలాన్ని ఇచ్చింది అని కాన్ఫిడెంట్‌గా వెల్లడించింది.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNIVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**

18-09-25 Samayam_Layout 1 9/18/2025 5:13 AM Page 13



# పర్యాటకులను ఆకర్షించేలా మినీ ట్యాంక్ బండ్ ను తీర్చిదిద్దాలి

- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి
- రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగాల పనితీరుపై సమీక్ష



**నిజామాబాద్, సెప్టెంబర్ 17:( సమయం న్యూస్).** పర్యాటకులను విశేషంగా ఆకర్షించేలా నిజామాబాద్ నగరంలోని ఖిల్లా రఘునాథ చెరువు మినీ ట్యాంక్ బండ్ ప్రదేశాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి నగర పాలక సంస్థ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన మినీ ట్యాంక్ బండ్ తో పాటు న్యాల్ కల్ రోడ్ ఆర్టీసీ డిపో-2, పద్మానగర్, గౌతంనగర్ తదితర ప్రాంతాలను సందర్శించారు. ఆయా ప్రదేశాలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి అనువైన పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. మినీ ట్యాంక్ బండ్ వద్ద ఆహ్లాదకర వాతావరణం, ఉద్యానవనం, చిన్నారుల కోసం ప్లే జోన్ తదితర వసతులు ఉండడాన్ని గమనించిన కలెక్టర్, పర్యాటకులను ఆకర్షించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిరుపయోగంగా ఉన్న బాక్స్ క్రికెట్ ను వినియోగంలోకి తెచ్చేందుకు వీలుగా దీని నిర్వహణను ప్రైవేట్ వారికి వేలంపాట ద్వారా కేటాయించాలని ఆదేశించారు. రఘునాథ చెరువులో బోటింగ్ సౌకర్యాన్ని ప్రవేశపెట్టేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ వద్ద నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ మడిగెలకు పూర్తి స్థాయిలో అద్దె వసూలు చేయాలని, ప్రస్తుతం ఇందులో ఉంటున్న వారు అద్దె చెల్లించకపోతే వారి ఒప్పందాన్ని రద్దు చేసి కొత్త వారికి మడిగెలు అద్దెకు ఇవ్వాలని సూచించారు. దీనివల్ల నగరపాలక సంస్థకు ఆదాయం సమకూరుతుందని అన్నారు. పర్యాటకులను ఆకర్షించేలా పచ్చదనాన్ని పెంపొందిస్తూ, మరింత ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని అన్నారు. అనంతరం పద్మానగర్, న్యాల్కల్ రోడ్, గౌతంనగర్ లలో చేపట్టనున్న ఇంజనీరింగ్, రోడ్ల నిర్మాణ పనులకు సంబంధించిన ప్రదేశాలను కలెక్టర్ సందర్శించి, అధికారులకు సూచనలు చేశారు. గౌతంనగర్ లో మంచినీటి ట్యాంక్ కు మరమ్మ తులు జరిపించాలని, ట్యాంక్ చుట్టూ నీరు నిలువ ఉండకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

**రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగాల పనితీరుపై కలెక్టర్ సమీక్ష ..** నిజామాబాద్ నగర పాలక సంస్థ రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగాల పనితీరుపై కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం సాయంత్రం కార్పొరేషన్ కార్యాలయంలో సంబంధిత విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. వారం రోజుల క్రితం నిర్వహించిన సమీక్ష సందర్భంగా చేసిన సూచనలను పక్కాగా పాటిస్తు న్నారా, ఏమేరకు ప్రగతి సాధించారు అనే అంశాలను కలెక్టర్ పరిశీలించారు. టౌన్ ప్లానింగ్ విభాగం పనితీరులో ఆశించిన స్థాయిలో పురోగతి కనిపించడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే రెవెన్యూ విభాగం పనితీరులో మార్పు కానరాకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మ్యుటేషన్ లకు సంబంధించిన దరఖాస్తులను ఆన్లైన్ లో ఎంట్రీ చేయాలని సూచించినప్పటికీ ఎందుకు అలసత్వం వహిస్తున్నారని రెవెన్యూ విభాగం అధికారులను నిలదీశారు. ప్రతి దరఖాస్తును ఆన్లైన్ లో ఎంట్రీ చేయాలని ఆదేశించారు. దరఖాస్తుదారులే సంబంధిత పోర్టల్ ద్వారా మ్యుటేషన్ కోసం ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకునేలా విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. ఒకవేళ ఎవరైనా నేరుగా నగర పాలక సంస్థ కార్యాలయానికి వచ్చి దరఖాస్తు చేసుకుంటే, వారి దరఖాస్తులను కూడా రెవెన్యూ విభాగం అధికారులు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. పన్ను వసూళ్లు, మ్యుటేషన్ తదితర ప్రక్రియలు అన్నీ పూర్తి పారదర్శకంగా జరగాలని, జాప్యానికి తావు లేకుండా ఎప్పటికప్పుడు దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. అపరిష్కృతంగా ఉన్న పెండింగ్ దరఖా స్తులపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని కలెక్టర్ ఆదేశి ంచారు. పన్ను వసూళ్లు వంద శాతం జరగాలని, భవన నిర్మాణాలకు అనుమతులు, క్రమద్ధీకరణ ప్రక్రియలను వెంటవెంటనే చేపడుతూ నగర పాలక సంస్థకు ఆదాయ వనరులను పెంపొందించాలని సూచించారు. నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, అదనపు కమిషనర్ రవిబాబు, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# బాన్సువాడలో జాతీయ జెండా రెపరెపలాడింది



**బాన్సువాడ, సెప్టెంబర్ 17(సమయం న్యూస్):** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో జాతీయ పతాక ఆవిష్కరణలు ఘనంగా నిర్వహించబడ్డాయిసెప్టెంబర్ 17 సందర్భంగా నియోజక వర్గ వ్యాప్తంగా ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహించగా, బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ రెండు సందర్భాలు కలిసిన నేపథ్యంలో బాన్సువాడ లో దేశభక్తి జెండాలతో మార్మోగింది.సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి జాతీయ జెండాను ఆవిష్కరించి, ప్రజాస్వామ్యంలో ప్రజల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తుందని, ప్రజల సహకారమే అసలు శక్తి అని పేర్కొన్నారు.మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ బట్టు శ్రీహరి రాజు జాతీయ జెండాను ఎగురవేసి, పౌరసేవలో పారదర్శకత, నిబద్ధతతో ముందుకు సాగాలని సిబ్బందికి పిలుపునిచ్చారు.ఇక మరోవైపు, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ, నిజాం పాలన నుండి తెలంగాణ విముక్తి పొందిన చారిత్రక రోజున త్యాగాలను స్మరించుకోవాలని, ఆ త్యాగాల ఫలితంగానే ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ లభించిందని గుర్తుచేశారు.ఆర్య సమాజం ఆధ్వర్యంలో ఆర్య సమాజ్ మందిరంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్య సమాజ ప్రతినిధులు యువతలో దేశభక్తిని పెంపొందించుకోవాలని, సాంఘిక సమానత్వాన్ని పాటించాలనే సందేశాన్ని ఇచ్చారు.

ఈ కార్యక్రమాల్లో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు..

# తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్ చాట్



**హైదరాబాద్ సెప్టెంబర్ 17( సమయం న్యూస్).:** తెలం గాణలో ప్రస్తుతం ముఖ్యమంత్రి నియంతలా వ్యవహ రిస్తున్నారని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో గ్రూప్-1 అభ్యర్థులు, విద్యార్థులు కనీసం రౌండ్‌టేబుల్ సమావేశం కూడా పెట్టుకోలేని పరిస్థితి ఉందని ఆయన అన్నారు. అన్ని వర్గాల పైన ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహ రిస్తోందని, స్కూళ్లు, కాలేజీలు మూతపడ్డాయని, ఆరోగ్యశ్రీ సేవలు రద్దు చేయడంతో హాస్పిటళ్లు స్తంభించాయని విమర్శించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి న తర్వాత చేసిన ఒక్క పని అయినా చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఆశా వర్కర్లు, రేషన్ డీలర్ల ఆందోళనలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సచివాలయానికి రావడం లేదని, గతంలో ప్రగతి భవన్ గురించి అనేక అబద్ధాలు చెప్పారని కేటీఆర్ గుర్తుచేశారు.

**రేవంత్ రెడ్డి వేధింపుల వల్లనే మెట్రో ప్రాజెక్టు నుంచి ఎల్&టీ తప్పుకుంటున్నది..** ముఖ్యమంత్రి బెదిరింపులు, ముడుపుల కోసం వేధింపులు తట్టుకోలేకనే హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు నుంచి ఎల్%టీ సంస్థ వైదొలుగుతోందని కేటీఆర్ అన్నారు. గతంలో ఎల్%టీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్‌ను జైల్లో పెడతానని బెదిరించారని, ఇలాంటి దుర్మార్గమైన చర్యల వల్ల ప్రైవేట్ కంపెనీలు రాష్ట్రం నుంచి వెళ్లిపోతున్నాయని విమర్శిం చారు. రాష్ట్ర ప్రభుత్వానికి బాధ్యత లేకుండా వ్యవహరిస్తే ప్రైవేట్ కంపెనీలు ఎందుకు ఉంటాయని ప్రశ్నించారు. త్వరలో గతంలో వివాదాస్పదమైన ఎంఆర్ సంస్థ ఆస్తులను రేవంత్ రెడ్డి అమ్మబోతున్నారని, ఇందులో ఆయన ఎంత కమిషన్ తీసుకున్నారో తెలుస్తుందని అన్నారు. గతంలో పలు కంపెనీలపై ఉన్న కేసులను అడ్డుపెట్టుకుని సెటిల్‌మెంట్లు చేసుకుంటున్నారని, అన్ని కంపెనీల నుంచి ముడుపులు తీసుకుంటున్నారని ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజీకి మరమ్మతులు చేయాల్సిందిపోయి, పంపులు ఆన్ చేసి నీళ్లు ఎత్తిపోయాల్సిందిపోయి పక్కన పెట్టారని అన్నారు.

**రాష్ట్రంలో కొత్త పార్టీల ఏర్పాటుపై కేటీఆర్ కామెంట్స్**

ప్రజాస్వామ్యంలో ఎవరికైనా పార్టీ పెట్టే హక్కు ఉందని, తమ వాయిస్ వినిపించే హక్కు ఉందని కేటీఆర్ అన్నారు. కొత్త పార్టీలు పెట్టుకుని తమ విధానాలను ప్రజలకు చెప్పి వారి దగ్గరకు వెళ్లవచ్చని స్వాగతించారు. తాము బతుకమ్మ చీరలు కులం, మతం, అంతం, వేదం లేకుండా అందరికీ ఇచ్చామని, అయితే ఈ ప్రభుత్వం కొందరికి మాత్రమే ఇస్తోందా అని ప్రశ్నించారు.

**కాంగ్రెస్ ప్రభుత్వ బంధుప్రీతిపై కేటీఆర్ స్పందన**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో బంధుప్రీతి లేదన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు కేటీఆర్ దీటుగా స్పందించారు. సుజన్ రెడ్డి, అమిత్ రెడ్డిలకు వందల కోట్ల కాంట్రాక్టులు కొత్తగా ఇచ్చారని, మరి బంధుప్రీతి లేని ప్రభుత్వంలో ఈ కాంట్రాక్టులు ఎలా వస్తున్నాయని ప్రశ్నించారు. ముడుపులు వసూలు చేసి ఢిల్లీకి పంపించడమే రేవంత్ రెడ్డి ఏకైక పని అని ఆరోపించారు. అసెంబ్లీలో మైక్ ఇస్తే తాము కూడా మాట్లాడతామని, ప్రభుత్వాల తీరును వివరిస్తామని అన్నారు.

**నేతన్నలపై రేవంత్ కోపం**

**డ్రగ్స్ వ్యవహారంపై కేటీఆర్ ప్రశ్నలు**

తనపై ఉన్న వ్యక్తిగత కోపాన్ని రేవంత్ రెడ్డి సిరిసిల్ల నేతన్నల పైన తీర్చుకుంటున్నారని కేటీఆర్ మండిపడ్డారు. సిరిసిల్ల నేతన్నల పొట్ట కొట్టి, మొత్తం పరిశ్రమను అల్లకల్లోలం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో రూ. 12 వేల కోట్ల విలువైన డ్రగ్స్ దొరికినా ముఖ్యమంత్రికి కనీసం సమాచారం లేదని, దేశంలోనే రెండో అతిపెద్ద డ్రగ్స్ దందా రాష్ట్రంలో జరగడం దారుణమని అన్నారు. ఇంత పెద్ద అరాచకం జరుగుతుంటే ఈగల్ టీం, హైడ్రా అంటూ ఎందుకు తమాషాలు చేస్తున్నారని ప్రశ్నించారు. అసలు హైడ్రా ఇప్పటిదాకా ఏం పని చేసిందని, ఇవన్నీ చేస్తే వర్షం వచ్చినప్పుడు హైదరాబాద్ నగరం ఎందుకు మునిగిపోతుందని నిలదీశారు.

**పార్టీ మారిన ఎమ్మెల్యేల పరిస్థితి 'కుడితిలో ఎలుకల' మాదిరిగా మారింది..** పార్టీ మారిన ఎమ్మెల్యేల పరిస్థితి 'కుడితిలో ఎలుకల' మాదిరిగా మారిందని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన నియోజకవర్గ నాయకుల పరిస్థితి చూస్తే జాలి కలుగుతోందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పోరాడిన ప్రతి ఒక్కరూ దారుణంగా మోసపోయారని అన్నారు. నిజంగా రాష్ట్రంలో అద్భుత పాలన ఉంటే వెంటనే ఉప ఎన్నికలు పెట్టాలని సవాలు విసిరారు. బీఆర్ఎస్ గుర్తుపై గెలిచి కాంగ్రెస్ బీ-ఫారమ్‌తో పోటీ చేసిన దానం నాగేందర్ స్పీకర్‌ను ఎందుకు కలుస్తున్నారని ప్రశ్నించారు.

**రీజినల్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్ మార్పుపై కాంగ్రెస్ పై కేటీఆర్ ఆరోపణలు..** రీజినల్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్‌ను తమ ప్రభుత్వం ఉన్నప్పుడు రూపొందించామని, కానీ దాన్ని పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం తమ సొంత ప్రయోజనాల కోసం మార్చుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. దీంతో వేలాది మంది రైతులు తమ భూములు కోల్పోయే ప్రమాదంలో ఉన్నారని అన్నారు. ఫోర్త్ సిటీ దగ్గర ఉన్న తమ భూముల కోసం అలైన్‌మెంట్ మార్చి, రీజినల్ రింగ్ రోడ్ స్వరూపాన్ని మార్చేశారని, దీని వల్ల అనేక మంది రైతులు నష్టపోతున్నారని తెలిపారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు నిధులు లేవంటున్న ప్రభుత్వం, రీజినల్ రింగ్ రోడ్ కోసం మాత్రం తమ భూములకు లాభం చేకూర్చడానికి భూములు తీసుకుంటామని చెబుతోందని విమర్శించారు. రీజినల్ రింగ్ రోడ్డుకి, ఫోర్త్ సిటీకి మధ్యలో వేస్తున్న రోడ్డు కేవలం రేవంత్ రెడ్డి, జైపాల్ రెడ్డి కుటుంబ సభ్యుల భూముల కోసం వేస్తున్నారని, ఈ రోడ్డు వెంబడి అనేక మందితో భూములు కొనుగోలు చేసి ఇప్పటికే ఒప్పందాలు చేసుకున్నారని అన్నారు.ఎలాంటి భూసేకరణ అవసరం లేకుండా రూపొందించిన ఎయిర్-పోర్ట్ ఎక్స్‌ప్రెస్‌వేని రేవంత్ రెడ్డి రద్దు చేశారని కేటీఆర్ అన్నారు. రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని భూములన్నిం టినీ అమ్ముతున్నారని, ఎయిర్‌పోర్ట్ ఎక్స్‌ప్రెస్‌వే రద్దుతో ఐటీ పరిశ్రమ విస్తరణకు విఘాతం కలిగిందని చెప్పారు. గతంలోనే ఎక్స్‌ప్రెస్‌వే కోసం భూమిని ఔటర్ రింగ్ రోడ్డు ప్లాన్‌లో ఉంచామని, మెట్రో రైల్ కోసం ఉంచిన భూమిని ప్రస్తుతం వాడుకోవచ్చని చెబుతున్నా, ఈ ప్రభుత్వం మూర ంగా రద్దు చేసిందని అన్నారు. ఒక మంత్రి 'మా ప్రభుత్వం వచ్చేది లేదు, చచ్చేది లేదు' అంటుంటే, ఇంకొక మంత్రి 'రీజినల్ రింగ్ రోడ్ వచ్చేది లేదు, వచ్చేది లేదు' అంటున్నాడని ఎద్దేవా చేశారు.

'హైడ్రా' కాస్త 'హైడ్రామా' అయిందని, 'హైడ్రా'కు పెద్ద వాళ్ళు కనిపించరని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తమ చేతి గుర్తును తీసివేసి బుల్డోజర్ గుర్తును పెట్టుకోవాలని సూచించారు.

**కాంగ్రెస్ తరఫున గెలిచిన ఎనిమిది మంది ఎంపీలను బీజేపీకి మేకలు, గొర్రెల మాదిరిగా అమ్మేసిన రేవంత్ రెడ్డి..** రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అన్నింటినీ అమ్మేస్తాడని, గతంలో పీసీసీ పీఠాన్ని కొని, కాంగ్రెస్ తరపున గెలిచిన ఎనిమిది మంది ఎంపీలను బీజేపీకి మేకలు, గొర్రెల మాదిరిగా అమ్మేశాడని ఆరోపించారు. రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ అని ఎవరూ అనుకోవడం లేదని, ఆయన ముమ్మాటికీ బీజేపీ మనిషే అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా మీడియా మేనేజ్‌మెంట్, పీఆర్ మేనేజ్‌మెంట్ మీద నడుస్తోందని, క్షేత్రస్థాయిలో ఏం జరగడం లేదని విమర్శించారు. ఇప్పటిదాకా ఒక్క గొప్ప కార్యక్రమాన్ని కూడా ఈ ప్రభుత్వం చేపట్టలేదని, రేవంత్ రెడ్డి ఇప్పటిదాకా చేసిన ఏకైక పని ఏదో చెప్పమనండి అని సవాల్ విసిరారు. రాష్ట్రంలో ఉన్న ఉద్యోగులు, నిరుద్యోగులు, రైతులు, వృద్ధులు ఇలా ఏ ఒక్క వర్గం అయినా రేవంత్ రెడ్డితో సంతోషంగా ఉన్నారా అని ప్రశ్నించారు. నిజంగా పాలన బాగుంటే రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ మూడు రంగుల జెండా పాట ఎందుకు వినిపించడం లేదని అన్నారు.

**స్థానిక ఎన్నికలు, ప్రజా పాలనపై విమర్శలు**


రానున్న సంవత్సర కాలంలో స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు జీహెచ్ఎంసీ ఎన్నికలు, ఉప ఎన్నికలు వరుసగా వస్తాయని, కనీసం కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేనంత బలహీనంగా ఉందని కేటీఆర్ అన్నారు. ప్రజల చైతన్యాన్ని కాంగ్రెస్ పార్టీ తక్కువ అంచనా వేస్తోందని, ప్రజాపాలన అని చెప్పి కోటిన్నర మంది నుంచి దరఖాస్తులు తీసుకొని ఎంతమందికి లబ్ధి జరిగిందో చెప్పాలని డిమాండ్ చేశారు. అన్ని కార్పొరేషన్ల పేరుతో వచ్చిన డబ్బులను కాంగ్రెస్ యువ వికాసం పేరుతో మోసం చేసే ప్రయత్నం చేసిందని ఆరోపించారు.

**గ్రూప్-1 పరీక్ష, యువతకు మోసం అంశంపై ఆందోళన..** 'రేవంత్ రెడ్డి యువతతో పెట్టుకుంటే ఏమవుతుందో తెలియదు' అని కేటీఆర్ హెచ్చరించారు. ఇప్పుడు యువతతో రేవంత్ రెడ్డి పెట్టుకున్నారని, ఆయన పతనం తప్పదని అన్నారు. గ్రూప్-1 పరీక్షలో జరిగిన అవకతవకలను రాష్ట్ర హైకోర్టు గుర్తించిందని, విద్యార్థులకు జరిగిన నష్టాన్ని కూడా గుర్తించిందని తెలిపారు. మూడు కోట్ల రూపాయలకు గ్రూప్-1 ఉద్యోగాలు అమ్ముకున్నారని అభ్యర్థులే చెబుతున్నారని, ఏ మంత్రి డబ్బులు తీసుకున్నారో అభ్యర్థులనే అడగాలని అన్నారు. ఆ మంత్రి పేరును కూడా అభ్యర్థులు చెప్పారని తెలిపారు. ఈ విషయంలో ఎవరికైనా ఇబ్బందులు ఉంటే హైకోర్టును ఆశ్రయించవచ్చని సూచించారు. కొంతమంది గ్రూప్-1 అభ్యర్థుల కుటుంబాలను తమపై ఎగదోస్తే ప్రభుత్వానికి ఏమొస్తుందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 29 తో తీవ్రమైన నష్టం చేసిందని, ఇంత దారుణమైన పరిస్థితి, అవినీతి గ్రూప్-1 పరీక్షల్లో జరుగుతుంటే బీజేపీ ఎందుకు మౌనంగా ఉందని నిలదీశారు. గతంలో పేపర్ లీక్ అంటూ సీబీఐ విచారణ అంటూ హడావిడి చేసిన బీజేపీ ఇప్పుడు ఎందుకు నిలదీయడం లేదని ప్రశ్నించారు. సీబీఐ విషయంలో రాహుల్ గాంధీది ఒక మాట, రేవంత్ రెడ్డిది ఇంకొక మాట అని ఎద్దేవా చేశారు.

**హైదరాబాద్‌లో శాంతిభద్రతల పరిస్థితి పూర్తిగా దిగ జారింది**

హైదరాబాద్ నగరంలో ఇద్దరు ఆడబిడ్డలు హత్యకు గురైతే ప్రభుత్వం నుంచి కనీసం స్పందన లేదని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడబిడ్డల మరణాలు అనుమానాస్పద అత్యాచారాలుగా కనిపిస్తున్నా, ప్రభుత్వం కనీసం మాట్లాడడం లేదని, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఆడబిడ్డల ప్రాణాలు అంత చులకన అయిపోయాయని అన్నారు. రాష్ట్ర హోం శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి స్పందించలేదని, హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించిపోయాయని విమర్శించారు.

**బీసీ డిక్లరేషన్, రిజర్వేషన్లపై వ్యాఖ్యలు,...** 'బీసీ డిక్లరేషన్‌కి సంబంధించి అప్పుడే ఇన్ని షరతులు పెట్టేది ఉండేనా' అని కేటీఆర్ ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయినప్పుడు బీసీ రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి ఇప్పుడు మోసం చేస్తున్నారని ఖరాఖండిగా చెప్పారు. ఇది రేవంత్ రెడ్డి గతంలో రాష్ట్రాలకు రిజర్వేషన్లు పెంచుకునే అధికారం ఇస్తే ఉరితీయాలని అన్నారని గుర్తుచేశారు.



# పోచారం ప్రజల మనిషి సిద్ధాపూర్‌లో ఆత్మీయ సమ్మేళనం

**కామారెడ్డి సెప్టెంబర్ 17(సమయం న్యూస్) :** బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం



సిద్ధాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

"పోచారం శ్రీనివాస్ రెడ్డి గారు ప్రజల మనిషి. ఆయనకు ప్రజలే దేవుళ్లు. ఆయన జీవితమంతా ప్రజాసేవకే అంకితం చేశారు. మొదటి టర్మ్‌లోనే మంత్రి పదవి దక్కడం ఆయన పనితీరుపై ఉన్న నమ్మకానికి నిదర్శనం. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలుగుదేశం పార్టీ ద్వంద్వ వైఖరివల్ల తెలంగాణ యువత ఆత్మబలిదానాలనుఆగిపోవాలంటే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ను వ్యతిరేకిస్తున్న టీడీపీ వైఖరిని నిరసిస్తూ, కేసీఆర్ వెంట నడిచిన తొలి టీడీపీ సీనియర్ నాయకుడు కూడా ఆయనే. ఆయన నిర్ణయం తర్వాతే ఉమ్మడి జిల్లాలో తెరాసకు పెద్ద బలం లభించిందని ఆ బలం తెలంగాణ ఉద్యమానికి కొత్త ఊపునిచ్చింది" అని గుర్తుచేశారు. అలాగే, పోచారం శ్రీనివాస్ రెడ్డి గారి శ్వాస, ధ్యాస ఎల్లప్పుడూ తన నియోజకవర్గ ప్రజలేనని, ఆయన చేసిన ప్రతి అభివృద్ధి పని కళ్లముందే నిలుస్తుందని, విద్య, వ్యవసాయం, వైద్య రంగాల్లో ఆయన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందని కొనియాడారు.

### సిద్ధాపూర్‌లో కీలక పరిణామం – పెద్ద ఎత్తున మద్దతు

ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన పలు నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఏనుగు రవీందర్ రెడ్డి అనుచరులు ఈ సమావేశంలో సంచలన నిర్ణయం తీసుకున్నారు. జాకోరా సొసైటీ అధ్యక్షులు శ్రీ దశరథ్ గారు, ఆయన సతీమణి %–% సిద్ధాపూర్ మాజీ సర్పంచ్ శ్రీమతి కలియా భాయి గారు, చెల్క తండా మాజీ సర్పంచ్ శ్రీ సంతోష్ గారు, జాకోరా సొసైటీ ఉపాధ్యక్షులు శ్రీ గఫర్ గారు మరియు వారి అనుచరులు కలిసి సుమారు 500 మందికి పైగా కార్యకర్తలు, ఏనుగు రవీందర్ రెడ్డి విధివిధానాలు నచ్చక, ఈ రోజు నుండి తమ పూర్తి మద్దతు పోచారం భాస్కర్ రెడ్డి గారికే అందిస్తున్నామని ప్రకటించారు

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ పుట్టినరోజు వేడుకలు

● సీనియర్ నాయకులు కర్రే వెంకటేశం

**వెల్దుర్తి సెప్టెంబర్ 17,(సమయం న్యూస్):** దేశ ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదినం



పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపారు. వెల్దుర్తి మండలం బస్వాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మోడీ దీర్ఘాయుష్షు, మంచి ఆరోగ్యం కోసం శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున దేవస్థానం లో స్వామివారికి అభిషేకం అర్చన, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నర్సాపూర్ నియోజకవర్గం హత్నూర మండలంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని పార్టీ నాయకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పడిగదాసు,సీనియర్ నాయకులు కర్రెవెంకటేశం, ప్రధాన కార్యదర్శి మల్లేశం గౌడ్, మాజీ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు కుస్తి బాలకిషన్, బూత్ అధ్యక్షులు కొండి రమేష్, రంజిత్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, బాబు వినయ్ మరియు విక్రమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నిరుద్యోగ దినంగా మోడీ జన్మదినాన్ని పాటించిన యువజన కాంగ్రెస్

**బాన్సువాడ, సెప్టెంబర్ 17 (సమయం న్యూస్) :** ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని య-




ువజన కాంగ్రెస్ జాతీయ నిరుద్యోగ దినంగా పాటించింది. జాతీయ యువజన కాంగ్రెస్ పిలుపు మేరకు బాన్సువాడ పట్టణ కేంద్రంలో వినూత్న కార్యక్రమాలు నిర్వహించారు.

కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో య-ువకులు టీ అమ్మడం, బైక్ మెకానిక్ షాప్‌లో రిపేర్ పనులు చేయడం వంటి కార్యక్రమాల ద్వారా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ "మోదీ ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు కల్పిస్తానని ఎన్నో హామీలు ఇచ్చింది. కానీ ఇప్పటికీ వేల సంఖ్యలో ఖాళీలు ఉన్నా నోటిఫికేషన్లు విడుదల చేయక నిరుద్యోగులను దోచుకుంటోంది. ఓటు చోరీ, మోసపూరిత పద్ధతులతో అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోవడం లేదు. వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేసి నిరుద్యోగులను ఆదుకోవాలి" అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ మన్సూర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ తిరుమల్ రెడ్డి, సలీం, శ్రీనివాస్ జాదవ్, అందే రమేష్, మెహరాజ్, మౌస్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా ప్రభుత్వ పాలన

● మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 17:( సమయం న్యూస్ ) :** పేద ప్రజలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, నేలకొండపల్లి మండల కేంద్రం ప్రధాన రహదారి సెంట్రల్ లైటింగ్ ను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు .నేలకొండపల్లి మండలం నందిగామ బ్రాంచ్ కెనాల్ 16 నుంచి అజయ్ తండా వరకు 4 కోట్ల 50 లక్షలతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణం, రాజేశ్వరపురం గ్రామంలో 20 లక్షలతో, మోటాపురం గ్రామంలో 15 లక్షలతో, కొత్త కొత్తూరు గ్రామంలో 15 లక్షలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని గత పాలకులు అప్పుల కుప్పగా తయారు చేశారని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలులో వెనక్కి తగ్గడం లేదని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా సహాయం 12 వేలకు పెంపు, సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, పాత రేషన్ కార్డులలో కొత్త పేర్లు నమోదు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు .సన్న వడ్లు పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. 25 లక్షల రైతులకు 21 వేల కోట్ల రూపాయలతో రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు. 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల రైతుల ఖాతాలో రైతు భరోసా క్రింద జమ చేయడం జరిగిందని అన్నారు గత ప్రభుత్వం పేదలకు సొంతిల్లు అందించే పథకం నిర్లక్ష్యం చేసిందని, ప్రజా ప్రభుత్వం 22 వేల 500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రతి సోమవారం డబ్బులు విడుదల చేస్తున్నామని అన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో మూడు విడతల్లో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని అన్నారు. కొత్తకొత్తూరు గ్రామంలో నేలకొండపల్లి మండలానికి సంబంధించి కళ్యాణ లక్ష్మి/షాదీముబారక్ లబ్ధిదారులకు మంత్రి చెక్కుల పంపిణీ చేశారు. పాలేరు నియోజ కవర్గ ప్రత్యేక అధికారి రమేష్, జిల్లా వ్యవసాయ అధి కారి పుల్లయ్య, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, మిషన్ భగీర థ ఇఇ వాణిశ్రీ, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# ప్రముఖ సెలెబ్రిటీ ఫోటోగ్రాఫర్స్ చేత ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ.

**హైదరాబాద్ సెప్టెంబర్ 17(సమయం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ మరియు ఫోటో టెక్ % ఎడిట్ పాయింట్ ఇండియా సంయుక్తంగా నిర్వహిస్తున్న ఫోటో ట్రేడ్ ఎక్సపో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాజకీయ, పారిశ్రామిక, సినీ హీరోలు, నిర్మాతలు, కళాకారులు, ఐఏఎస్ అధికారులు, ఐపీఎస్ అధికారులు, జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, ప్రముఖ సెలబ్రిటీలు, అనేక మంది ప్రముఖ ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ ఎస్. వెంకట్ రెడ్డి, అధ్యక్షులు ఎస్.కె. హుస్సేన్ , రాష్ట్ర కార్యదర్శి సిరి రవి , రాష్ట్ర కోశాధికారి బీమిడి మాధవరెడ్డి కలిసి పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇంతటి ప్రముఖ సెలబ్రిటీలు, అధికారులు, ఫోటోగ్రాఫర్స్ అందరూ అసోసియేషన్‌కు మద్దతుగా నిలబడడం చాలా సంతోషకరమని, అందరూ కలిసి ఈ ఎక్స్పోను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం ఫోటోగ్రఫీ రంగంలో కొత్త టెక్నాలజీలు, ఆధునిక పోకడలను పరిచయం చేయడంతో పాటు, వ్యాపార అవకాశాలను పెంచే దిశగా ఒక మైలురాయిగా నిలుస్తుందని వారు ఆకాంక్షించారు. ఎక్స్పో నిర్వాహకులు ఫోటో టెక్ చైర్మన్ శ్రీ అభిమన్యు రెడ్డి మరియు ఎడిట్ పాయింట్ ఇండియా చైర్మన్ శ్రీ ఇప్పలపల్లి రమేష్ మాట్లాడుతూ, తెలంగాణ ట్రేడ్ ఎక్స్పో ఈ స్థాయిలో నిలబడడానికి తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ అందించిన సహకారమే కారణమని, ఈ సందర్భంగా అసోసియేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వారు ఈ ఎక్స్పో ద్వారా ఫోటోగ్రఫీ రంగంలో కొత్త ఆవిష్కరణలను, సాంకేతికతలను పరిచయం చేయడం ద్వారా ఈ




రంగంలోని వ్యాపారులు, కళాకారులు మరింత అభివృద్ధి సాధించేలా ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ సీనియర్ నాయకులు, ట్రేడర్లు, వివిధ జిల్లాల నాయకులు పాల్గొన్నారు. ఈ ఎక్స్పోను 19, 20, 21 తేదీలలో మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా, కొత్త టెక్నాలజీలు, కొత్త పోకడలను అందిపుచ్చుకొని, వ్యాపారులు తమ వ్యాపారాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని, విజయవంతమైన భవిష్యత్తు దిశగా ముందుకు సాగాలని వనస్థలిపురం అసోసియేషన్ ఆకాంక్షించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి శ్రీ భీముని మాధవ రెడ్డి , రాష్ట్ర కుటుంబ భరోసా ఇంచార్జ్ శ్రీ నాగరాజు , రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీ లక్ష్మారెడ్డి , ఈస్ట్ జోన్ కుటుంబ ఇంచార్జ్ శ్రీ హరీష్ , నాగోల్ అధ్యక్షులు శ్రీ సహదేవ్ , వనస్థలిపురం అధ్యక్షులు శ్రీ శీలం రామ్ రెడ్డి , శ్రీ సాయి వర్మ , శ్రీ ప్రసాద్ , శ్రీ బాలకృష్ణ , శ్రీ వెంకటేష్ , శ్రీ వెంకట్,శ్రీ విమల్, శ్రీ సుబ్బారెడ్డి, శ్రీ అశోక్ , శ్రీ కృష్ణ, శ్రీ రాజేష్ , శ్రీ శ్రీధర్, శ్రీ సందీప్ , శ్రీ శ్రవణ్ , శ్రీ జెల్లా శ్రీనివాస్ , తదితర అసోసియేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ ఎక్స్పో విజయవంతం కావాలని, ఫోటోగ్రఫీ రంగంలో కొత్త ఒరవడిని సృష్టించాలని అందరూ కలిసి కోరుకున్నారు.

# బీజేపీ ఆధ్వర్యం లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**బాన్సువాడ, సెప్టెంబర్ 17 (సమయం న్యూస్) :** భారతీయ జనతా పార్టీ బాన్సువాడ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బాన్సువాడ బీజేపీ కార్యాలయంలో పార్టీ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఎండల లక్ష్మీనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. తరువాత పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదినోత్సవం సందర్భంగా ప్రత్యేక అర్చన, అభిషేకం నిర్వహించి అన్నదానం చేపట్టారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి విజయవంతంగా పూర్తి చేశారు. ఎండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర్యం 1947 ఆగస్టు 15న వచ్చినా తెలంగాణ ప్రాంతానికి మాత్రం 1948 సెప్టెంబర్ 17న విమోచనం లభించిందని తెలిపారు. అప్పటి రజాకారులు ప్రజల ప్రాణాలు తీయడం, మహిళలపై దారుణాలు జరపడం వల్ల ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారని చెప్పారు. అనేకమంది ప్రాణత్యాగాల ఫలితం గానే తెలంగాణ విముక్తి పొందిందని గుర్తుచేశారు. గతంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న అధికారికంగా విమోచన దినోత్సవం నిర్వహిస్తామని హామీ ఇచ్చి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తిచేసుకున్నా ఈ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకపోవడం సిగ్గుచేటని అన్నారు.



కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం హైదరాబాదులో తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహిస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో బీజేపీ ప్రభుత్వం తెలంగాణలో ఏర్పడుతుందని, ఆ సమయంలో ఈ దినోత్సవాన్ని అధికారికంగా జరుపుతామని ధృవీకరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు కొనాల గంగారెడ్డి, రూరల్ అధ్యక్షులు మజ్జిగ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, మక్కన్న అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శులు చిరంజీవి, ఉమేష్, నాగరాజు, దత్తు, ఉపాధ్యక్షులు గజ్జల మహేష్, అనిల్, రామకృష్ణ, సీనియర్ నాయకులు శ్రీధర్, సాయిలు, మోహన్ రెడ్డి, విఠల్ రెడ్డి, నసురాబాద్ మండల అధ్యక్షుడు చందూరి హనుమాన్లు, బీర్కూర్ మండల అధ్యక్షుడు సాయికిరణ్, అలాగే బీజేపీ నాయకులు సాయిబాబా, చీకటి రాజు, పాశం భాస్కర్ రెడ్డి, కొండని గంగారం, అశ్విన్ గుప్త, విశాల్, సాయి రెడ్డి, శంకర్, అంజయ్య, సంతోష్, నాగరాజ్, లక్ష్మణ్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జల సంక్షేమమే గీటురాయిగా ప్రజా ప్రభుత్వ పాలన సాగుతోంది

### రాష్ట్ర ట్రైకార్ చైర్మెన్ బెల్లయ్య నాయక్

**జయశంకర్ భూపాల పల్లి సెప్టెంబర్ 17( సమయం న్యూస్)**

ఎందరో మహనీయుల త్యాగఫలం మన తెలంగాణ. పరిపాలనలో, ప్రతి నిర్ణయం సందర్భంలో వారి త్యాగాలు గుర్తుంటాయని, నాలుగు కోట్ల ప్రజల సంక్షేమమే గీటురాయిగా ప్రజా ప్రభుత్వ పాలన సాగుతోందని, తెలంగాణ ప్రజలే ఈ రాష్ట్ర ప్రస్థానానికి నావికులని, వారి ఆలోచనలే ప్రభుత్వ ఆచరణ, వారి ఆకాంక్షలే... ప్రభుత్వ కార్యాచరణ తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ డా బెల్లయ్య నాయక్ అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముందుగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 77 సంవత్సరాల క్రితం తెలంగాణ గడ్డపై రాచరికానికి, నియంతృత్వానికి, పెత్తందారీ తనానికి వ్యతిరేకంగా సాయుధ వీరులు నిజాం నిరంకుశ రాజును, ఆనాటి రాచరిక వ్యవస్థను ముట్టడించి తెలంగాణ బానిస సంకెళు తెంచిన చారిత్రాత్మక ఘట్టం సెప్టెంబర్ 17, 1948న మన రాష్ట్ర రాజధాని హైదరాబాద్ గడ్డపై ఆవిష్కృతమైందన్నారు. రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవం కోసం రాచరిక పోకడపై చేసిన తిరుగుబాటు అది పేర్కొన్నారు. తెలంగాణ అంటే త్యాగం. ఆ త్యాగాలకు ఆద్యుడు దొడ్డి కొమురయ్య, వరంగల్ కు చెందిన షేక్ బందగి భాను నాయక్ లకు నివాళులర్పించారు. తమ ప్రాణాలను ఒడ్డి సాయుధ పోరాటానికి ఊపిరి పోసిన నాటి సాయుధ పోరాటంలో ఎందరో తమ జీవితాలను త్యాగం చేశారని కొనియాడారు. సర్వం కోల్పోయినా లక్ష్య సాధనలో వెనుకంజ వేయక ఆనాటి సాయుధ పోరాటంలో ప్రాణాలు వదిలిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు.

సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రస్థానంలో అత్యంత కీలకమైన రోజని, ఈ శుభదినాన్ని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించామని తెలిపారు. సెప్టెంబర్ 17, 1948న తెలంగాణ ప్రజలు నిజాం రాచరిక వ్యవస్థను కూలదోసి... ప్రజాస్వామ్య ప్రస్థానానికి నాంది పలికారన్నారు. ప్రజా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం 4 కోట్ల ప్రజల ఆకాంక్ష, వారి ఆలోచన, నాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి, గడిచిన పదేళ్లలో ప్రజలు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుతో తమ భాధలు తీరతాయని ఆశించారో అవి నెరవేరలేదన్నారు. ప్రభుత్వ ఆశ, ఆలోచన, ఆచరణ ప్రతీది ప్రజా కోణమేనని, అందుకే ఈ శుభ దినాన్ని ప్రజా పాలన దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రాణ త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో పాలన పారదర్శకంగా, బాధ్యతగా ఉండాలని, ప్రతి నిర్ణయంలో ప్రజల కోణం ఉండాలని, అమరుల ఆశయాలు ఉండాలని, యువత ఆకాంక్షలు ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుండి అభివృద్ధి దిశగా అడుగులు వేస్తూ, విధ్వంసమైన తెలంగాణ పునరుజ్జీవనానికి చర్యలు చేపట్టామని తెలిపారు. ఉద్యమ కాలంలో తెలంగాణ ఆకాంక్షలను గళమెత్తి వినిపించిన అందెశ్రీ రచించిన "జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం" గీతాన్ని మన రాష్ట్ర అధికారిక గీతంగా ప్రకటించి తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవనానికి శ్రీకారం చుట్టామని అన్నారు. రాష్ట్ర పరిపాలనా కేంద్రమైన సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహన్ని గత సవంత్సరం డిసెంబర్ 9న అంగరంగ వైభవంగా ఏర్పాటు చేసుకున్నామన్నారు. గద్దర్ పేరుతో సినిమా అవార్డులు ఇస్తున్నామని, కోఠిలోని మహిళా విశ్వవిద్యాలయానికి పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టామని ఇలా...ప్రతి ఆలోచనలో తెలంగాణ



సాంస్కృతిక వైభవం దిశగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని, మన రాష్ట్రాన్ని ప్రపంచ వేదికపై "ఫ్యూచర్ స్టేట్"గా బ్రాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. పెట్టుబడుల ఆకర్షణలో ఇదొక వ్యూహాత్మక ప్రయత్నమని, యువత భవితకు పెనుసవాలుగా మారిన మాదక ద్రవ్యాల నియంత్రణ, నిర్మూలన విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నామని, తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తయారు చేస్తున్నామని స్పష్టం చేశారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుతో యువత నైపుణ్యాలకు పదును పెట్టి... ఉపాధి, ఉద్యోగ భద్రతకు భరోసా ఇస్తున్నామన్నారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు తెలంగాణ క్రీడా చరిత్రలో కీలక మవుతోందని చెప్పడానికి చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో ఏక కాలంలో 2 లక్షల రూపాయలు వరకు రైతులకు రుణమాఫీ చేశామని, ప్రతి ఒక్క అర్హుడు రుణమాఫీ లబ్ధి పొందేలా చేశామని అన్నారు. 6 నెలల వ్యవధిలో 18 వేల కోట్ల రూపాయలు 22 లక్షల రైతుల ఖాతాల్లో వేసిన చరిత్ర దేశంలో ఎక్కడా లేదని సగర్వంగా చెబుతున్నానని, ఇదీ రైతుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం యొక్క కమిట్మెంట్ అని స్పష్టం చేశారు. జిల్లాలో కోటి 58 లక్షల మంది ఆడబిడ్డలు ఉచిత బస్సు ప్రయాణాలు చేశారని, దీనివల్ల ఆడబిడ్డలకు 81 కోట్ల 11 లక్షల రూపాయలు ఆదా జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో ఈ పథకం మొదలు పెట్టామని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని 5 లక్షల నుండి 10 లక్షల రూపాయలకు పెంచి రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్నామని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో వైడీ సేవలకు ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా అత్యానిధునిక వైద్య సదుపాయాలు కల్పనకు వెంటిలేటర్లు ఏర్పాటు చేశామని, 3 కోట్ల రూపాయల విలువ గల సిటి స్కాన్ యంత్రం తదితర పరికరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఆడబిడ్డలకు 500 రూపాయలకే వంట గ్యాస్ ఇవ్వడం ద్వారా 68 వేల 188 కుటుంబాలకు మేలు చేశామన్నారు. దీని కోసం ఇప్పటి వరకు 6 కోట్ల 55 లక్షల రూపాయల సబ్సిడీ చెల్లించామని తెలిపారు. 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వినియోగం ఉన్న ఇళ్లకు గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, ఈ పథకంతో 52 వేల 440 కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని, దీని కోసం ఇప్పటి వరకు 183 కోట్ల రూపాయల మేర సబ్సిడీ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మొదటి దశలో జిల్లాకు 3 వేల 834 ఇళ్లు మంజూరు చేశామని, ప్రతి ఇంటి నిర్మాణానికి ఈ పథకం ద్వారా 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తున్నామని, 2 వేల 570 ఇండ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉండగా 15 కోట్ల 85 లక్షల రూపాయలు చెల్లించామని పేర్కొన్నారు. రైతుబరోసా క్రింద కేవలం 9 రోజుల్లోనే 115963 మందికి 139 కోట్ల 54 లక్షల 73 వేల రూపాయలు పెట్టుబడి సాయం అందించామని, 29 వేల 683 మందికి 299 కోట్ల 34 లక్షల 47 వేల రూపాయలు రుణమాఫీ చేశామని తెలిపారు. ప్రభుత్వమే బీమా చెల్లిస్తూ అమలు చేస్తున్న రైతుబీమాలో నమోదైన 83,750 మందిలో మరణించిన 358 రైతు కుటుంబాలకు 17 కోట్ల 90 లక్షలు చెల్లించామని తెలిపారు. ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ఇందిరా మహిళాశక్తి పథకం ప్రారంభించామని, మహిళల ఆర్థిక స్వావలంభనకు పెట్రోల్ బంకులు, ఆర్టీసి సంస్థకు బస్సులు అద్దె కు ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తదుపరి జరిగిన సరస్వతి పుష్కరాల నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, మే 15 నుండి 26వ తేదీ వరకు కాళేశ్వరంలో నిర్వహించిన సరస్వతి పుష్కరాలు కుంభమేళాను తలపించాయని, రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు నిరంతర పర్యవేక్షణలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. 12 రోజుల పాటు జరిగిన ఈ పుష్కరాలకు 30 లక్షల మందికి పైగా భక్తులు పుష్కర స్నానాలు ఆచరించి సరస్వతి మాతను, కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్నారన్నారు. రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో కాశీ పండితులచే ప్రతి రోజు నిర్వహించిన సరస్వతి నవరత్న మాలా హారతి పుష్కరాలకు హైలెట్ గా నిలిచిందన్నారు. ఈ నెల 21వ తేదీ నుండి ప్రారంభం కానున్న బతుకమ్మ, దసరా సంబురాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామని, బతుకమ్మ తెలంగాణ ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకని, పూల పండుగని, మహిళలు పెద్దఎత్తున బతుకమ్మను పేర్చి ఆట, పాటలతో కొలిచే వేడుకని, ఈ పండుగలను మహిళలు ఘనంగా జరుపుకోవాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని 8 వేల 129 మహిళా స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉన్న 85,083 మంది మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణి కార్యక్రమం చేపడుతోందని తెలిపారు. మారుమూల గ్రామాలు, నిరుపేదలు నివసిస్తున్న మన జిల్లా సమగ్రాభివృద్ధికి నిరంతర కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డికి, పార్లమెంటు, శాసనమండలి, శాసనసభ్యులకు, జిల్లా ప్రజలకు, ప్రభుత్వ యంత్రాంగానికి, పాత్రికేయులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియచేశారు. ఈ వేడుకల్లో శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఏఎస్పి నరేష్ కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు, పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై గీతాలు ఆలపించారు. అనంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన స్వచ్ఛత హీ సేవ 2025 వాల్ పోస్టర్లను ఆవిష్కరించి, స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేపించారు.

## సీపీఐ నియోజకవర్గ నాయకుడు జీ.సురేష్ కుమార్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు.



**కొడంగల్, సెప్టెంబర్,17-09(సమయం న్యూస్) :** తెలంగాణ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా బుధవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ పట్టణ కేంద్రంలోని అంబెడ్కర్ చౌరస్తాలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అన్నారు. కమ్యూనిస్టులే తెలంగాణ సాయుధ పోరాట వారసులన్నారు. ఈ కార్యక్రమంలో లాలయ్య, బాబ్యానాయక్, శంకర్ నాయక్, అశోక్, హుసేన్, రాజునాయక్, పాష, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన కుటుంబమే దేశ సంక్షేమం

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య



**జనగాం సెప్టెంబర్ 17( సమయం న్యూస్):** మహిళలు తమ కుటుంబం బాగుండాలని నిరంతరం సేవలందిస్తూ తన ఆరోగ్యం పై అశ్రద్ధ చూపుతున్నదని, అటువంటి మహిళల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని దేశవ్యాప్తంగా మహిళలకు పెద్దపీట వేస్తూ స్వస్థనారి సశక్త్ పరివార్ అభియాన్ కు రూపకల్పన చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య తెలిపారు. బుధవారం షామీర్పేట లోని చెంప హీల్స్ వద్ద ఉన్న ఎం సి హెచ్ ఆసుపత్రిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వస్థనారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ను దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించగా జిల్లాలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్, డిసిపి రాజమహేంద్ర నాయక్ అదనపు కలెక్టర్ బెన్షా లోమ్, లతో కలిసి ఆలేరు శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్ పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ... మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం అంతా సంతోషంగా ఉంటుందని, కుటుంబం సంతోషంగా ఉంటేనే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. మహిళలు తన కుటుంబమే పరమావధిగా పెట్టుకుని ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోకపోవడం తో జన్మించే శిశువులు ఆరోగ్యవంతులుగా ఉండకపోవడం జరుగుతున్నదని, శిశువులను సంపూర్ణ ఆరోగ్యం గా తీర్చిదిద్దేందుకు మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటేనే దృఢంగా ఉంటారని తద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని చూడగలుగుతామన్నారు. అందుకోసంకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా శిశు సంక్షేమం పై ప్రత్యేక దృష్టి పెట్టి యాక్షన్ ప్లాన్ రూపొందించి ఆరోగ్యంవంతమైన సమాజం కొరకు శ్రద్ధ తీసుకోవడం జరుగుతున్నది అన్నారు. జిల్లా ( ఇంచార్జ ) కలెక్టర్ పింకేష్ కుమార్ మాట్లాడుతూ... మహిళ అంటేనే కుటుంబమని మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందన్నారు మహిళలు తమ ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చేస్తున్నారనే భావనతో ప్రభుత్వం సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు 15 రోజులు పాటు ప్రతి వైద్య కేంద్రంలోనూ నిరంతరం సేవలందించనున్నట్లు తెలిపారు. ఈ వైద్య సేవలను ప్రతి మహిళ తప్పనిసరిగా వినియోగించుకొని సమాజానికి సంపూర్ణ ఆరోగ్యవంతమైన శిశువును అందించాలని కోరారు. మహిళా శిశు ఆరోగ్యం కొరకు 14 రకాల సేవలు ఈ మెగా శిబిరం ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. అంతేగాక పట్టణంలోని ప్రజలకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రతిరోజు ప్రత్యేక నిపుణులచే సేవలు అందించడం జరుగుతుందన్నారు. అలాగే జిల్లాలో నాలుగు సామాజిక ఆరోగ్య కేంద్రాలు, 16 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ద్వారా మండల గ్రామస్థాయిలో వైద్యం అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంతేకాకుండా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలు ఆరోగ్యవంతమైన శిశువు ను అందించేందుకు తీసుకోవలసిన పౌష్టికాహారం పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఐదు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో మాధురి షా, ఆర్డీవో గోపి రామ్, జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ మల్లికార్జున్ రావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి ఫ్లోరెన్స్, ఎం. సి. హెచ్ పిఓ అశోక్, డిప్యూటీ డిఎంహెచ్వో సుదీర్, డాక్టర్లు స్వర్ణకుమారి, అజయ్, కమల్, గర్భిణీ స్త్రీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రజాపాలన

- రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్
- ఎస్సీ వర్గీకరణ, బీసి లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి
- పట్టణ ప్రాంతాల్లో 173 కోట్లతో పలు అభివృద్ధి పనులు
- తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్

**పెద్దపల్లి , సెప్టెంబర్ -17: ( సమయం న్యూస్) :** పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందని రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్ అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బుధవారం ఉదయం ముఖ్య అతిథి పోలీసు గౌరవ వందనం స్వీకరించి ,జాతీయ పతాకావిష్కరణ చేసారు. అనంతరం ముఖ్య అతిథి తన సందేశాన్ని తెలియజేసారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినప్పటికీ ప్రజలకు



ఇచ్చిన హామీల మేరకు అభయహస్తం గ్యారెంటీ పథకాలను ఒక్కొకటిగా అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. పేదల ఆత్మగౌరవానికి మరో ప్రతీక రేషన్ కార్డు లను అర్హులైన పేద కుటుంబాల అందరికీ పంపిణీ చేస్తున్నామని, మన జిల్లాలో నూతనంగా 12 వేల 168 కుటుంబాలకు రేషన్ కార్డ్ జారి చేశామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిందని అన్నారు. కాకతీయ కాలువ క్రింద ఉన్న 2 లక్షల 30 వేల ఆయకట్టు స్థిరీకరణ,10 వేల ఎకరాల కొత్త ఆయకట్టు సాగు నీరు అందించేందుకు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పత్తిపాక రిజర్వాయర్ ను 3 నుంచి 5 టిఎంసీల సామర్థ్యంతో నిర్మాణానికి డిపిఆర్ తయారు కోసం కోటి 10 లక్షల రూపాయల మంజూరు చేసామని అన్నారు. 13 వేల 396 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేసే రామగుండం ఎత్తిపోతల పథకం పెండింగ్ పండ్లు యుద్ధ ప్రాతిపదికను పూర్తిచేసే నీటి పారుదల శాఖ మంత్రి చేతుల మీదుగా ప్రారంభించామని తెలిపారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రి 160 కోట్లతో నిర్మాణం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో 173 కోట్లు ఖర్చు చేస్తూ సిసి రోడ్లు, సిసి డ్రైయిన్లు, బీ.టి రోడ్లు, స్మశాన వాటికలు ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పురపాలక భవనం, డంప్ యార్డ్ వంటి పలు అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. రాజీవ్ ఆరొగ్య శ్రీ కవరేజిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచామని , 23 కోట్ల 75 లక్షలతో గోదావరిఖని జనరల్ ఆసుపత్రి నందు 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్, 26 కోట్లతో, 51 కోట్లతో పెద్దపల్లిలో 100 పడకల ఆసుపత్రి, 22 కోట్లతో మంథని లో 50 పడకల ఆసుపత్రి నిర్మిస్తున్నామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ, బీసి లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏ. అన్నయ్య గౌడ్, అదనపు కలెక్టర్లు జె .అరుణశ్రీ, డి.వేణు, డి.సి.పి. కరుణాకర్, ఆర్.డి.ఓ. బి.గంగయ్య, కలెక్టోరేట్ ఏ. ఓ. శ్రీనివాస్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు,అధికారులు, పాల్గొన్నారు.